సమావేశము - IV
వాల్యూము - III
నెం. 3

వెల : రూ. 31-00
29 మార్చి, 2016
మంగళవారం,
(శక సం. 1937,
చైత్రం - 9)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| I. | ప్రశ్నోత్తరాలు | ... | 1 |
| II. | ప్రకటన : | ... | 22 |
| III. | సంతాప ప్రతిపాదనలు :<br>ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ మాజీ సభ్యులు డా. యం.వి. రావు,<br>శ్రీ మహమ్మద్ సుల్తాన్ అహమ్మద్‌గార్ల మృతి సందర్భంగా | ... | 22 |
| IV. | సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు :<br>2013 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ సమాచార కమీషన్ వార్షిక ప్రతిని<br>సమర్పించడమైనది. | ... | 23 |
| V. | లఘు చర్చ :<br>రాష్ట్రంలోని విద్యా వ్యవస్థ గురించి. | ... | 23 |

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (నాల్గవ సమావేశము - పదమూడవ రోజు)

## మంగళవారం, మార్చి 29, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్: సభకి నమస్కారం . ఇప్పుడు క్వశ్చన్ అవర్. క్వశ్చన్ నెంబర్ - 1378

### I. ప్రశ్నోత్తరాలు

### రాజీవ్ స్వగృహ ఇళ్ల నిర్మాణం

ప్రశ్న నెం. 1378(86)

సర్వశ్రీ ఉల్లోళ్ల గంగాధర్‌గౌడ్, బలసాని లక్ష్మీనారాయణ, పట్నం నరేందర్ రెడి, బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీలు:- గౌరవనీయులైన గృహనిర్మాణ శాఖా మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాజీవ్ స్వగృహ పథకం క్రింద రాష్ట్రంలో ఇప్పటి వరకు నిర్మించిన గృహాలు, అపార్టుమెంట్ల సంఖ్య ఎంత;

ఆ) వాటన్నింటినీ లబ్ధిదారులకు అప్పగించడ మయిందా;

ఇ) అయితే, కేటాయింపుదారులకు ఇప్పటి వరకు అప్పగించిన గృహాలు, అపార్టుమెంట్ల సంఖ్య ఎంత;

ఈ) లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

గృహనిర్మాణ శాఖా మంత్రి (శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి):- అ) 12089.

ఆ) లేదండీ.

ఇ) 2667 (1985 గృహాలు పూర్తయ్యాయి. 682 గృహాలు పాక్షికంగా పూర్తయ్యాయి).

ఈ) డిమాండ్ తగ్గినందువల్ల అన్ని గృహాలు/ అపార్టుమెంట్లను పూర్తి చేయలేదు, కేటాయించలేదు.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్‌గౌడ్ (శాసనసభ నియోజక వర్గం): అధ్యక్షా, వందల కోట్లు ఖర్చుపెట్టి గత ఐదారు సంవత్సరాల నుంచి ఎవ్వరికీ కేటాయించకుండా ఎన్నో గృహాలున్నాయి. అందులో కొన్ని పాక్షికంగా పూర్తి అయినవి ఉన్నాయి. ఇప్పటికే బ్యాంకులకు వందల కోట్లు ప్రభుత్వంబాకీ ఉన్న విషయం వాస్తవమేనా? ఈ గృహాల రేట్లను తగ్గించి వాటిని ఉద్యోగులకు లేదా ఇతర వర్గాల వారికి ఇవ్వాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వ పరిశీలనలో ఉందా? ప్రైవేటు సెక్టారులో చాలా మంది టూ బెడ్ రూమ్, త్రీ బెడ్ రూమ్ అపార్టుమెంట్లను కట్టి రూ.30లక్షలు, రూ.40లక్షలకు అమ్ముతున్నారు. ఆ రేట్లను దృష్టిలో పెట్టుకొని, రాజీవ్ స్వగృహ అపార్టుమెంట్లలోని ఫ్లాట్ల రేట్లు తగ్గించి అమ్ముతామని ప్రకటించినట్లయితే మధ్య తరగతి కుటుంబాలకు కొంచెం వెసులుబాటు కలుగుతుంది. ఆ విధంగా తగ్గించి ఇస్తే మధ్య తరగతి వాళ్లు, ఉద్యోగులు తీసుకోవడానికి ముందుకు వస్తారు. అటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఏదైనా ఉందా? ఇంకా ఎన్ని సంవత్సరాలు ఎదురు చూడాలి? గత ప్రభుత్వం ఈ రాజీవ్ స్వగృహ ఇళ్ల నిర్మాణం ప్రారంభించినా తర్వాత ఏమాత్రం పట్టించుకోలేదు, ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ ధరను తగ్గించి మధ్య తరగతి కుటుంబాలకు, ఉద్యోగులకు ఈ ఫ్లాట్లను ఇవ్వాలని మన ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లుగా

మేము పత్రికలలో చూశాం. ఇప్పటికైనా వీటిని కేటాయిస్తారా? బ్యాంకు లోన్లు వెయ్యి కోట్లు ఉన్నాయని పత్రికలలో చదివాం. మరి ఆ బ్యాంకు లోన్లు ఏవిధంగా చెల్లిస్తున్నాం? ఈ ఫ్లాట్ల రేట్లను కొంతమేరకు తగ్గించి అమ్మితే ఆసక్తి ఉన్న వారు ముందుకు వస్తారు, తీసుకున్న బ్యాంకు లోన్లు క్లియర్ చేయడానికి ప్రభుత్వానికి వెసులుబాటు వస్తుంది కాబట్టి అటువంటి ఆలోచన ఏదైనా ప్రభుత్వానికి ఉందా? తెలియజేయాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఈ రాజీవ్ స్వగృహ ఇళ్ల నిర్మాణం చాలా కాలం క్రితం ప్రారంభించడం జరిగింది. తక్షణమే వాటిని పూర్తి స్థాయిలో నిర్మించి లబ్ధిదారులకు అప్పజెబితే బాగుంటుంది. అన్ని రకాల మంచి సదుపాయాలు కల్పిస్తూ చాలా చక్కటి స్థలాలలో గత ప్రభుత్వం వాటిని నిర్మించడం జరిగింది. అయితే కొన్ని ఆటంకాల వల్ల అవి ఆగిపోయాయి. వాటిని ఇప్పుడు ఏవిధంగా వినియోగంలోకి తీసుకొస్తారు, ప్రస్తుత స్టేటస్ ఏమిటి? తక్షణమే వాటిని ఇవ్వకపోతే పెద్ద ఎత్తున తేడా వస్తుంది. అవి నిరుపయోగంగా మిగిలిపోతే వేల కోట్ల ధనం నాశమయ్యే పరిస్థితులు వస్తాయి కాబట్టి ఈవిషయంపై వెంటనే నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. ఒకవైపు హైదరాబాదు విశ్వనగరంగా విస్తరిస్తోంది, రియల్ఎస్టేట్ బాగా పుంజుకుంటోంది, రెసిడెన్షియల్ అండ్ కమర్షియల్ స్పేస్‌కి బాగా డిమాండు పెరుగుతున్న దృష్ట్యా తక్షణమే ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, తొందరగా సెటిల్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ (స్థానికసంస్థలు - ఖమ్మం): అధ్యక్షా, 12089 గృహాలు ఇప్పటికే నిర్మించామని చెప్పారు. వీటికైన ఖర్చు ఎంత? అందులో ప్రభుత్వ నిధులెంత, బ్యాంకుల నుంచి తీసుకున్న ఋణాలెంతో వివరించాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. కొన్ని పూర్తి అయ్యాయి, మరికొన్ని మధ్యలో ఆగిపోయాయి. ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల నష్టం జరుగుతోంది. బ్యాంకు ఋణాలను కూడా మనం చెల్లించవలసివుంది. ఖమ్మం ప్రక్కన ఈ గృహాలు కట్టారు. అక్కడ అవి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిపోయాయి. జూదం, రకరకాల కార్యక్రమాలు జరుగుతున్నాయి. వాటికి ప్రహరీ గోడైనా నిర్మించి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరోధించాలి. ప్రభుత్వం లాభాపేక్ష లేకుండా, కొంత నష్టం వచ్చినా ఫర్వాలేదు, వీటిని పోలీసు డిపార్టుమెంటులో పనిచేసే హోమ్‌గార్డులు, అవుట్‌సోర్సింగులో పని చేసే ఉద్యోగులకు రేట్లు తగ్గించి ఇచ్చి వినియోగంలోకి తీసుకొచ్చే ఆలోచన ప్రభుత్వం చేయాలి. దీని మీద తక్షణమే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని మధ్య తరగతి వర్గాలకు మార్కెట్ రేటుకన్నా తక్కువకి ఇవ్వాలి. ప్రైవేటు వాళ్లకన్నా కొంచెం తగ్గించి ఇవ్వాలి. ఎలాగూ మనం పేదవాళ్లకి సంబంధించి రూ.5లక్షలు ఖర్చు చేసి డబుల్ బెడ్ రూము ఇళ్లు కట్టించి ఇస్తున్నాం. అటువంటప్పుడు మధ్య తరగతి కుటుంబాలకు, క్లాస్-4 ఉద్యోగులకు ఒక ఐదు లక్షల రూపాయలు తక్కువ చేసి ఈ రాజీవ్ స్వగృహ ఇళ్లను ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పట్నం నరేందర్ రెడ్డి (స్థానిక సంస్థలు – రంగారెడ్డి): అధ్యక్షా, రాజీవ్ స్వగృహ ఇళ్లు రంగారెడ్డి జిల్లాలోని తాండూరు, చందానగర్‌లో ఎక్కువగా ఉన్నాయి. చాలా వరకు అవి అసంపూర్తిగా ఉన్నాయి, తొందరగా వాటిని పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలి. జెయన్‌యన్‌యుఆర్‌యం క్రింద 50 కాలనీలలో 33వేల ఇళ్లు మంజూరు చేశారు. అందులో రంగారెడ్డి జిల్లాకి 29066 ఇళ్లు మంజూరు చేస్తే అందులో 8వేల ఇళ్లు ఇంకా అసంపూర్తిగా వున్నాయి. ఎప్పటిలోగా ఈ ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తారు? మంచినీటికి సంబంధించి రూ.102కోట్లు మెట్రో వాటర్ బోర్డుకి కట్టాల్సి ఉంది. కానీ జిహెచ్‌యంసి వాళ్ల నిర్లక్ష్యం వల్ల ఆ డబ్బులు మెట్రో వాటర్ బోర్డుకి కట్టలేదు. ఎప్పటిలోగా డబ్బులు కట్టి, ఆ ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇస్తారో చెప్పాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, రాజీవ్ స్వగృహ ఇళ్ల నిర్మాణం మంచి కాన్సెప్ట్. ఇంతకు ముందు లక్ష్మీనారాయణగారు కూడా చెప్పారు. ఖమ్మం, హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో పెద్ద ఎత్తున వీటి నిర్మాణం జరిగింది. వీటి మీద సమగ్ర దర్యాప్తు చేసి నిజమైన

లబ్ధిదారులు ఎవరు బోగస్ లబ్ధిదారులెవరో తేల్చాలి. టాస్క్‌ఫోర్స్ వేసి తక్షణమే తీసుకోవలసిన చర్యలేమిటి, వాటిని ఎలా కాపాడాలో ఆలోచించాలి. మేస్ అండ్ మీన్స్‌లో ఎవరెవరికి ఇస్తే బాగుంటుందో చూడాలి. ఇవి నిరుపయోగంగా ఉండకుండా, ప్రజల సొమ్ము ఈరకంగా నిరుపయోగం కాకుండా చూడాలి. వాళ్లహయాం, వీళ్లహయాం అనకుండా సమగ్రంగా దీని మీద విజిలెన్స్‌తో వెరిఫై చేయించాలి. టాస్క్‌ఫోర్స్ వేసి దీన్ని ఉపయోగంలోకి ఎలా తీసుకొస్తారు, మీముందున్న మెకానిజం ఏమిటో చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: గౌరవ సభ్యులు గంగాధర్ గౌడ్ గారు, లక్ష్మీనారాయణ గారు, పట్నం నరేందర్ రెడ్డిగారు, బోడకుంటి వెంకటేశ్వర్లు గారు, పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు మాట్లాడుతూ – ఈ రాజీవ్ స్వగృహ ఇళ్లను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. 2007లో ఈ ప్రాజెక్టు మొదలైంది. పట్టణ ప్రాంతాలలో నివసించే మధ్య తరగతి ప్రజలకు ఇంటి సౌకర్యం కల్పించే ఉద్దేశ్యంతో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజీవ్ స్వగృహ కార్యక్రమం ప్రారంభించింది. దీనికి సంబంధించి కంపెనీ చట్టం, 1956 ప్రకారం ఒక కార్పోరేషన్‌ను 2007లో నెలకొల్పబడింది. లబ్ధిదారుల నుంచి 176000 దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. అందులో తెలంగాణ నుంచి 79382 దరఖాస్తులు రావడం జరిగింది. దీనికి రూ.36.19కోట్లు రిజిస్ట్రేషన్ రుసుం క్రింద ప్రభుత్వానికి రావడం జరిగింది. సిటీలో ఉన్న లబ్ధిదారుల నుంచి రూ.5వేల చొప్పున, టౌన్లలో ఉండే లబ్ధిదారుల నుంచి రూ.3వేల చొప్పున అప్లికేషన్‌తోబాటు తీసుకోవడం జరిగింది. ఆర్థిక వనరుల సమీకరణ చేసేటపుడు – ఆంధ్రప్రదేశ్ రాజీవ్ స్వగృహ కార్పోరేషన్‌కి యస్‌బిహెచ్, యస్‌బిఐ, యస్‌బిహెచ్, యుబిఐ వంటి తదితర జాతీయ బ్యాంకుల ద్వారా వెయ్యి కోట్ల రూపాయలను అప్పుగా తీసుకోవడం జరిగింది. స్థిరాస్తి వ్యాపార రంగం క్షీణించడం వల్ల మరియు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చెల్లించవలసిన వాయిదా మొత్తం సరైన సమయంలో చెల్లించకపోవడం వల్ల ఆలస్యం జరిగింది.

మొత్తం 20 ప్రాజెక్టులను ఈ రాజీవ్ స్వగృహలో తీసుకోవడం జరిగింది. 13871 యూనిట్లలో 12089 ఇళ్లు మరియు1782 ఫ్లాట్లు చేపట్టడం జరిగింది. ఇందులో 2627 యూనిట్లలో 1980 పూర్తి అయ్యాయి, 682 పాక్షికంగా పూర్తి అయ్యాయి. 829 ఫ్లాట్లలో 641 పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాయి, 188పాక్షికంగా అభివృద్ధి చెందాయి. మొత్తం 20 ప్రాజెక్టులలో పూర్తి చేయబడి అమ్మకానికి సిద్ధంగా ఉన్నవి నాలుగున్నాయి. ఉన్న పళంగా ఇళ్లు అమ్మడానికి రెండు ప్రాజెక్టులున్నాయి. డిమాండ్ లేక నిర్మాణం చేయలేకపోయిన ప్రాజెక్టులు–5, ఫ్లాట్లు అమ్మడానికి నిర్ణయించబడినవి–6, మొత్తం సైట్ అమ్మడానికి నిర్ణయించడబడినవి–3 ఉన్నాయి. బ్యాంకుల్లో తీసుకున్న రుణం రూ.919.30కోట్లు, అయిన వడ్డీ రూ.124.11కోట్లు, అంటే మొత్తం 1043.42కోట్లు.

దీనికి ప్రత్యామ్నాయం ఏమిటని సభ్యులు అడిగారు. ఎవ్వరైతే మొదట నిర్దేశించిన లబ్ధిదారులున్నారో వారికి ముందు అవకాశం ఇచ్చి, వారు ఒకవేళ ముందుకు రాకపోతే అప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు, పోలీసు శాఖలో పని చేస్తున్న ఉద్యోగులకు తక్కువ ధరకి ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఇదివరకే ఆ సంఘాల నాయకులకు చెప్పడం జరిగింది. వాళ్లు కూడా ప్రయత్నం చేస్తున్నారు. తీసుకున్న ఋణాలకు సంబంధించి 752 ఎకరాల ప్రభుత్వ భూమిని బ్యాంకులకు తాకట్టు పెట్టడం జరిగింది. త్వరలో దీనికి పరిష్కారమార్గం కనుక్కొని, ఖమ్మం జిల్లా గానీ ఇతర జిల్లాలు గానీ , ఇతర ప్రాంతాలలో ఉన్న వాటిని పూర్తి చేయడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాం.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి కానీ వ్యవస్థ అన్నది పర్మనెంటుగా ఉంటుంది. ఎవరి హయాంలో ప్రారంభించారన్నది ముఖ్యం కాదు. గత ప్రభుత్వం ఒక మంచి కాన్సెప్ట్‌తో నిర్ణయం తీసుకొని ఈ రాజీవ్ స్వగృహ ఇళ్ల నిర్మాణం ప్రారంభించింది. కానీ కొన్ని మధ్యలోనే ఆగిపోయాయని తమరే చెప్పారు. కామారెడ్డిలో చాలా పెద్ద ఎత్తున హౌసింగ్ ప్రోగ్రాము టేకప్ చేసినా అది అలాగే మధ్యలో

ఆగిపోయింది. అక్కడ లబ్ధిదారులు బ్యాంకుల నుంచి లోన్లు తీసుకున్నారు. ప్రభుత్వం కూడా బ్యాంకుల నుంచి లోన్లు తీసుకున్నది. ఇద్దరూ బ్యాంకుల నుంచి ఈ ఇళ్లకోసం లోన్లు తీసుకొని ఉన్నారు. ఇవి మధ్యలో ఆగిపోవడం వల్ల అటు లబ్ధిదారునికి, ఇటు ప్రభుత్వానికి ఎవ్వరికీ లాభం లేకుండా పోయింది. లబ్ధిదారులు రోజూ వచ్చి మా ఇళ్లు ఏమయ్యాయోనని చూసుకొని పోతున్నారు. అక్కడ టోటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు, రోడ్లు, నీటి సదుపాయం లేదు. 90శాతం వరకు ఎక్స్‌పెండిచర్ జరిగింది, చిన్న చిన్న పనులు పూర్తి చేసి వాటిని లబ్ధిదారులకు అప్పగించి ఉంటే బాగుండేది.

ఒక విధాన నిర్ణయం తీసుకొని ఆ లబ్ధిదారులకు ఆసక్తి ఉందా లేదా, లేకపోతే లాటరీ గాని ఓపెన్ ఆక్షన్‌గానీ వేసి ముందుకు వచ్చిన వాళ్లకు రేటు నిర్ణయించి ఇవ్వండి. బ్యాంకుల నుంచి తీసుకున్న లోన్లకు ఎప్పటి వరకు వడ్డీ కడుతుంది ప్రభుత్వం? గవర్నమెంటుకు కూడా భారం కాకుండా, అప్పులపాలు గాకుండా వెంటనే ఈవిషయంపై ఒక నిర్ణయం తీసుకోండి. ఒక డిబేటైనా పెట్టండి, లేదా ఆల్ పార్టీ మీటింగు పెట్టి సలహాలు తీసుకోండి. ఏదో ఒక విధంగా ఈ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వండి. 90శాతం పూర్తి అయ్యాయి, మిగిలిన పనులను పూర్తి చేసి సంబంధిత లబ్ధిదారులకు వాటిని అప్పజెప్పే ఒక మంచి కార్యక్రమం చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ యల్‌ఓపి గారు మాట్లాడుతూ – కామారెడ్డి మరియు ఇతర ప్రాంతాలలో ఈ రాజీవ్ స్వగృహ ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయి, మౌలిక సదుపాయాలు కల్పిస్తే లబ్ధిదారులు ముందుకు వస్తారన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే ఈ ఇళ్ల నిర్మాణం మొదలైంది. మొత్తం 20 ప్రాజెక్టులున్నాయి. ఈ 20 ప్రాజెక్టులలో అన్ని రకాలుగా పూర్తి అయి ఉన్న పళంగా అమ్మడానికి సిద్ధంగా ఉన్నవి కేవలం రెండే ఉన్నాయి. మౌలిక సదుపాయాలైన తాగునీరు, రోడ్లు ఏర్పాటు చేసి రేట్లు తగ్గించి లబ్ధిదారులకు ఇవ్వడానికి, బ్యాంకు రుణాలు తీర్చే విషయానికి సంబంధించి ఒక కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీ నిర్ణయం తర్వాత పెండింగులో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి, లబ్ధిదారులకు ముందు ప్రాధాన్యతనిచ్చి అతి తొందర్లో వారికి ఇవ్వడం జరుగుతుంది. లబ్ధిదారులు ముందుకు రాకపోతే తర్వాత వేరే వాళ్లకి ఇవ్వడం జరుగుతుంది. తొందర్లోనే ప్రభుత్వం ముందుకు వచ్చి వీటిని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: క్వశ్చన్ నెం.977 ... నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ హరీష్‌రావుగారు ఆసభ(శాసనసభ)లో ఉండడం వల్ల చివర్లో ఈ ప్రశ్నని తీసుకోవడం జరుగుతుందని సభకి తెలియజేస్తున్నాను.

**Indira Legislators Mutually Aided Co-operative Housing Society**

Q.No.1339 (88)

Sri Kompally Yadava Reddy, MLC:- Will the Hon'ble Deputy Chief Minister( Revenue) be pleased to state:

a) Whether it is a fact that the Government had withdrawn its counter petition from Supreme Court of India in the matter related to Indira Legislators Mutually Aided Co-operative Housing Society Limited;

b) If so, the reasons therefor; and

c) the measures taken for early allotment of house sites?

**Hon'ble Deputy Chief Minister ( Revenue) ( Sri Mohd.Mahamood Ali):-** a) No Sir.

b) Does not arise

c) Matter is subjudice since pending in Supreme Court of India.

جناب محمو محمود علی (Janab Md.Mahamood Ali): صاحب! متحدہ ریاست آندھرا پردیش میں 25 مارچ 2008 کو G.O.Ms.No.420 کے تحت پوپل گوڑہ، راجندر نگر منڈل، ضلع رنگاریڈی، سروے نمبر 276 میں 72 ایکڑ زمین Indira Legislative Mutually Aided Co-operative Society کے نام پر الاٹ کیا تھا۔ الاٹ کرنے کے بعد اس کے خلاف اور ایک سوسائٹی چھتری ایم ایس Campain for Housing Tenure Right ایک سوسائٹی نے ہائی کورٹ میں مقدمہ دائر کیا تھا کہ یہ زمین غیر ضروری MLAs کو الاٹ کر رہے ہیں کیونکہ ان کے پاس ذاتی مکانات ہیں۔ اس سلسلہ میں ہائی کورٹ نے 19 اپریل 2008ء کو ایک Writ Petition میں فیصلہ دیا تھا کہ حکومت اس پر مزید کوئی الاٹمنٹ نہ کرے اور نہ کسی کو قبضہ

دے۔ اگر کسی کو قبضہ دیا جاتا ہے تو اس پر کسی قسم کا تعمیری کام نہ کیا جائے۔ اگر سوسائٹی کو قبضہ دیا گیا تو سوسائٹی کے ممبران کو الاٹ نہ کرے۔ اگر الاٹمنٹ کیا گیا تو اس میں کسی قسم کے تعمیراتی کام نہ کئے جائیں۔ اس کے خلاف حکومت سپریم کورٹ گئی تھی۔ سپریم کورٹ میں کافی دن سے مقدمہ چل رہا ہے مگر تلنگانہ ریاست بننے کے بعد ہمارے ایڈوکیٹ جنرل صاحب نے ایک مشورہ دیا تھا کہ ہمیں اس سے withdraw کرنا چاہئے، کیونکہ ایک نئی پالیسی تلنگانہ کے حساب سے بنانا چاہئے تھا اس کے لئے Thus the Government of Telangana, with the consultation of the Advocate General to withdraw the Civil Appeal Case No.3791/3793/2011. تو یہ کیس اگر withdraw ہو جائے گا تو نئی پالیسی بنا کر سی ایم صاحب بھی یہی چاہ رہے ہیں کہ ہم نئے طریقے سے implement کریں تو ہو سکتا ہے کل کیس ہے اتفاق سے اگر کیس withdraw ہو جائے گا تو نئی پالیسی بناتے ہوئے ہم MLCs and MLAs کو پلاٹ الاٹ کریں گے۔

**10.20 ఉ.** శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి (శాసనసభ నియోజక వర్గం): అధ్యక్షా, తెలంగాణ శాసనపరిషత్తు వచ్చిన తరువాత ఈ విషయంపై చర్చించడం బహుశా ఇది మూడవసారి. ఒకటేమో లఘు చర్చ రూపంలో వచ్చింది. ఒకసారి స్పెషల్ మెన్షన్ రూపంలో మీరు అనుమతించారు. అలాగే ఈరోజు ఈ ప్రశ్న రూపంలో వచ్చింది. అంతకుముందు కూడా రెండుసార్లు ప్రశ్న రూపంలో వచ్చింది. ఈ సొసైటీ ఫార్మ్ చేసి ఎనిమిది సంవత్సరాలు అయింది. వారు సభ్యులందరి దగ్గర దాదాపు రూ.10లక్షలు వసూలు చేయడం జరిగింది. చాలామంది మిత్రులు అప్పులు తీసుకువచ్చి కట్టారు ఇక్కడ. ఎనిమిది సంవత్సరాల సమయంలో వారికి అప్పుల భారం ఎంత అయింది. వారు ఎంత కడుతున్నారనేది ప్రభుత్వం దృష్టికి కూడా రావాలి. Dysfunctional, non performance of the co-operative society వల్ల ఈ ఇబ్బంది కలిగింది. అటువంటి కోఆపరేటివ్ సొసైటీని ప్రభుత్వం ఇంకా ఎందుకు ఉంచింది? ఒకవేళ ఉంచితే ఈ సొసైటీని ప్రభుత్వం చూస్తుందా? లేకపోతే సొసైటీ బాడీనే చూస్తుందా? అనేది తెలియాలి. ఈ కేసు సుప్రీంకోర్టుకు వెళ్లి కూడా ఐదు సంవత్సరాలు అయింది. ఎన్నిసార్లు ప్రభుత్వం తరఫున మన ప్రతినిధి గానీ, మన అడ్వకేట్ గానీ ఎన్ని సందర్భాల్లో హాజరయ్యారు? అసలు ఎందుకు ఇంత డిలే అవుతుంది. మాకు ఇచ్చిన సమాధానంలో నో, నో అన్నారు. అలాగే subjudice లో ఉంది కాబట్టిమేమేమి నిర్ణయం తీసుకోలేమన్నట్లుగా ఉంది. అలాగే గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని కొన్ని విషయాలు చెప్పడం జరిగింది.

నా ఆవేదన అంతా ఏమిటంటే, ఆ సొసైటీలో చాలామంది సభ్యులున్నారు. ఈ విషయాన్ని ఏదో రకంగా తొందరగా తేల్చండి. ఈరోజు పేపర్లో చూస్తే కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకి కొత్త సైటుని వెతకండని, వారికి తొందరగా సైట్లు ఇవ్వాలని అన్నట్లుగా చూడడం జరిగింది. అంటే, ప్రభుత్వం దృష్టిలో ఇది పోతుందన్నట్లే కదా! ఒకవేళ పోతే ఆ సొసైటీ పరిస్థితి ఏమిటి? అసలు సుప్రీంకోర్టులో డైరెక్షన్ ఏమిటంటే మీరు అభివృద్ధి చేసుకోండి మేము తరువాత కేసు నిర్ణయిస్తామన్నట్లుగా ఉంది. అంటే దాని అర్థం ఏమిటంటే, వారు ఒప్పుకున్నట్లే. అప్పుడు మనకు రావాల్సిందే కదా. విత్‌డ్రా చేసుకుంటే ఆ కేసు పరిస్థితి ఏమవుతుందనే వివరాలు సవివరంగా తెలియజేయాలని మీద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, అన్నీ ఉండి అల్లుని నోట్లో ఏదో అన్నట్లుగా ఉంది. రాష్ట్రం ఏర్పడితే నన్నా ఈ సమస్య సాల్వ్ అవుతుందని అనుకున్నాము. ఈ సొసైటీ ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పడ్డది. ఇప్పుడు గౌరవ సభ్యులు శ్రీ కె.యాదవ రెడ్డి గారు చాలా చక్కగా వాస్తవానికి చాలా అనుగుణంగా చెప్పారు. ఆ సొసైటి నడిపే విధానం ఏమిటీ? ఆ కేసు చూడడంలో కూడా ఎంత నిర్లక్ష్యం అంటే, దానికి సరైన అజమాయిషీ లేక, ఆ సొసైటీని లీడ్ చేసేటటువంటి వ్యక్తులు ఎవరైతే ఉన్నారో వారు సరిగ్గా ప్లీడ్ చేయలేక మన సైడు వాదన వినడం లేదనేది మా ఇంప్రెషన్.

ఏదేమైనా దీనిమీద ఒక క్లారిటీతో నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. దీనిని ఎన్ని రోజుల్లో తీసుకుంటున్నారు? స్పెసిఫిక్‌గా ఎప్పుడు చేస్తారు? మేము కట్టినటువంటి డబ్బులకి సెక్యూరిటీ ఏమిటీ, ఎంత ఖర్చయింది, ఎందుకు ఖర్చయింది. ఏ, ఏ aspect లో పెట్టారు. దీనిమీద ఒక రెవ్యూ చేసి సరైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఎవరో ఒకరు పిటిషన్ వేశారు. సరే with due respect, తప్పనిసరిగా న్యాయస్థానాలు సరైన నిర్ణయాలు తీసుకుంటాయి. ఇన్ని సంవత్సరాలు డిలే అయి, ఈరకంగా ఉంటే ఇది బాగా లేదు. తప్పనిసరిగా ఇందులో న్యాయం జరగాల్సిన అవసరం ఉంది. ఇండ్లు లేనివారు చాలామంది

దీనికొరకు ఎదురు చూస్తున్నారు. ఆ దృష్టితో చూడాలని కోరుతున్నాను. గతంలో దీనిమీద గౌరవ ముఖ్యమంత్రి గారికి రిప్రజెంటేషన్ చేసినప్పుడు తొందరగా చేస్తామని అన్నారు. ప్రక్క రాష్ట్రం వారు ఏదో చూసుకుంటున్నారు. అదే నిజమైతే దీనికి గ్యారంటీ ఏమిటి, మేము కట్టినటువంటి డబ్బులు ఏమైనా మాకు ట్రాన్స్‌ఫర్ చేస్తారా? ప్రత్యేకంగా దీనిమీద ప్రభుత్వం వద్ద యాక్షన్ ప్లాన్ ఏమి ఉన్నదనేది స్పష్టంగా తెలియజేయాలని మీద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): صاحب! یہ سوسائٹی form ہونے کے بعد میں سمجھتا ہوں کہ آٹھ سال گزر چکے۔ It is a very long time, اور جیسے یادو ریڈی صاحب بتا رہے تھے، کافی ممبرس جنہوں نے بینک وغیرہ سے لون لے کر قرضہ لے کر اس میں دس دس لاکھ روپے بھرے تھے جس میں میں بھی ہوں، I have also taken a loan. It is a very long period of time, ٹھیک ہے ریاست تلنگانہ بننے کا process ہوا، اور اس دوران کافی چیزیں ہوئیں۔ لیکن اس میں میں specifically یہ جاننا چاہتا ہوں کہ اتنے وقت میں یہ جو سوسائٹی ہے، اس کی functioning کے بارے میں دوسرے ممبرس بتا رہے تھے۔ میں اس میں صرف ایک اور چیز add کرنا چاہوں گا۔ کوئی clarity دینے سے پہلے یا کوئی فیصلہ ہونے سے پہلے آپ اس میں withdraw petition کرنے کی بات کر رہے ہیں۔ آپ پہلے اس میں کوئی چیز decide کیجئے کیونکہ یہ matter sub judice ہے۔ جہاں تک میری information ہے، سپریم کورٹ میں سوسائٹی کی طرف سے کسی ایڈوکیٹ نے کیس کو mention بھی نہیں کیا۔ وہاں پر جا کر کیس کو mention کرنا پڑتا ہے۔ اس میں آپ کو بتانا پڑتا ہے کہ سپریم کورٹ کا already جو آرڈر تھا کہ جہاں پر سپریم کورٹ نے کہا تھا کہ پہلے اس کو develop کیجئے، develop کرنے کے بعد آپ کے وکیل کو سپریم کورٹ میں جا کر mention کرنا پڑتا ہے کہ Hon'ble Supreme Court, Hon'ble Judge صاحب! آپ نے ہم کو جو Orders دئے تھے، وہ complete ہو چکے ہیں، The development has been carried out. Now what is the next course of action? اگر وہ mention ہی نہیں کرے گا تو اس میں کورٹ کا کوئی decision ہونے والا نہیں ہے۔ تو before withdrawing the petition, میں emphasize کر کے کہنا چاہتا ہوں کہ اگر آپ اس معاملہ میں کوئی فیصلہ clarity کے ساتھ لیتے ہیں، اور پھر اس کے بعد decide کرتے ہیں کہ کورٹ میں کیا کرنا ہے، آپ کو اگر اس میں کسی اور کو add کرنا ہے، new Legislators کو تو وہ الگ چیز ہے، لیکن already ایک کیس ہے جس میں کافی کچھ ہو چکا ہے تو آپ بیچ میں جا کر abruptly اس petition کو withdraw کریں گے تو بات ایک دم complicated ہوگی، further litigations ہو سکتے ہیں، اور legal complications ہو سکتے ہیں۔ تو چیرمین صاحب! میں آپ کے ذریعہ محترم ڈپٹی سی ایم صاحب سے کہوں گا کہ آپ پہلے اس میں کچھ decision لیجئے، اس کے بعد آپ کو کیا کرنا ہے، with the consent of the Members of the Society وہ کیجئے، ٹھیک ہے؟ Thank you so much Sir.

جناب محمد محمود علی (Janab Md.Mahamood Ali): صاحب! یہ آندھرا State کا معاملہ تھا، کافی دن سے جب سپریم کورٹ میں کیس گیا، اس کی برابر پیروی نہیں ہوئی، جیسا ہمارے الطاف حیدر صاحب، ہمارے یادو ریڈی صاحب اور ہمارے سدھاکر صاحب، سب ہی نے بتایا، یقیناً کافی late ہو گیا، بہت سے جو پرانے ہمارے MLCs and MLAs تھے، کافی پیسے بھرے تھے، وہ کافی pending ہوا۔ اس لئے آج سے دو تین مہینہ پہلے Advocate General صاحب سے بات چیت ہوئی۔ ہمارے Revenue Secretary صاحب بھی جا کر بات کئے کہ کیس کیا ہوا، آخر اس کا پوزیشن کیا ہے؟ کیوں یہ اتنا late ہوتے جا رہا ہے؟ تو اس مرتبہ کل ہمارے ایڈوکیٹ اور ایڈوکیٹ جنرل دونوں بھی وہاں رہیں گے، اس کیس کی نوعیت دیکھتے ہوئے کیا ہماری ریاست میں نئی پالیسی بنا کر ہم لوگوں کو immediate allot کیا جائے یا اسی کیس کو continue کرتے ہوئے decision لیا جائے، ایک دو دن کے اندر ضرور کچھ نہ کچھ فیصلہ ہوگا۔ اور اس معاملہ میں سی ایم صاحب سے بھی discuss کیا گیا تھا، وہ بھی یہی چاہتے ہیں کہ ضرور کچھ نہ کچھ فیصلہ ہو، اور ہمارے MLCs and MLAs کو پلاٹ ملے۔

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి: అధ్యక్షా, కోఆపరేటివ్ సొసైటీకి కొన్ని నిబంధనలు ఉంటాయి. వారు రెగ్యులర్‌గా వారి ఎగ్జిక్యూటివ్ బాడీ వారు కూర్చొని సొసైటీ గురించి చర్చించుకుంటారు. సంవత్సరానికి ఒకసారి తప్పకుండా వారు జనరల్ బాడీని పిలవాలి. అందులోని లెక్కలు అప్పజెప్పాలి. ఈ ఎనిమిది సంవత్సరాల్లో అటువంటి ఉదంతం ఒక్కసారి కూడా రాలేదు. అసలు ఆ డబ్బులు ఏమయ్యాయి, ఎట్లా ఖర్చు చేశారు. ఏమి చేశారనేది సభ్యులందరికీ అంధకారంలోనే ఉన్నట్లు ఉంది. కాబట్టి ప్రభుత్వం తరఫున ఆ సొసైటీ పైన ముందు యాక్షన్ తీసుకోండి. ఎందుకు ఈ డబ్బంతా మిస్ యూజ్ అయింది. ఎనిమిది సంవత్సరాల్లో ఒక్కసారి కూడా ఎగ్జిక్యూటివ్ బాడీని పిలవకుండా, ఆ సొసైటీ ఎట్ల రన్ అవుతుంది. అసలు ఉందా? అసలు నడుస్తుందా? లేదా. అందుకని ప్రభుత్వానికి దానిపైన దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): چیرمین صاحب! میں آپ کے ذریعہ ہمارے ڈپٹی سی ایم صاحب سے کہنا چاہتا ہوں، انہوں نے کہا کہ ہم نے ایڈوکیٹ جنرل کو کہہ دیا ہے، اور ایڈوکیٹ جنرل نے opinion دے دیا ہے کہ کیس کو dissolve کردو۔ سوسائٹی ایک الگ چیز ہے، جیسا کہ ابھی ہمارے سینئر ممبر جناب یادو ریڈی صاحب نے کہا کہ Society Act کے تحت اگر سوسائٹی کو dissolve کرنا ہو تو اس کی جنرل باڈی بنانا پڑے گا، اور جنرل باڈی میں opinion لے کر وہاں کا District Registrar اس کو cancellation یا opinion record کر کے حکومت کو دینے کے بعد ہی dissolve کی جا سکتی۔ اگر forcibly سوسائٹی کو حکومت cancel کرنا چاہے تو نہیں کر سکتی۔ لہذا آپ کا یہ کہنا کہ آندھرا بن گیا، تلنگانہ بن گیا، ہم الگ کر

دیں گے، یہ صحیح نہیں ہے، ہاں supersede کر سکتے۔ سوسائٹی پر جب ان لوگوں نے اتنا پیسہ لیا ہو تو Co-operative Act کے تحت آپ ان کے خلاف کیا ایکشن لے رہے ہیں؟ یہ پہلی بات ہے۔ دوسری بات، اگر سوسائٹی ٹھیک چلی ہے تو سوسائٹی کے جو ممبرس تھے، bifurcation ہو جانے کے بعد کیا ان کے rights ختم ہو جاتے؟ کیونکہ ان لوگوں نے اسی وقت United Andhra Pradesh ہی میں پیسے payment کر دیے۔ تو rights ان کو بھی حاصل ہو گئے تھے۔ تو اس پر بہت complications ہیں، اس کو Advocate General کو بول کر نہیں، سپریم کورٹ کے constitutional experts سے مشورہ کیجئے، وکیل لگائیے، اس کے بعد ریاستی حکومت کیا کرنا چاہ رہی ہے، کیا اسی زمین میں سے تلنگانہ کے نئے Legislators کو دینا چاہ رہی ہے یا separate دے کر اس سوسائٹی کا کیا کرنا چاہ رہی ہے؟ یہاں clarity نہیں ہے۔ حکومت کو پہلے clarity آنا، ابھی تو 22 مہینے پورے ہو چکے ہیں، اور پانچ مہینے ہو گئے تو آدھا period تو آپ کا ہو ہی جاتا۔ یہ سرکار صرف سوچنے ہی میں ہے۔ پہلے کا چھوڑ دو سرکار، اس وقت آندھرا پردیش حکومت تھی، ہم نے بھی تلنگانہ کے لئے لڑا، ہم بھی ہمارے سی ایم صاحب سے ایک سال تک جا کر ہاتھ نہیں ملائے۔ پہلے کی حکومت، پہلے کی حکومت کہنا صحیح نہیں ہے، سبھی نے تلنگانہ کے لئے لڑا۔ آپ کی پارٹی کے یادو ریڈی صاحب سوال کر رہے ہیں۔۔۔

جناب محمد محمود علی (Janab Md.Mahamood Ali): ایک بات بتاتا ہوں شبیر بھائی، ایک کے بعد ایک problem حل ہوتا جا رہا ہے۔ آپ کے salaries کا مسئلہ تھا، وہ کل حل ہوا۔ ہم سوسائٹی کی طرف سے نہیں گئے، on behalf of the Government ہم سپریم کورٹ میں جا رہے ہیں۔ سوسائٹی اپنا کیس لڑ رہی ہے۔ ہمارے لوگوں کو پلاٹ الاٹ کرنے کے لئے کچھ نہ کچھ اس کا حل نکلنا چاہئے۔ آپ دیکھئے کہ آٹھ دس سال ہو گئے۔ آپ ایک سال اور صبر کیجئے ان شاء اللہ پورا مسئلہ ایک سال کے اندر، 2016ء ہی میں ضرور حل ہو جائے گا۔ ہم 100% سنجیدہ ہیں۔

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా) : అధ్యక్షా, మా గురించి మేము మాట్లాడుకోవడం బాగుండదు. లీగల్ కాంప్లికేషన్స్ లేకుండా కూడా చూడాలి. ప్రభుత్వం ఈ విషయంపై సీరియస్‌గా ఆలోచించాలి.

శ్రీ మహ్మద్ మహమూద్ ఆలి : అధ్యక్షా, ప్రభుత్వం వంద శాతం సీరియస్‌గా ఆలోచిస్తుంది. 2016లో తప్పకుండా పరిష్కరించబడుతుంది. లీగల్‌గా సమస్యలు రాకుండా ఈ సమస్యను ఎలా పరిష్కరించాలనేది అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడుతున్నాము. మా అధికారులు కూడా దీనిమీద యాక్టివ్‌గా ఆలోచిస్తున్నారు. తప్పకుండా ఈ సంవత్సరం సమస్య పరిష్కరించబడుతుంది.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ : అధ్యక్షా, సభ్యుల రైట్స్‌ను ప్రొటెక్ట్ చేసేది ఛైయిర్. మీరున్నారు, డైరెక్షన్ ఇవ్వండి సార్. సంవత్సరం కాదు. ఛైయిర్ నుండి మీరు ఒక specific dateతో డైరెక్షన్ ఇవ్వండి. అధికారులకు ఏముంది సార్. వారికి కావాల్సిన బిల్ ఎప్పుడైతే అప్పుడు తయారు అవుతుంది. ఎమ్మెల్యేలకు వేతనాల విషయంలో కొత్త కొర్రీలు వేస్తారు. కొర్రీలు వేయడంలో వారు మాస్టర్లు. ఒక్క సంవత్సరంలో పరిష్కరించబడుతుందని చెప్పమని వారు చిట్టీలు పంపుతున్నారు. ఎట్లా అవుతుంది సార్. తమరు డైరెక్షన్ ఇవ్వండి.

శ్రీ మహ్మద్ మహమూద్ ఆలి : అధ్యక్షా, ఫ్లోర్ లీడర్లతో సమావేశమై ఈ సమస్యను ఎలా పరిష్కరించాలనేది ఆలోచించుకొని ఆ పద్ధతిలో సమస్యను తప్పకుండా పరిష్కరిస్తాము.

మిస్టర్ ఛైర్మన్ : ప్రశ్న నెం.1061(90) మరియు ప్రశ్న నెం.1364(91) సభ్యుల కోరిక మేరకు వాయిదా వేయడం అయింది.

## వాణిజ్య పన్నుల శాఖను బలోపేతం చేయుట

ప్రశ్న నెం. 1362 (92)

శ్రీ పురాణం సతీష్ కువార్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ)రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖ ఆర్జించిన సంవత్సరం వారి రెవెన్యూ వివరాలు ఏమిటి ;

ఆ) రెవెన్యూ పెరుగుదల కోసం శాఖను మెరుగుపరిచి, పటిష్టపరచడానికి తీసుకుంటున్న చర్యలేమిటి;

గౌరవనీయులైన వాణిజ్య పన్నులు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి : (శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్):- అ) వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

రూ.కోట్లలో

| వరుస సంఖ్య | సంవత్సరం | ఆర్జించిన ఆదాయం |
|---|---|---|
| 1. | 2014-15 | 22942.14 |
| | (2014జూన్ 2 -2015 మార్చి) | |
| 2. | 2015-16 | 27868.68 |
| | | (2016 ఫిబ్రవరి వరకు) |

ఆ) పన్నులను సమర్థవంతంగా వసూలు చేయడానికి ఈ క్రింది చర్యలను తీసుకోవడమవుతున్నది.

1. చెక్‌పోస్టులను నవీకరించడం

2. వ్యాపారాల కొనుగోళ్లు, అమ్మకాల సమాచారం యొక్క ఇన్‌వాయిస్ ట్రాకింగ్.

3. అమలు కార్యకలాపాలను పటిష్టపరచడం

4. శాఖలలో ఖాళీలను భర్తీ చేయడం.

శ్రీ పురాణం సతీష్ కుమార్ (స్థానిక సంస్థలు - ఆదిలాబాద్) : అధ్యక్షా, వాణిజ్య పన్నుల శాఖ ద్వారా వచ్చే రెవెన్యూ ప్రతి సంవత్సరం పెరుగుతూ పోతుంది. దానిలో భాగంగా ఈ సంవత్సరం ఫిబ్రవరి వరకు రూ.27,868.68కోట్లు వచ్చిందని గౌరవ మంత్రి వర్యులు తెలియజేశారు. కానీ ఇంకా కూడా ఈ శాఖకు రెవెన్యూ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మహారాష్ట్ర రాష్ట్రం యొక్క బార్డర్ అయినటువంటి లకటూకోట్ వద్ద చాలా మంచి మౌలిక వసతులతోని అక్కడి చెక్‌పోస్టులను నవీకరించడం జరిగింది.

మన ప్రభుత్వం కూడా ఆ స్థాయిలో చెక్‌పోస్టులను నవీకరించాలని కోరుతున్నాను. ఈరోజు ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా వాణిజ్య పన్నుల శాఖ చెక్‌పోస్టుల వద్ద చాలా కరప్షన్ జరుగుతుంది. అటువంటి వాటిని అరికడితే వాణిజ్య పన్నుల శాఖకు వచ్చేటువంటి రూ.27వేల కోట్లే కాకుండా ఇంకా రెండు, మూడు వేల కోట్ల రెవెన్యూ పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. చెక్ పోస్టులల్లో అటెండర్ పోస్టులకు ఎంతో డిమాండు ఉంటుందంటే అక్కడ అవినీతి ఏ రీతిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

దయచేసి ఈ చెక్‌పోస్టులను నవీకరణ చేసి అక్కడ ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేసి చెక్ పోస్టులల్లో నిఘా పెట్టి మధ్య దళారీలు లేకుండా చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే చెక్ పోస్టుల నుండి వస్తున్న లారీలను ర్యాండమ్‌గా ఒకసారి చెక్ చేసుకుంటే చెక్ పోస్టులల్లో వారు పేమెంట్ చేస్తున్నారా? లేదా అనేది తెలిసిపోతుంది. అలాగే ఉద్యోగస్తుల్లో కూడా భయం ఏర్పడుతుందని తెలియజేస్తూ, అటువంటి ర్యాండమ్ చెక్స్ చేయాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. తద్వారా వాణిజ్య పన్నుల శాఖకి ఇంకా రెవెన్యూ పెరిగే అవకాశం ఉందని తెలియజేస్తూ, ఈ విషయాలపై చొరవ తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ప్రభుత్వానికి రావాల్సినటువంటి ట్యాక్స్ చాలా సందర్భాలలో రాకుండా పోతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక గతంలో కంటే ఇప్పుడు మన రాష్ట్రంలో అనేక internal roads వచ్చాయి. ఖమ్మం జిల్లా శివారు ప్రాంతాలు చూసుకుంటే తూర్పు, పశ్చిమ మరియు కృష్ణా జిల్లాలు కలిగి ఉండడం జరిగింది. ఆ జిల్లాల యొక్క మెయిన్ రోడ్లలో ఉన్నటువంటి చెక్ పోస్టులే కాకుండా internal roads links ఎక్కడెక్కడైతే ఉన్నాయో, ఆయా ప్రాంతాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

అలాగే కొన్ని మొబైల్ చెకింగ్స్ కూడా ఏర్పాటు చేస్తే కొంత ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ టి. భానుప్రసాద రావు (స్థానిక సంస్థలు - కరీంనగర్): అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వానికి వ్యాట్ ఆదాయం గణనీయంగా పెరిగిన మాట వాస్తవమే. గౌరవ మంత్రి వర్యులు కూడా చాలా చొరవ తీసుకొని ఆదాయం పెంచిన మాట వాస్తవం అయినప్పటికీ కూడా ఈనాటికి రెస్టారెంట్స్‌లో గానీ, రీరోలింగ్ మిల్స్ ద్వారా వచ్చేటువంటి స్టీల్‌లో కానివ్వండీ వీటిద్వారా వ్యాట్ రూపంలో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పెద్ద ఎత్తున గండిపడుతుంది. కాబట్టి వాటిమీద ఎక్కువ దృష్టి పెట్టినట్లయితే ప్రభుత్వానికి అధిక ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది.

అదేవిధంగా, ఆటోమొబైల్ షోరూముల్లో కూడా చాలా ఎగవేత జరుగుతోందనే వార్తలు కూడా చాలా వస్తున్నాయి. దానిమీద కూడా ప్రత్యేకమైన దృష్టి సారించాలని మీద్వారా మంత్రి వర్యులను కోరుతున్నాను.

10.40 ఉ. శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, ఈ రోజు మన రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్య భాగం పోషిస్తున్నవి రెవెన్యూ మరియు వాణిజ్య పన్నుల శాఖలు. మన హైదరాబాద్‌లోని వాణిజ్య పన్నుల శాఖ నుండే ఆదాయం ఎక్కువగా వస్తుంది. ఈ మధ్యన కొన్ని గ్రే మార్కెట్స్ అని వస్తున్నాయి. దానికొక ఇన్‌వాయిస్ లేదు, బిల్లు లేదు. ఆ వస్తువులు ఎక్కడి నుండి వచ్చాయో తెలియదు. వాళ్లు ఆ వస్తువులను ఎంతకు అమ్ముతున్నారో తెలియదు. దాని మీద ఎలాంటి చెక్ లేకుండా పోయింది. కాబట్టి దానిమీద ఎంత నిఘా ఉందని అడుగుతున్నాను. ఎన్నిసార్లు దానిమీద విజిలెన్స్‌తో దాడులు చేశారు? అలాగే మీకు తెలిసిన ట్రూప్ బజార్‌లో ఎలక్ట్రిసిటీ వస్తువుల మీద కోట్ల రూపాయల మార్కెట్ నడుస్తుంటుంది. జీరో బిల్ పైన వాటిని తీసుకొచ్చి అక్కడ అమ్ముతున్నారు.

అయినప్పటికీ ప్రభుత్వం ఆ ప్రాంతాల్లో ఎలాంటి దాడులు చేయలేదు, ఎలాంటి ప్రభుత్వ నిఘా లేదు. ప్రభుత్వం తరఫున సరైన నిఘా లేకపోవడం వల్ల కోట్లాది రూపాయల ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోతోంది. దయచేసి దానిమీద enforcement ఎన్నిసార్లు చెక్ చేసినారు, ఏమైనా కేసులు బుక్ చేశారా? బుక్ చేస్తే దానికి శిక్షేమి వేస్తున్నారు? అనే దాని మీద సమాధానమివ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, వాణిజ్య పన్నుల శాఖను బలోపేతం చేయాల్సిన అవసరంలో integrated చెక్‌పోస్టులు పెడుతున్నామని ప్రభుత్వం భద్రాచలంలో ప్రకటించింది. ఇప్పటికే నేను మీకు రిక్వెస్ట్ చేయడం జరిగింది. ఇంతకుముందు గౌరవ సభ్యులు బలసాని లక్ష్మీ నారాయణ గారు చెప్పినట్లు, పక్క రాష్ట్రం నుంచి మనకొచ్చే ఆదాయం గండి పడుతుంది. రెండవది ఆన్‌లైన్ మార్కెటింగ్ మీద మీరు తీసుకున్న చర్యలేమిటి? మూడవది కోర్టులో కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న వాటిమీద మానీటరింగ్ మెకానిజం ఎలా ఉంది? నాల్గవది టాస్క్‌ఫోర్స్‌లాంటి షాడో టీమ్‌లను చెక్‌పోస్ట్‌లకు పంపించి, ప్రభుత్వం కూడా మారువేషంలో ఎలాంటి సెక్యూరిటీ లేకుండా అప్పుడప్పుడు నిఘా పెడుతుంటే చాలా విషయాలు తెలుస్తాయని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. అలాగే ఈ డీజిల్ లాంటి వాటి మీద సెస్ రూపంలో ప్రభుత్వ ధనం రూ.4కోట్లు పెంచుకోవడం కంటే, సామాన్యుడికి ఉపశమనం కలిగించి ఇలాంటి చోట్ల ఆదాయం పెట్టుకోండని ఈ సందర్భంగా తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ : అధ్యక్షా, పెద్దలందరూ అనేక విషయాలు చెప్పడం జరిగింది. వాణిజ్య పన్నుల శాఖ గురించి మీకు తెలియనిది కాదు. గడిచిన అనేక సంవత్సరాల నుండి శాఖాపరంగా లోతుగా ఎవరూ పరిశీలించలేదు. అయితే అవినీతి జరుగుతున్న మాట వాస్తవం. ఎందుకంటే ఇంత పెద్ద శాఖలో సుమారు 500 ఖాళీలున్నాయి. దీనితోపాటు చెక్‌పోస్టుల పరిస్థితి కూడా చాలా దారుణంగా ఉంది. అదేవిధంగా ట్రూప్ బజార్ విషయంలో గానీ, ఐరన్ విషయంలో గానీ, ఇంకా తదితర అనేకమైనటువంటి విషయాల గురించి గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. అయితే గడిచిన సంవత్సర కాలం నుండి ప్రత్యేకంగా ఎప్పటికప్పుడు అధికారులతోటి కూర్చొని, డిపార్ట్‌మెంటును పటిష్టపరచి రెవెన్యూ కలెక్షన్ ఏ విధంగా పెంచాలనే ఉద్దేశ్యంతో, ప్రిన్సిపాల్ సెక్రటరీ, కమీషనర్ మరియు జాయింట్ కమీషనర్స్‌తో మాట్లాడి enforcement ని కూడా బలోపేతం చేసే ప్రయత్నాలు జరిగాయి.

రాష్ట్రం విడిపోయిన సందర్భంలో తెలంగాణకి రూ.18,000కోట్లు ఆదాయం వస్తుండేది. కానీ, ఈ రోజు రూ.32,000కోట్ల వరకు ఆదాయం వస్తుందంటే ఇందులో చాలా కార్యక్రమాలు ఈ మధ్యకాలంలో తీసుకోవడం జరిగింది. Enforcement ను బలోపేతం చేయడం, అధికారులు వారంలో ఒకసారి తప్పనిసరిగా ఫీల్డు మీద ఉండాలనేటువంటి ఆదేశాలివ్వడం అలాగే అనేకరకమైనటువంటి చర్యలు చేపట్టడం జరిగింది. కమీషనర్ గారైతే అధికారులను తీసుకొని ఒకటి, రెండు రోజులు జిల్లాలలో అక్కడనే ఉండే విధంగా కార్యక్రమాలు తీసుకున్నప్పటికీ, ఈ చెక్‌పోస్ట్‌ల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో 7 చెక్‌పోస్ట్‌లు ఉండేవి. వాటిని ఇప్పుడు 14 చెక్‌పోస్టులకు పెంచుకున్నాము.

ఇన్‌కమ్, ఔట్ గోయింగ్ రెండున్నాయి. మొత్తంగా 16 చెక్‌పోస్టులున్నాయి. అయితే information technologyలో భాగంగా scanners లాంటి పరికరాలను ఉపయోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఇటీవల క్యాబినెట్ సబ్ కమిటీలో integrated చెక్‌పోస్టులు చేయాలనేటువంటి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

మన రాష్ట్రంలో ఎక్కడైతే బార్డర్ చెక్‌పోస్టులున్నాయో, వాటిని బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారు రెవెన్యూ, అటవీ, వ్యవసాయ, పరిశ్రమలు, ట్రాన్స్‌పోర్టు, మైన్స్ శాఖాధికారులతో ఒక కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీ ఆదేశాలతో integrated చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వాటిని పూర్తి స్థాయిలో బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయడం జరుగుతోంది.

అదేవిధంగా ఇంతకుముందు రెండు, మూడు జిల్లాలకు కలిపి ఒక డెప్యూటీ కమిషనర్ పోస్టు ఉండేది. ఇటీవల సబ్ కమిటీ ప్రపోజల్స్‌తో ప్రతి జిల్లాకు ఒక డెప్యూటీ కమిషనర్ పోస్టును ఏర్పాటు చేయాలని, శాఖలో ఉన్నటువంటి ఖాళీలన్నీ భర్తీ చేయాలని నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా informer వ్యవస్థను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఎవరైనా అక్రమంగా జీరో వ్యాపారం చేస్తే, వాళ్ల గురించి ఇన్‌ఫార్మర్ ప్రభుత్వానికి తెలియజేసినప్పుడు వారి పేరు చెప్పకుండా ప్రభుత్వం నగదు రూపంలో ప్రోత్సహించి, ఒక టోల్ ఫ్రీ నెంబరు కూడా ఏర్పాటు చేసి, మనం ఆ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోంది.

అదేవిధంగా ఈ రోజు ప్రక్క రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రంలో 16 శాతం గ్రోత్ ఉంది. అలాగే తమిళనాడు 1.1 శాతం, కర్ణాటక 9.2 శాతం, కేరళ 11 శాతం, ఆంధ్రప్రదేశ్ 14.45 శాతం, మధ్యప్రదేశ్ 9.8 శాతం, ఒడిశా 9.3 శాతం గ్రోత్‌లో ఉన్నాయి. అయితే గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలను తప్పకుండా పరిగణనలోకి తీసుకొని, భవిష్యత్తులో ఇంకా పకడ్బందీగా చేయడానికి ప్రభుత్వం అనేకమైనటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ప్రతి జిల్లాలో రెవెన్యూ కలెక్షన్ ఎలా ఉందనే విషయం గురించి ఆర్థిక మంత్రిగారు ఎప్పటికప్పుడు మాతోటి మాట్లాడుతూ, "మీకేమి కావాలో చెప్పండని" అడగడం వలన వారి ఒత్తిడితోనే ఈ రెవెన్యూ పెరుగుతూ ఇక్కడిదాకా వచ్చిందని, ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు చెప్పినట్లుగా డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి బార్డర్ చెక్‌పోస్టుల వద్ద అవినీతి జరుగుతున్న మాట వాస్తవం. ఇంతకు ముందు సభ్యులు శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు ట్రూప్ బజార్ గురించి చెప్పినట్లు, బిల్లులు ఇవ్వకుండా జీరో వ్యాపారం చేస్తున్న సంఘటనలు ఉన్నాయి. ఇంతకు ముందు మా సభ్యులు శ్రీ భానుప్రసాద రావు ఐరన్ గురించి చెప్పడం జరిగింది. అక్కడ దీని విషయంలో రెయిడ్ చేయడమే కాకుండా రూ.35కోట్లు వసూలు చేసిన విషయం గురించి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులకి కూడా ఏదైనా సమాచారం తెలిస్తే, మా దగ్గరకు తీసుకురండి. మన ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం, లక్ష్యం ఒక్కటే. మంచిగా వ్యాపారం చేసుకోండి, ట్యాక్స్ కూడా సక్రమంగా కట్టండి. మేము ట్యాక్స్ కట్టేది పెంచడం, అన్నిసార్లు harassment చేయడమో లాంటివి చేయము.

ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు, మా కమీషనర్ గారు కలసి జిల్లాలోని వ్యాపారస్తులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారిని aware చేస్తున్నటువంటి విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. తప్పకుండా రెవెన్యూ, డిపార్ట్‌మెంట్ బాగుంటేనే ఈ రాష్ట్రాన్ని ప్రగతి బాటలో ముందుకు తీసుకుపోవడానికి ఆస్కారముంటుందని తెలియజేస్తున్నాను. ఇంతకు ముందు మహారాష్ట్రలోని చెక్‌పోస్ట్‌ల గురించి మాట్లాడడం జరిగింది. నేను, ఆర్థిక మంత్రిగారు, అధికారులందరూ కలిసి మహారాష్ట్ర, గుజరాత్‌లోని బార్డర్ చెక్‌పోస్ట్‌లు చూడటం జరిగింది. అయితే టెక్నాలజీ ఈ రోజు పెరిగిపోయిన పరిస్థితి ఉంది. ఏ విషయమైనా మనకు ఆన్‌లైన్‌లో తెలిసే అవకాశమున్నది. కాబట్టి ఈ విధమైన పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

అదేవిధంగా ఎప్పటికప్పుడు శాఖలలోని ఖాళీలను భర్తీ చేసుకోవాలనే ఆలోచనలో భాగంగా ఈ మధ్యకాలంలోనే 219 మందిని తీసుకోవడం జరిగింది. రాబోయే కాలంలో కూడా ఎక్కడా ఖాళీలు లేకుండా ఉండే విధంగా చర్యలు

తీసుకుంటాం. అలాగే ఇంత పెద్ద డిపార్ట్మెంట్‌కు మా సొంత ఆఫీసు బంగ్లాలు లేక కిరాయికి ఉండే పరిస్థితి ఉంది అధ్యక్షా. అందుకే ప్రతి జిల్లాలో కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్మెంట్‌కు కొత్త భవనాలు ఉండే విధంగా, తప్పకుండా వ్యాపార రంగాలలో ఉన్న వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహముండేటట్లు, దానితోపాటు మా ట్యాక్స్ కూడా పెరగాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది.

ఈ రోజు జీరో వ్యాపారం రకరకాలుగా జరుగుతోంది. అందువల్ల అక్కడికి మా అధికారే పోయి, ఏదైతే కొత్త వస్తువున్నదో దానిని కొనుగోలు చేసిన తర్వాత, అతను బిల్లుతో ఇస్తుండా, తెల్ల కాగితంతో ఇస్తుండా, అని ఆ విధంగా కూడా ప్రయోగం చేసి చాలా వరకు చాలామందిని పట్టుకోవడం జరిగింది. అందుకే మేము గౌరవ సభ్యులందరికి రిక్వెస్ట్ చేస్తున్నాం. మీ, మీ ప్రాంతాల్లో, మీ నియోజక వర్గాల్లో, మీ జిల్లాల్లో ఏదైన ఇటువంటి సమాచారముంటే, తప్పకుండా ఇవ్వండి. మేము పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎవరినీ కూడా ఉపేక్షించే పరిస్థితి ఉండదని, మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## బలహీన వర్గాలకు ఇళ్ల నిర్మాణం

ప్రశ్న నెం.1294 (93)

సర్వశ్రీ సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ, సయ్యద్ అమినుల్ హసన్ జాఫ్రి, ఎం.ఎల్.సి.లు.:- గౌరవనీయులైన గృహ నిర్మాణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని నిరుపేద వర్గ ప్రజల కోసం ప్రభుత్వం గృహాలను నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, 2014-15, 2015-16 సంవత్సరాలలో లబ్ధిదారులకు మంజూరై, ప్రారంభమై, కేటాయించబడిన గృహాల జిల్లా, పథకాలు, కేటగిరీ వారీ వివరాలు ఏమిటి;

ఇ) 2014-15, 2015-16 సంవత్సరాలలో కేటాయించిన, విడుదల చేసిన, వినియోగించిన బడ్జెట్ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన గృహ నిర్మాణ శాఖ మంత్రి (శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి) :- అ) అవునండీ.

ఆ)

పథకం - 2014-15

| పథకం | భౌతిక కేటాయింపు | ప్రారంభమైనవి | పూర్తయినవి (29-02-2016) |
|---|---|---|---|
| గ్రామీణ (ఐఎవై) | 65,149 | 65,149 | 11,045 |
| పట్టణ | 0 | 0 | 1,036 |
| మొత్తం | 65,149 | 65,149 | 12,081 |

పథకం - 2015-16

| పథకం | భౌతిక కేటాయింపు | ప్రారంభమైనవి | పూర్తయినవి (29-02-2016) |
|---|---|---|---|
| గ్రామీణ (ఐఎవై) | 56,748 | 56,748 | 45.129 |
| 2 బిహెచ్‌కె-గ్రామీణ | 35,492 | 1,669 | 0 |
| 2 బిహెచ్‌కె-పట్టణ | 29,954 | 0 | 0 |
| మొత్తం | 1,22,194 | 58,417 | 45,129 |

పథకం - 2014-15

| జిల్లా | మంజూరయినవి | ప్రారంభమైనవి | పూర్తయినవి (29-02-2016) |
|---|---|---|---|
| మహబూబ్‌నగర్ | 12512 | 12512 | 623 |
| రంగారెడ్డి | 3430 | 3430 | 678 |
| మెదక్ | 7057 | 7057 | 1234 |
| నిజామాబాద్ | 4023 | 4023 | 951 |
| ఆదిలాబాద్ | 8267 | 8267 | 532 |
| కరీంనగర్ | 3917 | 3917 | 1269 |
| వరంగల్లు | 9744 | 9744 | 2127 |
| ఖమ్మం | 8326 | 8326 | 2860 |
| నల్గొండ | 7873 | 7873 | 1807 |
| మొత్తం | 65149 | 65149 | 12081 |

పథకం - 2015-16

| జిల్లా | మంజూరయినవి | ప్రారంభమైనవి | పూర్తయినవి (29-02-2016) |
|---|---|---|---|
| మహబూబ్‌నగర్ | 18284 | 9984 | 7437 |
| రంగారెడ్డి | 8722 | 1872 | 2190 |
| మెదక్ | 14335 | 5020 | 5319 |
| నిజామాబాద్ | 10628 | 3113 | 1846 |
| ఆదిలాబాద్ | 14564 | 9814 | 6335 |
| కరీంనగర్ | 11483 | 6036 | 3086 |
| వరంగల్లు | 11951 | 7151 | 9263 |
| ఖమ్మం | 11879 | 5879 | 4525 |
| నల్గొండ | 14348 | 9548 | 5128 |
| హైదరాబాదు | 6000 | 0 | 0 |
| మొత్తం | 122194 | 58417 | 45129 |

రూ.కోట్లలో

| ఆర్థిక సంవత్సరం | కేటాయించినవి | విడుదల చేసినవి | వినియోగించినవి |
|---|---|---|---|
| 2014-15 | 900.00 | 569.49 | 127.37 |
| 2015-16 | 754.35 | 247.87 | 149.76 |

جناب سید امین الحسن جعفری (Syed Aminul Hasan Jafri): صاحب! تین چار supplementaries میں پوچھنا چاہوں گا۔ پہلی چیز یہ ہے کہ intensive household survey جو ہوا تھا، اس کے اندر کتنے لوگوں کے پاس گھر نہیں تھے، یا کتنے غریب لوگ کرایہ کے گھروں میں رہتے تھے، اس سروے کی تفصیلات کیا ہیں، یہ ہاؤزنگ کے بارے میں ہے کہ own houses والے کتنے ہیں اور کرایہ کے گھروں والے کتنے ہیں اور homeless کتنے تھے۔ تو اس کے حساب سے آپ کو یہاں پر غریبوں کے لئے کتنے گھر بنانے کی ضرورت ہے؟ اور کتنے گھر بنانے کا پروگرام آپ take up کر رہے ہیں؟ جیسا Two Bedroom Housing Scheme ہے، اس اسکیم کے تحت آپ اگر حیدرآباد میں دیکھیں تو یہاں کم از کم دس لاکھ مکانات کی ضرورت ہے۔ یہاں پر پانچ لاکھ جو households ہیں، وہ پانچ لاکھ households, slums میں رہتے ہیں۔ اس سے ہٹ کر دوسرے پانچ لاکھ households ایسے ہیں جو چھوٹی چھوٹی بستیوں میں کرایہ کے گھروں میں رہتے ہیں۔ تو یہاں حیدرآباد میں خود آپ کو دس لاکھ مکانوں کی ضرورت پڑے گی۔ پہلے ہاؤزنگ بورڈ جو دوسرے اسکیمس take up کرتا تھا، تو ہاؤزنگ بورڈ یہ کرتا تھا کہ اگر حیدرآباد میں زمین نہ ہو تو رنگا ریڈی میں کوشش کرتا تھا۔ لیکن آپ یہاں حیدرآباد کے لوگوں کو لے جا کر رنگا ریڈی میں نہیں بسا سکتے۔ یہاں پر زمین کی قلت ہے، آپ اس مسئلہ کو کیسے حل کریں گے؟ آپ نے جیسا بتایا کہ 6,000 گھروں کا کام شروع کرنے کا تھا، اور ابھی تک جو grounding ہوئی ہے وہ زیرو ہے۔ Completion کی تو بات چھوڑیئے، grounding زیرو ہے۔ تو ایک مسئلہ یہ ہے۔ اور دوسری چیز، آپ extra budgetary resources سے جو اس Two Bedroom Housing Scheme کو take up کرنا چاہ رہے ہیں، اس کے اندر مرکز سے جو فنڈس آئیں گے، وہ مرکز سے فنڈس آئیں گے۔ اس سے ہٹ کر آپ بتا رہے ہیں کہ آپ اس اسکیم کو extra budgetary resources سے take up کرنا چاہ رہے ہیں۔ اس کے لئے implementing agencies کون سے رہیں گے؟ آپ پہلے اضلاع میں جو ہاؤزنگ کر رہے تھے، IAY میں، آپ اس کو State Housing Corporation کے ذریعہ سے implement کر رہے تھے۔ اور RAY کی اسکیم میں تھے، اس کو ہاؤزنگ بورڈ یا سواگروہا کارپوریشن کے through آپ کر رہے تھے۔ تو آپ اگر extra budgetary resources کو raise کریں گے، اور اس اسکیم میں beneficiary contribution zero ہے تو آپ کو لامحالہ State budget میں آج نہیں تو کل اس کے لئے provision کرنا پڑے گا۔ ایک اور چیز میں بتانا چاہوں گا کہ کل فینانس منسٹر صاحب جو supplementary estimates پیش کئے، اس کے اندر 1,000 کروڑ روپے HUDCO loan کی واپسی کے لئے ہاؤزنگ بورڈ کو دئے جا رہے ہیں۔ تو یہ چیز بولنا کہ extra budgetary resources سے کر رہے ہیں، یہ سراسر غلط ہوگا کیونکہ آپ کو سات تا آٹھ ہزار کروڑ ایک لاکھ گھروں کیلئے ہونا ہے۔ تو جو گھر اس سال بنا رہے ہیں، اور اس طریقہ سے جتنے بھی homeless ہیں، غریب BPL households ہیں، ان کے لئے گھر کتنے سال میں آپ provide کریں گے؟ شکریہ۔

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు సయ్యద్ అమినుల్ హసన్ జాఫ్రీ గారు గృహ నిర్మాణానికి సంబంధించి గతంలో హైదరాబాద్ పట్టణంలో JNNURM క్రింద రూ.46,000/-

**11.00 ఉ.**

46,833 مکانات اس وقت منظور کئے تھے، اس میں سے ابھی 38,375 مکمل کئے۔ اس مکان کو بننے کے لئے ایک لاکھ روپے خرچ ہوتا تھا۔ اس میں 50% حکومت ہند نے دیا اور 50% اس میں balance amount جو ہے لون لینا پڑتا یا beneficiaries لگالینا پڑتا۔ اس لئے اس میں کم ہی construction ہوا۔ اس میں سے 20,605 مکانات hand over کردئے۔ ابھی اس میں سے 16,838 مکانات occupy کر لئے گئے۔ ابھی complete infrastructure نہ ہونے سے باقی مکانات پورے نہیں ہوسکے۔ جو مکانات الاٹ کئے، ان لوگوں کو وہاں جانے دور ہونے کی وجہ سے بھی لوگ وہاں تک نہیں جارہے ہیں۔ یہ مکانات پورے complete کرنے کے لئے ابھی دوسو کروڑ کی ضرورت ہے۔ اس کو پورا کرنے کے لئے حکومت سوچ رہی ہے۔ ویمبو بھی حکومت ہند کی اسکیم ہے۔ 2002-05 تک اس اسکیم کے تحت حیدرآباد میں 6608 مکانات شروع کئے تھے، اس میں سے 2761 مکانات پورے ہوئے۔ یہ 2,363 مکانات occupy کئے۔ اس میں بھی ایک لاکھ روپے میں 50% حکومت ہند اور 50% loan or self contribution کرنے کا provision ہے۔ یہ بھی ایک اسکیم آئی تھی۔ اس میں بھی incomplete ہے، وہ بھی پورا کرنے کے لئے ضرور کوشش کریں گے اور 2 BHK میں حیدرآباد میں IDH کالونی میں 396 مکانات مکمل کئے۔ GHMC کے ذریعہ ان کو بنایا گیا۔ ابھی GHMC میں حال ہی میں سی ایم صاحب نے جو ایک لاکھ مکانات منظور کئے، اس کے لئے ابھی زمین کے بارے میں final کررہے ہیں۔ یہاں حیدرآباد میں 89 slums کو identify کئے۔ یہ 676 acres زمین ابھی حیدرآباد میں identify ہوگئی۔ وہاں 14 + stilt مکانات بنانے کے لئے تیاری کررہے ہیں۔ اس 676 acres میں ایک ایک بلڈنگ میں 391 double bedroom مکانات آنے کے لئے پلان کررہے ہیں۔ ابھی ان پورے 676 acres میں 2,64,300 double bedroom houses بنانے کے لئے پلان ہوا۔ ابھی ایک لاکھ مکانات کے لئے منظوری ہوئی اور اس سے پہلے 8,560 سال 2015-16 میں sanction ہوا۔ وہ ہر constituency کو 400 الاٹ ہوا۔ یہ دونوں ملاکر 4,567 مکانات ہر constituency میں آنے کے لئے حکومت نے پلان کیا۔ اب حیدرآباد میں جو ایجنسی ہے، وہ GHMC کے ذریعہ یہ مکانات بنانے کے بارے میں ہم نے طے کیا۔ یہ آپ لوگوں کو بتایا جارہا ہے۔ آگے جو کچھ بھی incomplete ہے، وہ بھی مکمل کرنے کے لئے ضرور ہم کوشش کریں گے۔ ابھی حیدرآباد میں 10 لاکھ مکانات کی ضرورت ہے۔ حیدآباد میں households کتنے ہیں، beneficiaries کتنے ہیں، اس میں جن کے پاس مکان ہیں، وہ کتنے ہیں، GHMC میں پورا سروے ہوا۔ اور Samagra Kutumba Survey میں بھی سروے کیا گیا ہے، اس کا figure ابھی میرے پاس تیار نہیں ہے، میں آپ کو بعد میں بتاؤں گا کہ کتنے homeless families ہیں، وہ بھی بتانے کے لئے ہم ضرور کوشش کریں گے۔

## నూతన అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటు

ప్రశ్న నెం.1363(94)

సర్వశ్రీ పురాణం సతీష్ కుమార్, కర్నె ప్రభాకర్, ఎం.ఎల్.సి.లు:– గౌరవనీయులైన హోం, అగ్నిమాపక సేవల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో అగ్ని మాపక కేంద్రాల సంఖ్య ఎంత;

ఆ) రాష్ట్రంలో నూతన అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన వుందా;

ఇ) అయితే, వాటి వివరాలు ఏమిటి; సదరు ప్రయోజనం కోసం చేసిన బడ్జెట్ కేటాయింపు ఎంత;

ఈ) ఎప్పటిలోగా సదరు ప్రతిపాదనను అమలు చేయడమవుతుంది?

గౌరవ హోం మరియు అగ్నిమాపక సేవల శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహా రెడ్డి):– అ) రాష్ట్రంలో 95 అగ్ని మాపక కేంద్రాలు పనిచేస్తున్నాయి.

ఆ) అవునండీ.

ఇ) 46 నూతన అగ్నిమాపక స్టేషన్ల ఏర్పాటు పరిశీలనలో ఉన్నది. 2015-16 బడ్జెట్ అంచనాలలో రూ.61.81 కోట్లను కేటాయించడమయింది.

శ్రీ పురాణం సతీష్ కుమార్: అధ్యక్షా, అ ప్రశ్నకు సమాధానంగా 95 అగ్ని మాపక కేంద్రాలు పనిచేస్తున్నాయని చెప్పడం జరిగింది. ఈ 95 అన్నది నియోజకవర్గానికి ఒకటి లెక్క చూసుకున్నా సరిపోవడం లేదు. హైదరాబాద్ జిల్లాలో రెండు,మూడు నియోజకవర్గాలకు కూడా ఏర్పాటు చేయవలసి ఉంది. కొత్తగా 46 అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటుచేయబోతున్నట్లు మంత్రిగారు చెప్పడం జరిగింది. అది కూడా చాలా తక్కువ. ప్రతి నియోజక వర్గానికి కనీసం రెండు ఫైర్‌స్టేషన్లు ఉంటేనే అవసరానికి ఆదుకోగలుగుతాము. ఎందుకు చెబుతున్నానంటే ఎక్కడైనా అగ్నిప్రమాదం జరిగి, మనం ఫోన్‌చేసి, వారు వచ్చేసరికి ఇక్కడ తగలబడిపోవడం జరుగుతుంది. ఇందుకు ఆ సిబ్బందిని తప్పుపట్టవలసిన అవసరం లేదు. గతంలో పాలకులు కూడా ఇందుకు కారణం.

మా ఆదిలాబాద్ జిల్లా విషయానికి వస్తే, మంచిర్యాలలో ఫైర్‌స్టేషన్ ఉంటుంది. కోటపల్లిలో అగ్ని ప్రమాదం జరిగిందనుకుంటే, ఆ కోటపల్లి చెన్నూర్ నియోజనక వర్గ పరిధిలో ఉంటుంది. చెన్నూర్ నుండి మంచిర్యాల దాదాపు 38 కిలోమీటర్లు ఉంటుంది. అక్కడనుంచి కోటపల్లి 12 కిలోమీటర్లు ఉంటుంది. మనం ఫోన్‌చేసి, వాహనం మంచిర్యాల నుండి వచ్చేసరికి నష్టం జరిగిపోతుంది. 1998లో కొందరు విద్రోహులు నా ఇంటికి నిప్పుపెట్టినప్పుడు, నేను ఫోన్ చేస్తే, ఆ అగ్నిమాపక వాహనం వచ్చేసరికి నా ఇల్లు పూర్తిగా కాలి, కూలిపోయింది. అందుకొరకే అగ్నిమాపక కేంద్రాల సంఖ్యను రెట్టింపు చేయవలసిన అవసరం ఉంది. ఒకేసారి వీలు కాకపోయినా, ఈ సంవత్సరం 46, వచ్చే సంవత్సరం మరొక 46 కేంద్రాలను ఏర్పాటు చేయవలసి ఉంది. ఖచ్చితంగా నియోజక వర్గానికి ఒకటి ఉండేలా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇప్పటికీ చెన్నూర్ నియోజక వర్గంలో ఫైర్ స్టేషన్ లేదు. ఆసిఫాబాద్ నియోజక వర్గంలో ఎనిమిది మండలాలు ఉన్నాయి. సగం జిల్లా అక్కడే ఉంది. కాబట్టి పరిస్థితులను గమనించి, ఎక్కడైతే అవసరం ఉంటుందో అక్కడ ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఇప్పుడు వేసవి కాలం కనుక, ఎక్కువ అగ్ని ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుంది కనుక, కొత్తగా పెట్టబోయే 46 అగ్నిమాపక కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేయవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్ (నామినేటెడ్): అధ్యక్షా, అదనంగా 46 అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపినందుకు మీద్వారా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ అగ్ని మాపక కేంద్రాలు అత్యవసర సర్వీసుల్లో ఒకటి. కాని దీనిని మొక్కుబడిగా నిర్వహించడం జరుగుతున్నది. ఉందా అంటే ఉన్నది అనే ధోరణిలో నిర్వహణ సాగుతున్నది. వైద్యానికి ఎలాగైతే అత్యవసరం అనుకుంటామో, ఇది కూడా అదే పద్ధతిలో ఉండాలి. ముఖ్యంగా జియోగ్రాఫికల్‌గా ఇది ఎక్కడ అవసరం ఉంటుందో అక్కడ, ఆలోచించి పెట్టాలి. అలా కాకుండా, హెడ్ క్వార్టరునో లేదా ఒక సెంటర్ ప్లేస్‌నో చూసుకుని పెట్టడం కాకుండా, ఇందాక గౌరవ సభ్యులు శ్రీ సతీష్ కుమార్‌గారు చెప్పినట్లు వచ్చే లోపే కాలిపోయేటట్లు కాకుండా, సైంటిఫిక్‌గా 50 నుండి 70 కిలోమీటర్ల లోపు దూరంలో ఒక ఫైర్ స్టేషన్ ఉంటే బాగుంటుంది. ప్రభుత్వం ఏ మంచి ఆలోచనతో ముందుకు పోతున్నదో అది ప్రజలకు కూడా అందుబాటులో, ఉపయోగకరంగా ఉంటే బాగుంటుంది. ఆ విధంగా చర్యలు తీసుకుంటే మంచిదని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, అగ్నిమాపక శాఖను ఆధునీకరించడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధను తీసుకోవడం జరుగుతున్నది. తదనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు కూడా జరుగుతున్నాయి. నూతనంగా అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటు మరియు అందుకు అవసరమైన యంత్రాల కొనుగోలుకు 2015-16 సంవత్సరానికి రూ.61.81 కోట్లను కేటాయించడం జరిగింది. 2016-17 సంవత్సరానికి సుమారు రూ.111.72 లక్షలు కేటాయించడం జరిగింది. ఇంతపెద్ద ఎత్తున ఈ శాఖకు నిధులు కేటాయించడం ఇదే ప్రథమం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పటివరకు 4 ఫైర్‌స్టేషన్లు మంజూరు చేయడం జరిగింది. చర్లపల్లి పారిశ్రామిక వాడలో ఒకటి, రంగారెడ్డి జిల్లా ఐకెపి నాలెడ్జి పార్కులో ఒకటి, షామీర్‌పేటలో ఒకటి, మరియు గజ్వేల్, దుబ్బాకలో ఒకటి చొప్పున వీటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మధ్య ఈ శాఖ ద్వారా పౌరులకు ఉత్తమ సేవలను అందించడానికి ఒక websiteను ప్రారంభించడం జరిగింది. ఒక్కొక్క ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి రికరింగ్ ఖర్చు రూ.56.60 లక్షలుగా అంచనా వేయడమయింది. నాన్ రికరింగ్ ఖర్చు రూ.158.28 లక్షలు. మొత్తం ఖర్చు రూ.214.88 లక్షలు.

రెండు ఫైర్ స్టేషన్లకు 34 మంది సిబ్బంది, సింగిల్ యూనిట్‌కు రికరింగ్ వ్యయం రూ.109.43 లక్షలు. నాన్ రికరింగ్ ఖర్చు రూ.165.39 లక్షలు. మొత్తం వ్యయం రూ.274.82 లక్షలుగా అంచనా వేయడమయినది. ఒక ఫైర్ టెండర్‌కు 19 మంది సిబ్బంది ఉంటారు. ఎత్తైన భవనాలలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు, రక్షణాత్మక

చర్యలు చేపట్టడానికి వీలుగా ప్రస్తుతం మూడు hydraulic platforms ఉన్నాయని తెలియజేస్తున్నాను. ఇవి దాదాపు 54 మీటర్ల ఎత్తువరకు వెళ్లి, రక్షణాత్మక చర్యలు చేపట్టగలవు. ఫైర్ స్టేషన్లు లేనివి మొత్తం పద్దెనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, అక్కడ వాటిని మంజూరు చేయడానికి నిర్ణయించామని సభకు తెలియజేస్తున్నాను. అదే విధంగా అగ్నిప్రమాదాలకు ఆస్కారం ఉన్న మొత్తం పది ప్రాంతాలను గుర్తించడం జరిగింది. హైదరాబాద్‌లో పదకొండు, వరంగల్‌లో ఆరు ఫైర్ స్టేషన్లు నెలకొల్పడానికి ప్రతిపాదనలు ఉన్నాయి. ఇవి కాకుండా, కొత్తగా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు, యాదాద్రికి ఫైర్‌స్టేషన్ల ప్రతిపాదనలు ఉన్నాయి. అంతేకాకుండా 16 ఫైర్ ఔట్‌పోస్టులను ఫైర్ స్టేషన్లుగా మార్చడానికి ప్రతిపాదనలు ఉన్నాయి. కొత్తగా ఏర్పాటు చేయవలసి ఉన్న ఫైర్ స్టేషన్ల యొక్క ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. కొన్నికొన్ని నియోజక వర్గాలలో, కొన్ని ప్రాంతాలలో ఉన్న పరిస్థితులను బట్టి రెండు, అంతకంటే ఎక్కువ ఫైర్ స్టేషన్లు కావాలనే విజ్ఞప్తులు కూడా పరిశీలనలో ఉన్నాయి.

ప్రతి నియోజక వర్గానికి కనీసం ఒక ఫైర్ స్టేషన్ ఉండే విధంగా చర్యలు చేపడుతున్నది. ఇంతకుముందు చెప్పినట్లు ఫైర్ స్టేషన్లు లేని నియోజక వర్గాలు మొత్తం 18 ఉన్నాయి. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు, ట్రాఫిక్ రద్దీని తట్టుకుని, ప్రమాద స్థలానికి ఫైర్ ఇంజన్ చేరుకునే లోపల కొన్నికొన్ని సార్లు ఎక్కువ నష్టం సంభవిస్తున్నది. దీనిని కూడా అధిగమించడానికి Fire Motor Cycles Mr.Bullets పేరుతో హైదరాబాద్‌లో మొదటిసారిగా ప్రవేశపెట్టడం జరిగింది. ఇవి కొంత వరకు అగ్నిని అదుపుచేసి, కెమికల్ వాటర్‌ను కలిగి ఉండి, ఒక మోస్తరు అగ్నిని సులభంగా అదుపుచేయగలదు. అంతేకాకుండా వీరు ప్రమాద స్థలానికి ముందుగా చేరుకుని, తగిన జాగ్రత్తలు తీసుకోవడానికి, సూచనలు చేయడానికి కూడా అవకాశముంటుంది. అగ్ని ప్రమాదాల ద్వారా కలిగే నష్టాన్ని తగ్గించడానికి నియోజకవర్గాలలో ఇది ఒక సరికొత్త ప్రయోగం. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఇటువంటివి 16 ఉన్నాయి. మెదక్, కరీంనగర్, వరంగల్, నల్గొండలో ఒకటి చొప్పున ఉన్నాయి. అవసరమైతే వీటిని ఇతర నగరాలకు కూడా విస్తరిస్తాము.

ఈ శాఖలో సిబ్బంది కొరత కూడా ఉన్నది. 9 ఫైర్ స్టేషన్ ఆఫీసర్ల పోస్టులు, 421 ఫైర్‌మెన్ పోస్టులు, 80 Driver/ Operator పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికి స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు మరియు ఫైర్‌మెన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. Driver/Operator పోస్టుల భర్తీకి కూడా త్వరలో నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాము. ఫైర్ ఔట్‌పోస్టులకు మొత్తం 256 Home Guardsను మంజూరు చేయడం జరిగింది. ఇందులో 117 మందిని outsourcing విధానం క్రింద నియమించడానికి DG,Fire Servicesకు అనుమతి ఇవ్వడం జరిగింది. 136 మంది Home Guardsను కూడా కేటాయించమని D.G.(Police) ను ఆదేశించడం జరిగింది. ఇంకా చాలా వివరాలు ఉన్నాయి. గౌరవ సభ్యులు కోరితే, మీరు అనుమతిస్తే, చెబుతాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (స్థానిక సంస్థలు - నల్గొండ): అధ్యక్షా, మంత్రిగారు ప్రతి నియోజక వర్గానికి ఒక ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయడం గురించి ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు. అది చాలా మంచి నిర్ణయం. కాని ఇప్పుడున్న పరిస్థితుల్లో మండలానికి ఒకటి చొప్పున ఫైర్ స్టేషన్ ఉండవలసిన అవసరం ఉంది. ఇప్పుడు ప్రతి మండలంలోను మంచి ఖరీదైన ఇళ్లు కట్టుకుంటున్నారు. అలాగే అగ్నిప్రమాదాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయి. కాబట్టి ప్రతి మండల కేంద్రంలోను ఒకటి ఏర్పాటు చేసే విషయమై ప్రభుత్వం ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే గ్రామాలకంటే ప్రతి మండల కేంద్రం కూడా టౌన్‌లాగా డెవలప్ అవుతున్నది. పది, ఇరవై వేల జనాభా ఉన్న గ్రామ పంచాయతీగాని, మున్సిపాలిటీగాని ఫైర్ స్టేషన్ తప్పనిసరిగా కలిగి ఉండవలసిన పరిస్థితి ఉంది. ఉదాహరణకు భువనగిరి ప్రాంతంలో ప్రస్తుతం ఫైర్‌స్టేషన్ లేకపోవడం వలన, హైదరాబాద్ నుండి భువనగిరికి వెళ్లేలోపల తీవ్ర నష్టం జరిగిపోతున్నది. కాబట్టి ఇలాంటి పట్టణాలను కూడా దృష్టిలో పెట్టుకోవలసి ఉంది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, గత రెండు సంవత్సరాల కాలంలో, ప్రభుత్వం తీసుకున్న కొన్ని కఠిన నిర్ణయాల వల్ల అగ్నిమాపక శాఖలో కరప్షన్ అన్నది లేకుండా, పూర్తిగా తొలగిపోయినందుకు, ప్రభుత్వాన్ని, అధికారులను మరియు హోం మంత్రిగారిని మీ ద్వారా నేను అభినందిస్తున్నాను. అంతకుముందు ఉమ్మడి రాష్ట్రంలో, ఎలాంటి అనుమతులు పొందాలన్నా, ప్రతి చిన్న పనికి లంచాలు సమర్పించుకోవలసి వచ్చేది. ఇప్పుడు మనం అగ్నిమాపకశాఖలోని అధికారులను మనం అభినందించాలి. వారు ఇంకా మంచిగా పనిచేయాలని కోరుతూ, మండల హెడ్ క్వార్టర్‌లో కూడా ఒక ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

## ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం.1160(95)

సర్వశ్రీ కర్నె ప్రభాకర్, ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, క్రమబద్ధీకరిస్తున్నట్టి కాంట్రాక్టు ఉద్యోగుల శాఖవారీ వివరాలు ఏమిటి;

ఇ) కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడం వల్ల ఖజానాపై పడుతున్న భారం ఎంత ?

గౌరవ ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్ ) :- అ) అవునండీ.

ఆ & ఇ) HRMS Data ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 25589 మంది కాంట్రాక్టు సిబ్బంది పనిచేస్తున్నారు. 1994, తెలంగాణ ప్రభుత్వ సేవలకు నియామకాల క్రమబద్ధీకరణ, సిబ్బంది స్వరూపం, వేతన విధానం హేతుబద్ధీకరణ చట్టం (1994లోని 2వ చట్టం)లోని 10ఎ విభాగంలో నిర్దిష్టపరిచిన షరతులను నెరవేర్చిన వ్యక్తుల సేవలను క్రమబద్ధీకరించడం జరుగుతుంది. శాఖలవారీగా వాస్తవ సంఖ్య, ఖజానాపై పడే అదనపు ఆర్థిక భారం, క్రమబద్ధీకరణ కోసం అర్హులైన వ్యక్తులను గుర్తించే ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే తెలుస్తుంది.

శ్రీ కర్నె ప్రభాకర్: అధ్యక్షా, నిరుద్యోగులకు, ఉద్యోగులకు విశ్వాసం కలిగిస్తున్న ప్రభుత్వం మనది. ఇచ్చిన మాట తప్పదు అనే పేరు తెచ్చుకున్న ప్రభుత్వం మనది. అందులో ఎటువంటి అనుమానం లేదు కాని, ఎన్నికలకు ముందు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనే ఒక ప్రతిపాదన టిఆర్ఎస్ పార్టీ చేయడం జరిగింది. ఆ తరువాత అనేక సందర్భాలలో గౌరవ ముఖ్యమంత్రిగారు దీనిని గురించి ప్రస్తావిస్తూ ఉండడం సంతోషకరమైన విషయం. అయితే శాఖల వారీ వివరాల విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. ప్రాతిపదికగా ఏ సంవత్సరాన్ని తీసుకోవాలి అనే విషయంలో కూడా స్పష్టత రావలసి ఉంది. మేము ప్రజా జీవితంలో ఉన్నాము కాబట్టి, చాలామంది వచ్చి, మాతో మాట్లాడుతుంటారు. ఈ విషయంలో అందరిలోను కొంత కన్ఫ్యూజన్ ఉందని నాకు అర్థమయింది. మంత్రిగారు మాకు వ్రాత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో ఇంకా మేము సమాచారం సేకరిస్తున్నామని చెప్పారు. మీ ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే దయచేసి త్వరగా అవసరమైన సమాచారం తెప్పించుకుని, కాంట్రాక్టు ఉద్యోగులను త్వరగా రెగ్యులరైజ్ చేసినట్లయితే, ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకున్నారనే పేరు వచ్చే అవకాశముంటుంది కాబట్టి, వెంటనే ఈ ప్రక్రియ పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను.

**11.20 ఉ.** కస్తూరిబా పాఠశాలలు 360 ఉన్నాయి. దాదాపు 3,600 మంది CRT ఉద్యోగులు కస్తూర్బా పాఠశాలలో పని చేస్తున్నారు. ఇది సెంట్రల్ గవర్నమెంట్ పథకం అంటున్నారు. ఇది సెంట్రల్ గవర్నమెంట్ పరిధి లోకి వస్తుందా? రాదా? తెలపవలసినదిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్: అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 25,589 కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసేందుకు నిర్ణయం తీసుకున్న మన

ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు గారిని అభినందిస్తున్నాము. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర వర్గాల వారికి రోస్టర్ పద్ధతిని అమలు చేస్తు న్నారా? రెగ్యులరైజ్ చేయడానికి ఏ సంవత్సరంను ప్రతిపా దికగా తీసుకుంటున్నారు. ఎన్ని రోజులలో ఈ నిర్ణయాలను అమలు చేస్తారు? కస్తూర్బానే కాదు మోడల్‌స్కూల్స్‌లో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రతి మండలహెడ్ క్వార్టర్‌లో మోడల్ స్కూల్స్‌ను నెలకొల్పడం జరిగింది. వారు కూడా చాలా ఆందోళనకు గురి అవుతున్నారు. మేము చేసిన సేవలు అంతా వృధా అవుతాయా? అని వారు బాధప డటం జరిగింది. కస్తూర్బాలో మరియు మోడల్ పాఠశాలల్లో ఉన్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే అవకాశం ఏమైనా ఉందా? అని తమ ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యన్. రామచంద్రరావు (పట్టభద్రుల నియోజకవర్గం - మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్): కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంలో కొంత వివాదం ఉంది. వీరిని రెగ్యులరైజ్ చేయడం వలన బయట ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు తమకు అన్యాయం జరుగుతుందని అనుకుంటున్నారు. ఆ వివాదాలకు పోకుండా కాంట్రాక్ట్ ఉద్యోగాలలో మంజూరు చేసిన ఖాళీలను మాత్రమే రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను. మిగతా వారిని రెగ్యు లరైజ్ చేయడానికి వీలు లేదు. క్లాస్-1, క్లాస్-2, క్లాస్-3 కేటగిరి వారికి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయవచ్చు. టాప్ పోస్ట్‌లు2,3,4 గెజిటెడ్ ఖాళీలను రెగ్యులరైజ్ చేయవ ద్దని సుప్రీంకోర్టు ఉమాదేవి కేసులో తీర్పు ఇచ్చింది. దానిని అధిగమించే ప్రయత్నం ప్రభుత్వం ఏమైనా చేస్తుందా? అని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఆర్థికశాఖమంత్రి గారిని కోరేది ఏమిటంటే వెంటనే ఆర్థికశాఖ, న్యాయశాఖ, ఒక అధికారుల సంఘాన్ని ఏర్పాటుచేసి, మీరు చేసే రెగ్యులరైజ్ నియామకాలు ఎంతవరకు న్యాయం. UGC నిబంధనలు కేంద్రప్రభుత్వం, సభ్యులు వెలిబుచ్చిన అభిప్రా యాలు కూడా పరిగణనలోకి తీసుకొని నిర్ణయాలు తీసుకునే ముందు విశ్లేషణ చెయ్యాలి. క్లాస్-4 సభ్యులను అయితే రెగ్యులరైజ్ చేయాలని చాలా ఆశతో ఉన్నారు. క్యాటగిరి 1,2,3 వాటిని కూడా రెగ్యులరైజ్ చేసే అవకాశం ఉందా? టూరిజంలో అనేక మంది ఉద్యోగులు కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్నారు. నేను గౌరవ ఆర్థికమంత్రిగారికి లేఖ రాయడం జరిగింది. కాంట్రాక్ట్ ఉద్యోగులకు పిఆర్‌సి ఇచ్చే అవకాశం ఏమైనా ఉందా? ఎన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తారు. ఈ రక మైన వివరాలను ముందుగా తెలియజేస్తే బాగుంటుంది. ఇప్పటికే 57 రకాల ఉద్యోగాలకు ప్రకటన ఇవ్వడం జరిగింది. ఇంకా అవకాశాలు రావాలని విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. దీనిలో నిర్ణయాలు తీసుకునేటప్పుడు నిజమైన అర్హులు ఎంతమంది, UGC నిబంధనలు ఏం చెబుతున్నాయి అన్నింటిని పరిగణనలోకి తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం- మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్): అధ్యక్షా, మూడు విషయాలు చెప్పదలుచుకున్నాను. 1) కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ దీనికి సమాధానం అవునని చెబుతున్నారు. 2) క్రమబద్ధీకరిస్తున్నప్పుడు కాంట్రాక్ట్ ఉద్యోగుల శాఖల వారీ వివరాలు ఏమిటంటే 25,589 మంది ఉద్యోగులు ఉన్నారని అన్నారు. ఈ సంఖ్యను శాఖల వారీగా చెబుతున్నారా? గంపగుత్తగా చెబుతున్నారా? శాఖలవారీగా చెప్పండి అంటే వివరాలు ఇంకా రాలేదు అంటున్నారు శాఖలవారీగా అన్నప్పుడు స్పష్టంగా వివరాలను చెప్పాలని కోరుతున్నాను. రెండవది 10 (A)(1) క్రింద ఎంతమంది లోబడి ఉన్నారో వారు మాత్రం క్రమబద్ధీకరణ జరుగుతుంది అన్నారు అసలు 10 (A)(1) క్రింద ఎంతమంది నియామకం అయ్యారు? 10 (A)(1) క్రింద ఎంత మంది నియామకం అయ్యారో తెలిస్తే వారు క్రమబద్ధీకరణ అయ్యారా? లేదా తెలుస్తుంది. ఈ నెంబర్ తెలిస్తేనే రెగ్యులరైజ్ చెయ్యడానికి ఎంత మంది అర్హులు, ఎంత మంది అనర్హులు అనేది తెలుస్తుంది. మా మంత్రిగారు మొత్తం 25,589 అన్నారు, శాఖల వారీగా సంఖ్య రాలేదు అంటున్నారు. నెంబర్ ఉంది అంటే శాఖలవారీగా లెక్కలు ఉన్నట్టే కదా, కాబట్టి స్పష్టంగా వివరాలు తెలపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పూల రవీందర్ (ఉపాధ్యాయ నియోజకవర్గం–వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ): కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చెయ్యడానికి మంత్రిగారు ఒక మంచి నిర్ణయం తీసుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పాఠశాలల్లో స్వీపర్స్ ఆనాడు రూ.1,642లకు నియమించబడ్డారు. ఒక్కొక్కరు 20,25 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. నేను వీరిని తీసుకొని 4,5 సార్లు మంత్రిగారి దగ్గరకు వెళ్లి కలవడం జరిగింది. మంత్రిగారు కూడా ఆరోజు చాలా సానుకూలంగా ఉన్నారు. ఈ రెగ్యులరైజ్ చేసేదానిలో పాత స్వీపర్స్‌ను కూడా రెగ్యులరైజ్ చేస్తున్నారా, లేదాఅని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు(స్థానిక సంస్థలు – హైదరాబాద్): తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత చాలా మంది ఎంప్లాయ్‌మెంట్ పెరుగుతుందని ఆశతో ఉన్నారు. ఒకవైపు ఎంప్లాయ్‌మెంట్ గురించి మాట్లాడుతున్నాము, మరొకవైపు రిటైర్ అయిన అధికారులందరికి ఎక్స్‌టెన్షన్ ఇస్తున్నారు. ఒకసారి, రెండుసార్లు ఎక్స్‌టెన్షన్ ఇస్తే పర్వాలేదు. 3, 4 సార్లు ఎక్స్‌టెన్షన్ ఇవ్వడం ఏమిటి? మన దగ్గర మాత్రమే ఇలా జరుగుతోంది. 20, 30 మంది పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సేవలను ఇంకా తీసుకుంటున్నారు ఎందుకు? వేరే వాళ్లకు అవకాశం ఇవ్వవద్దా? దయచేసి మంత్రిగారిని కోరుతున్నాను. ఒక్కసారి ఇస్తే పర్వాలేదు, కానీ 3, 4, 5 సార్లు ఎక్స్‌టెన్షన్ ఇస్తుంటే కింద ఉన్న ఉద్యోగులు ఆవేదనతో బాధపడుతున్నారు. వాళ్లకి ప్రమోషన్స్ రాకుండా ఆగిపోయాయి. మీరు కాంట్రాక్ట్ పద్ధతిలో OSDగా తీసుకుంటే పర్వాలేదు. రెగ్యులర్ బేసిస్ మీద తీసుకుంటున్నారు. రెగ్యులర్ బేసిస్ మీద తీసుకుంటుంటే ఇతరులకు ఒక సంవత్సరంలో ప్రమోషన్ వచ్చేది 10 సంవత్సరాలైనా రావడం లేదు. దయచేసి ఈ సిస్టమ్‌ని మార్చాలని మంత్రిగారిని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ ఈటల రాజేందర్: రెండు రోజుల క్రితం ఈ ప్రశ్న రామచంద్రరావుగారు వేసి ఉన్నారు. ఈ రోజు మళ్లీ వారి ప్రశ్న విన్న తరువాత ఇది జటిలమైన సమస్య, పాముని కరవమంటే కప్పకు కోపం, కప్పను విడవమంటే పాముకు కోపం అన్నట్లు, పాత వాళ్లని రెగ్యులరైజ్ చేస్తే కొత్తవాళ్లకు ఉద్యోగాలు రావనే భావన ఆంధ్రలో కూడా ఉంది ఇది సత్యం. వీరిని ఎలా పడితే అలా రెగ్యులరైజ్ చేసే అధికారం మనకు లేదు. వారు చెప్పిన ఉమాదేవి కేసు ఇంకా అనేక ఉదాహరణలు ఉన్నాయి. తెలంగాణ ఉద్యమ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర సమితి ఆనాడు ఈ కాంట్రాక్ట్ వ్యవస్థకు చరమగీతం పాడాలని, ఈ శ్రమ దోపిడి ఉండకూడదనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్రం వస్తే మన గడ్డ మీద ఉద్యోగాలు మన బిడ్డలకే వస్తాయని కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్‌చెయ్యాలని అనుకున్నాం. ఆనాడు మాట ఇచ్చిన ప్రకారం ఈ

ప్రక్రియకు శ్రీకారం చుట్టాము. 20 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నవారు ఏరోజున్నా రెగ్యులరైజ్ చేయకపోతారా అనే ఆశతో ఉన్నవాళ్లకు చట్టానికి లోబడి, నియమనిబంధనలకు అనుగుణంగా వాళ్లు కోర్టులకు వెళ్లకుండా దాని యొక్క విధి, విధానాలను రూపకల్పన చేయడం జరిగింది.

1) ఖాళీలు ఎక్కడైతే ఉన్నాయో ఆ శాఖాలలో నియామకాలు ఏమయితే జరిగాయో వాళ్లని మాత్రమే తీసుకోవడం

2) 2014 జూన్ 2వ తారీఖువరకు వాళ్లు ఖచ్చితంగా సర్వీసులో ఉండాలి.

3) ప్రతి నెలా వాళ్లు జీతాలు తీసుకొని ఉండాలి.

4) వాళ్లు పార్ట్‌టైం అయ్యి ఉండకూడదు.

5) వాళ్లు ఖచ్చితంగా ఎక్కడున్నా unauthorized absence కాకుండా, లేదా disciplinary action క్రింద service నుండి తీసివేయబడకుండా ఉండాలి.

6) Rule of reservation క్రింద పెట్టుకున్నాము. రెగ్యులరైజ్ చేసేటప్పుడు rule of reservation అమలుచేసినప్పటికి కూడా రోస్టర్ పాయింట్స్ ఎక్కడైతే ఉన్నాయో, కొన్ని ఎస్సీ, ఎస్టీల కోసం రిజర్వ్ చేయబడిన పోస్టులు లేకపోతే వాళ్ల కోసం పోస్టులను క్రియేట్‌చేసి ఇవ్వాలని ఈ విధంగా 6 రకాల నిబంధలను రూపొందించడం జరిగింది.

ఇది జటిలమైన సమస్య కాబట్టి అభ్యర్థులు మళ్లీ, మళ్లీ కోర్టులకు వెళ్లకుండా ఉండేవిధంగా రూపొందించడం జరిగింది. సుధాకర్‌రెడ్డి గారు అన్నట్టు పోస్టులు ఉన్నాయా, లేవా అంటే ఖచ్చితంగా 1,07,000 ఉద్యోగాల విషయంలో ఇప్పటికే 58,589 ఉద్యోగాలకు మాకు సమాచారం వచ్చింది. 25,589 ఉద్యోగాల విషయంలో ప్రమాణికంగా మా దగ్గర సమాచారం ఉంది. చదవమంటే మొత్తం చదువుతాను. శాఖలవారీగానే కాకాండా మా దగ్గర హెచ్.ఓ.డి, జిల్లాలవారీగా కూడా నా దగ్గర సమాచారం ఉంది.

ఉన్నత విద్యా శాఖలో 7,434, ఆరోగ్య శాఖలో 6,166, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో 5,048, పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్‌మెంట్ శాఖలో 3,454, విద్యా శాఖలో 2,340, సోషల్‌వెల్ఫేర్‌లో 13,079 వివిధ శాఖలలో పోస్టులు ఉన్నాయి.

జిల్లాలవారీగా చూస్తే మహబూబ్ నగర్ 4,134 , రంగా రెడ్డి 1,243 , హైదరాబాద్ 3,193 , మెదక్ 2,391 ఈ ప్రకారంగా కూడా మనం చెప్పిన సమాచారం సరిపోతుంది.

అవుట్ సోర్సింగ్ విషయంలో వాళ్లని 3 కేటగిరిలుగా చేసి జీతభత్యాలు పెంచడం జరిగింది. శ్రమ దోపిడి నుండి మొట్టమొదటిసారిగా ఉద్యోగులను ఆదుకున్నది తెలంగాణ ప్రభుత్వం. మొదటి విభాగం క్రింద రూ.12,000, రెండవ విభాగం క్రింద రూ.15,000, మూడవ విభాగం క్రింద రూ. 17,500 పెంచి వాళ్లకు భరోసా కల్పించడమైంది. వీటి కోసం ప్రతి సంవత్సరం రూ. 310 కోట్లను కేటాయించడం జరిగింది. దాదాపు 50,000 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ఆదుకున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం.

పూల రవీందర్ గారు చెప్పినట్లు టెంట్లు వేసి ఉద్యమాలు చేసిననాడు సంఘీభావం ప్రకటించిన వారం మనం కాబట్టి కోర్టులనుండి ఆర్డర్ తెచ్చారు. చర్చలు జరుగుతున్నాయి. 25 సంవత్సరాలుగా రూ.1,600లతో ఉద్యోగం చేస్తే వాళ్లకు పింఛన్ సౌకర్యం గానీ, రిటైర్ అయిన తరువాత వెయ్యి రూపాయల సహాయం కూడా పొందే అవకాశం లేదు. ఇలాంటి వాళ్లందరూ 3,840 మంది ఉన్నారు. వీరి విషయంలో కూడా ఉద్యోగ సంఘాలతో మాట్లాడి ఏం చేస్తే వీళ్ల సమస్య తీరుతుందో వీటి గురించి ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను.

ఉన్నత విద్యా శాఖలో ఎయిడెడ్ కళాశాలల్లో అతి తక్కువ జీతానికి పనిచేస్తున్న ఉద్యోగులు ఉన్నారు. కొన్ని సొసైటీలు కూడా ఉన్నాయి. వీళ్లందరికి ఒక మార్గం కనుక్కొని అలాంటి కాలేజీలను కూడా అప్‌గ్రేడ్ చేసుకొని, సౌకర్యాలను పెంచుకొని వాటిని పూర్వ వైభవానికి తీసుకొని రావాలనే భావన ఉంది. ఈనాడు ఆంధ్ర విద్యాలయ, వివేకవర్ధిని, కేశవ్ మెమోరియల్ కాలేజీలు ఉన్నాయి. కార్పోరేటీకీకరణలో భాగంగా, ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా వీటన్నింటిని defunct చెయ్యడం జరిగింది. కాబట్టి వీటిని ఆదుకొని పూర్వ వైభవం తేవాలని మంత్రులందరి సహకారం ఉంది కాబట్టి దీనికి ఒక పరిష్కారం దొరుకుతుందని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: వివిధ శాఖలలో, వివిధ ఉద్యోగాలలో కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నారనే విషయం తెలిపారు. ఆ సమాచారాన్ని మాకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

2) హయ్యర్ ఎడ్యుకేషన్ మరియు స్కూల్ ఎడ్యుకేషన్‌లో చాలా మంది కాంట్రాక్ట్ ప్రాతిపదిక మీద పనిచేస్తున్నారు అని చెప్పారు. హయ్యర్ ఎడ్యుకేషన్‌లో 7,438 మరియు స్కూల్ ఎడ్యుకేషన్‌లో 2,349 మంది ఉన్నారని అన్నారు ఇది కాంట్రాక్ట్ ఉద్యోగులకు మాత్రమే. ఎవరినైతే రెగ్యులరైజ్ చేస్తారో దానిలో 10 (A)(1) క్రింద అన్నిరకాలుగా అర్హులు ఉంటారో వారిని శాఖల వారీగా వారు చెప్పిన 6 కండిషన్‌లలో నియామకాలు అయిన తరువాత వివరాలు తెలపవలసిందిగా కోరుతున్నాను. జూనియర్ లెక్చరర్లను రోస్టర్ సిస్టమ్ ప్రకారం నియమించ బడిన తరువాత వారు 10 సంవత్సరాలు పనిచేసిన తరువాత రెగ్యులర్ పోస్టులో లేనటువంటి దానిలో నియామకం చేసి consolidated క్రింద పనిచేస్తున్నారు. మరి వారి సంగతి ఏమిటి? జూనియర్ లెక్చరర్స్ రెగ్యులర్ పోస్టులో పనిచేస్తున్నారు. సీనియర్ లెక్చరర్స్ non sanctioned పోస్టులలో పని చేస్తున్నారు. దీని మీద

క్లారిటీ లేకపోవడం వల్ల చాలామంది కాంట్రాక్ట్ లెక్చరర్లు ఆందోళన చెందుతున్నారు. దానిపై సమాచారాన్ని మాకు తెలియజేస్తే సంతోషిస్తాం.

ఎయిడెడ్ సంస్థలలో కూడా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామన్నారు. ఇది చాలా పెద్ద నిర్ణయం.

11.40 ఉ. శాఖలవారీగా ఏ, ఏ పోస్టులలో ఎవరెవరిని రెగ్యులరైజ్ చేస్తున్నారో సమాచారమైతే ప్రభుత్వం దగ్గర ఉంటుంది. వారు చెప్పిన కండిషన్స్ ప్రకారం రోస్టర్ ప్రాతిపదికన, సెలెక్షన్ ప్రొసీజర్ ప్రకారం నియామకం అయిన వాళ్లున్నారు. పెద్దలు డెప్యూటీ సియం గారి శాఖలోనే ఉన్నారు. Junior Lecturers were appointed as per the Rules in the Roster System. అయినప్పటికీ కూడా, వాళ్ల పది సంవత్సరాలు పని చేసిన తర్వాత రెగ్యులర్ పోస్టులు లేనటువంటి దాంట్లో నియామకం చేయబడి కన్సాలిడేటెడ్ పే మీద పని చేస్తున్నారు. వాళ్ల సంగతేమిటి? కాబట్టి వాళ్ల గురించి మంత్రిగారు ఆలోచన చేయాలి. జూనియర్స్ రెగ్యులర్ పోస్టులలో పని చేస్తున్నారు, సీనియర్ నాన్–శాంక్షన్ పోస్టులలో పని చేస్తున్నారు. దాని మీద క్లారిటీ లేకపోవడం వల్ల కాంట్రాక్ట్ ప్రాతిపదిక మీద పని చేస్తున్న చాలా మంది లెక్చరర్స్ ఆందోళన చెందుతున్నారు. మీరు ఇంతకు ముందు చెప్పిన సమాచారం మాకిస్తే చాలా సంతోషిస్తాం. ఎయిడెడ్ సంస్థలలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేస్తామనే మాట మీరు చెప్పారు. ఇది చాలా పెద్ద పాలసీ డెసిషన్, మామూలు విషయం కాదు. పెద్ద పెద్ద కాలేజీలు, పాఠశాలలున్నాయని మీరే చెప్పారు. What is the policy of the Government?

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, ఇది చాలా జటిలమైన సమస్య అని నేను ఇంతకు ముందే చెప్పాను. ఎయిడెడ్ కాలేజీలలో చాలా కాలం నుంచి పని చేస్తున్న వాళ్లున్నారు. అతి తక్కువ జీతాలతో పని చేస్తున్న వాళ్లున్నారని చెప్పాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అన్‌ఎయిడెడ్ పోస్టులలో తక్కువ జీతాలతో పని చేస్తున్న వాళ్లను కూడా రెగ్యులరైజ్ చేస్తారా? వాళ్లను రెగ్యులర్ పోస్టులలోకి అబ్జార్బ్ చేస్తారా?

శ్రీ కడియం శ్రీహరి: సార్, సుధాకర్ రెడ్డిగారు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, నాయకుడిగా అనుభవం గడించారు. వారికి సర్వీసు రూల్స్ మీద పట్టుంది కాబట్టి కన్ఫ్యూజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. Sanctioned post కి against గా ఎవరైతే నియమనిబంధనలకి లోబడి, క్వాలిఫికేషన్స్, రోస్టర్ పాయింట్స్ ప్రకారం అపాయింట్ చేయబడ్డారో వాళ్ల సర్వీసెస్‌ను రెగ్యులరైజ్ చేస్తామని మంత్రిగారు చెప్పారు. అది క్లారిటీ. Once again, I am reiterating that the contract employees those who are working against the sanctioned posts and those who fulfil the norms of employment and those who fulfil the minimum requisite qualifications following the rule of reservation, their services will be regularised. That is the decision of the Cabinet. అన్‌ఎయిడెడ్ పోస్టులలో పని చేస్తున్న వాళ్లను కూడా రెగ్యులరైజ్ చేస్తారా? అని మీరొక ప్రశ్న అడిగారు. ఇది ఎక్కడైనా ఉందా? అన్‌ఎయిడెడ్ పోస్టులలో పని చేసే వాళ్ల సర్వీసులను రెగ్యులరైజ్ చేయరు.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: ఎయిడెడ్ పోస్టులలో పని చేసే వాళ్లు ఇంతవరకు ఎవ్వరూ లేరు. ఆ పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న ఉత్తర్వుల ప్రకారం as and when the aided post is vacant, that post stands ceased.

మిస్టర్ ఛైర్మన్: మంత్రిగారు చెప్పిన సమాధానంతో మీరు సంతృప్తి చెందకపోతే, వేరే రూపంలో రండి, అప్పుడు డిస్కస్ చేద్దాం.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): چیرمین صاحب! آپ بات کروہوئے، بہت بہت شکریہ۔ اب ہمارے ڈپٹی سی ایم صاحب اور فینانس منسٹر صاحب کے دل میں ہے کیا؟ کیونکہ agitation کے وقت میں Contract labour temporary کو، وہ سب ساتھ دئے، ان کو adjust کریں گے بول کر ہے۔ لیکن ڈپٹی سی ایم صاحب سینئر منسٹر ہیں، ان کو معلوم ہے کہ ہاؤز میں جو چاہے بولنے کا موقع نہیں دیا جاسکتا، کل Assurance Committee رہتی، اس لئے وہ بڑی ہوشیاری سے جواب دے رہے ہیں، لیکن ابھی بھی ہمارے سدھاکر ریڈی صاحب چھوڑنے کے لئے تیار نہیں ہیں۔ اردو اکاڈمی میں 186 temporary employees 10-12 سال سے کام کر رہے ہیں۔ وہ لوگ بھی آپ لوگوں کے regularization میں ہیں یا نہیں؟ تین مہینے سے ان کو تنخواہ نہیں مل رہی ہے، اور bifurcation کے واسطے بہت وقت ہو رہا ہے۔ سب محکموں کا bifurcation ہو گیا لیکن اردو اکاڈمی ابھی تک bifurcate نہیں ہوا، یہاں فینانس منسٹر صاحب ہیں، کیونکہ 186 employees ہیں، اور تین مہینے سے ان کو تنخواہ نہیں ہے، ان کو regularize کر رہے ہیں یا نہیں؟ اور اس کے ساتھ ساتھ آپ کی اسمبلی کے ملازمین بھی ہیں، 2007 میں کونسل میں appointments ہوئے، ان کا بھی ابھی تک regularization نہیں ہوا۔ Council employees کو بھی regularization میں لانا ہے، ان کے لئے بھی آپ کے ذریعہ گزارش کر رہا ہوں کہ آپ ان کا regularization کر دیجئے۔

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, అది ఉర్దూ డిపార్టుమెంటా, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటా, పంచాయతీరాజ్ డిపార్టుమెంటా అన్నది ఇష్యూ కాదు. ఇష్యూ ఈజ్... మెరిట్ ఉండి, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించబడి, రోస్టర్ పాయింట్స్ గమనంలోకి తీసుకోబడి, as per government norms రిక్రూట్ అయిన వాళ్లు ఎవరైతే ఉన్నారో, that too sanctioned postsలలో పని చేస్తున్నారో, వాళ్లను మాత్రమే రెగ్యులరైజ్ చేస్తామని చెప్పాం. అందులో కన్ఫ్యూజన్ ఏముంది? వాళ్లు లేవనెత్తినట్లుగా ఉర్దూ డిపార్టుమెంటు గానీ ఇతరేమీ లేవు.

చాలా జటిలమైన ఇష్యూస్ ఉన్నాయి. మేము ఆరోపించడం లేదు కానీ గతంలో కొన్ని కాలేజీలు శాంక్షన్ చేశారు, కానీ పోస్టులను శాంక్షన్ చేయలేదు. కానీ ఆ పోస్టులలో పని చేస్తున్న అనేక మంది లెక్చరర్స్ విషయంలో నేను చెప్పినటువంటివన్నీ పాటించబడ్డాయి. బాధ ఏమంటే వాళ్లకన్నా తర్వాత వచ్చి శాంక్షన్డ్ పోస్టులలో పని చేస్తున్న వాళ్లు రెగ్యులరైజ్ అవుతారు, వాళ్ల కంటె ముందు శాంక్షన్ కాని పోస్టులలో పని చేస్తున్న వాళ్లు రెగ్యులరైజ్ కారు. ఇంత జటిలమైన సమస్య మీద ఆషామాషీగా మాట్లాడి హౌస్‌లో కమిట్ చేయించుకొని చేసేది కాదు. దీని మీద ఉద్యోగ సంఘాల నాయకులతో మాట్లాడి, దానికి మానవత్వం జోడించుకొని, కొంత బ్రాడ్‌గా ఉండి, న్యాయం చేయాలనే సంకల్పం ప్రభుత్వానికి ఉంటే తప్ప చేయడం అంత ఈజీ కాదు. Hard and Fast రూల్‌గా ఒక స్ట్రెయిట్ లైన్ గీసే పద్ధతి ఉండదు. సుధాకర్ రెడ్డిగారి లాంటి అనుభవజ్ఞులతో మాట్లాడి చేయడం జరుగుతుంది, ఎలా అంటే అలా చేయడం కుదరదు. ఈ సిస్టానికి చరమగీతం పాడాలని, దీనికి ఒక పరిష్కారం చూపించాలనే ఒక గొప్ప సంకల్పం ప్రభుత్వానికి ఉంది. అందరూ దానికి మద్దతు ఇవ్వాలే తప్ప కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లు వ్యవహరించడం సమంజసం కాదు. మాట్లాడాలంటే ఏమైనా మాట్లాడవచ్చు, మాట్లాడడం ముఖ్యం కాదు. మాటలు కోటలు దాటుతాయి, కాళ్లు గడపలు దాటవు. ఈ ప్రభుత్వ సంకల్ప బలం, ఈ ప్రభుత్వ కాన్సెప్ట్ చాలా ముఖ్యం కాబట్టి ఆ కాన్సెప్ట్‌ని అప్రిషియేట్ చేసే ప్రయత్నం చేయండి. ఆ కాన్సెప్ట్ ఫుల్‌ఫిల్ అయి అత్యధిక మందికి ఈరోజు న్యాయం జరిగేలా మనందరమూ కలిసికట్టుగా చేద్దామని మనవి చేస్తున్నాను.

MR. CHAIRMAN: Remaining questions are deemed to have been answered.

## MISSION KAKATIYA

LCQ No.977 (87)

Sri M.S. Prabhakar Rao, MLC:- Will the Minister for Irrigation be pleased to state:

(a) The number of tanks taken up for renovation under Mission Kakatiya;

(b) Whether it is a fact that the ground water level has increased where the works were taken up, if so, the details;

(c) The total number of farmers benefited and the expenditure incurred under the Project so far?

MINISTER FOR IRRIGATION (SRI T. HARISH RAO):- (a) 8033 Tanks taken up for Renovation under Mission Kakatiya Phase-I.

(b) Yes, it is reported that ground water level has increased. The Ground water Department is conducting the detailed studies. Exact figures will be available after completion of studies.

(c) The total expenditure incurred so far is Rs. 928 Crores. The total ayacut benefited is about 6.48 lakhs Acres. The farmers under the Ayacut were benefited.

## SUPPLY OF WATER FOR IRRIGATING ONE LAKH ACRES

LCQ No.1135 (89)

Sri Mohammad Ali Shabbir, Sri M. Rangareddy, MLCs.:- Will the Minister for Irrigation be pleased to state:

(a) Whether it is a fact that it is proposed to irrigate one lakh acres in each Assembly Constituency in the State?

(b) If so, the details of Assembly Constituencies covered.

(c) The budgetary allocations made and the expenditure incurred during the last one and half year.

MINISTER FOR IRRIGATION (SRI T. HARISH RAO):- (a) Based on the feasibility, it is proposed to provide irrigation facilities for covering one lakh acres ayacut in each Assembly Constituency in the State.

(b) As of now, 61 Constituencies have irrigation facility of one lakh acres and above 43 Constituencies will have irrigation facility of one lakh acres after completion of ongoing and contemplated projects.

(c) The irrigation budget will be used for completion of all ongoing projects. The overall budget allocated in 2015-16 is Rs.8,500 crores and expenditure till 2/2016 is Rs.6711.62 Crores.

## II. ANNOUNCEMENT

MR. CHAIRMAN: I am to announce to the House that answers pertaining to 20 starred questions, 11 un-starred questions which were not included in the business till date are placed on the Table of the House and they shall form part of the proceedings of the House. ****

I am also to announce to the House that the Ministers concerned are directed to furnish the replies directly to the Members, as regards the remain Starred, Un-Starred and Short Notice Questions and Notices under Rule-70 (Calling Attention) and 311 which were admitted and communicated to the Departments, for which answers have not been furnished.

## III. సంతాప ప్రతిపాదనలు

1. ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ మాజీ సభ్యులు డా. యం.వి.రావు గారి మృతి పట్ల ఈసభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

2. ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ మాజీ సభ్యులు శ్రీ మహ్మద్ సుల్తాన్ అహ్మద్ గారి మృతి పట్ల ఈసభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

*** Printed as Vol.No. 3, Book No. 3-A.

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ మాజీ సభ్యులు డా. యం.వి.రావు గారి మృతి పట్ల ఈసభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. డాక్టర్ యం.వి. రావు గారు 1928, జూన్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపురంలో జన్మించారు. వీరు 1971-81 మధ్య ఆల్ ఇండియా వీట్ ఇంప్రూవ్‌మెంటు ప్రాజెక్టులో, 1981-86 మధ్య భారత వ్యవసాయ పరిశోధన మండలి డెప్యూటీ డైరెక్టర్ జనరల్‌గా, 1986-89 మధ్య ప్రధానమంత్రి నూనె గింజల మిషన్ డైరెక్టర్‌గా, 1989-90 మధ్య ప్రపంచబ్యాంకు ఎక్స్‌పర్ట్‌గా, 1991-97 మధ్య ఆచార్య యన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్‌లర్‌గా పని చేశారు.

ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి 2007లో వారిని గవర్నర్‌గారు నామినేట్‌చేశారు. 1999లో భారత ప్రభుత్వం డా.రావు గారిని పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. వారికి నార్మన్ బోర్లాగ్ అవార్డు కూడా దక్కింది. వీరు 88సంవత్సరాల వయసులో హైదరాబాదులో మరణించారు.

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ మాజీ సభ్యులు శ్రీ మహ్మద్ సుల్తాన్ అహ్మద్ గారి మృతి పట్ల ఈసభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ మహ్మద్ సుల్తాన్ అహ్మద్ గారు 1939, జూలై 29వ తేదీన ఆదిలాబాదు జిల్లా, చెన్నూరు గ్రామంలో జన్మించారు. ఆదిలాబాదు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా వారు పని చేశారు. వీరు 2007-09 మధ్య కాలంలో శాసన పరిషత్ సభ్యులుగా పని చేశారు. వీరు గొప్ప సంఘ సేవకులు. వీరు 83 సంవత్సరాల వయసులో 2015, నవంబర్ 24వ తేదీన మరణించారు.

వీరి ఆత్మలకి శాంతి చేకూరేందుకు గాను రెండు నిముషాల పాటు మౌనం పాటించవలసిందిగా సభను కోరుతున్నాను.

(The House then observed two minutes' silence in memory of the departed Souls.)

MR. CHAIRMAN: Item No.II - All the papers are deemed to have been laid on the Table:

**IV. PAPERS LAID ON THE TABLE**

A copy of the Annual Report of Andhra Pradesh Information Commission for the year 2013, as required under Section 25 (4) of the Right to Information Act, 1956.

**ANNOUNCEMENT**

I am to announce to the House that the Lunch has been arranged for the Hon'ble Members in the Dining Hall of Jubilee Hall. All the Hon'ble Members are requested to participate in the Lunch and the Press is also invited for the lunch.

MR. CHAIRMAN: Now, there is Tea-break of fifteen minutes.

(The House then adjourned for tea-break at 11.54 a.m.)

1.00 మ. (తేనీటి విరామానంతరం సభ తిరిగి గం.1.15ని.లకు ప్రారంభమయింది)

(గౌరవ డిప్యూటీ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు.)

**V. లఘు చర్చ**

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : విద్యా వ్యవస్థపై లఘు చర్చ కొనసాగించాల్సిందిగా సభ్యులను కోరుతున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI (ASSEMBLY CONSTITUENCY) : Thank you Deputy Chairman Sir for giving me an opportunity to participate in the discussion on education.

Sir, education being very important subject for any State or Country, there are certain things which are circulated to us through the note. Telangana, being a newly formed State, in terms of literacy rate, we stand at 32nd position. Apart from this, a lot needs to be done in the field of school education or whether it is higher education. Especially, in the school education, what I would like to know through you from Hon'ble Education Minister is, as to how much budget is being allocated for total education i.e. school or college education or higher education. Out of which, how much budget goes for the salaries alone and how much is spent for the development of infrastructure and other areas. This, apart from the new appointments which are to be taken-up by Telangana Government, is that budget includes the salaries of those who would be appointed.

1.20 మ. At the same time, what we are seeing when we visit various districts or within the Hyderabad limits, Government schools, at many places, especially lack infrastructure. Infrastructure in the sense the basic needs to run a school like drinking water or else the toilets which are required, specially the small children, they are studying in the schools and apart from that Sir, proper buildings.

Now, when we talk about schools, especially in urban areas, you find most of the schools running in rented buildings. So, again, here what I would like to know from the Hon'ble Minister is, how many schools are running in the Government buildings and how many are running in rented buildings? Whether those rented buildings have enough infrastructure facilities for the children to go there and study? Apart from this Sir, the colleges, especially the junior colleges, apart from the number of students studying in schools and the number of students goes to the college, what is the drop out rate between primary school to middle school to higher school?

Again from there, what is the drop out rate of students finishing SSC and not going to colleges' i.e. junior college education? What are the reasons? Because, what we find is, colleges, degree colleges, now the amount of intake, whether there are sufficient seats in the colleges after students finishing SSC? Are they able to have enough seats, enough number of junior colleges, especially in urban areas? This issue needs to be addressed. Because, as per my knowledge, especially after finishing off school, the number of colleges which are running in the urban areas, especially in Hyderabad, when we talk about in my constituency, Nampally College, wherein junior colleges are also there, degree college is also there and there are lot of issues related to infrastructure. So, in this area, how much the Government proposes to spend on developing infrastructure in all the Government

schools, Government Colleges and Degree Colleges. One example I would like to give Sir. In Tandoor, in 2010-11 academic year, a Urdu medium degree college was sanctioned, but the required staff was not sanctioned, especially teaching staff. Still there is no teaching staff. That college is still running on its own.

Students are privately getting the teaching and thus appearing for the exams by themselves. So, overall, how many colleges there like this, where the college was sanctioned and the posts were not sanctioned in the state? Apart from this Sir, there is one important thing regarding appointments of Urdu teachers and Urdu lecturers which is pending for quite a long time. This has to be done Sir, because of lack of staff in Urdu medium colleges and schools, the student community are facing a serious problem.

Apart from this, is there any provision where, we, as legislators, because I have experienced myself when I was giving funds for construction of an additional floor at Nampally College, what I experienced is I could not provide furniture out of my CDP Fund because that was not allowed I was told. So, I have to take special permission as such some exemption in this regard should be given in the relevant GO for providing furniture under CDF of Legislators. So, this kind of things can be taken care of by the legislators and try to promote educational standards among the students pursuing their studies in the Government educational institutions. We can't expect the college going children to sit on the floor and study. Small and small things can be done by putting collective effort where the education and the facilities can be improved.

Apart from this, the regularization of teachers, which we were talking about in the morning, there are a lot of places where contract teachers are appointed and their regularization has to be done. We were told that as per norms how it is going to be done. Whether that thing is also there or not? Apart from this, when we are talking about school education, in the city, there are big corporate schools which are running, I am told that the school going children in Telangana are about 31 lakhs go to private schools and 30 lakh goes to Government schools.

So, there is more children going to private schools than Government schools. So, here what is alarming is the regulation of fee because the corporate schools now, they are charging huge amount of fees and every year they are increasing at a very large percentage. So, this needs to be regulated the way the professional colleges are regulating the fee. There is a big demand. There is a JAC also. I also happened to attend that JAC when I was invited. What their demand is, parents association also taking up this cause and they are also working hard on this. Their demand is to regulate the fee. They want that a suitable legislation in this regard should come wherein this has to be done because in Telangana, especially in urban areas, the private schools are charging huge fees. Apart from that, another demand of the parents was that committee needs to be constituted.

Now, in RTI reply it seems it was said that there is no such Committee, which is constituted to monitor this regulation of fee. But, it was said that there is a Committee but in writing it was not given. So, I need clarity on this whether there is really a Committee which is looking after the hike in fees or there is nothing, no mechanism to check this. So, this clarity we need Sir.

اور پھر ہمارے پاس اردو میڈیم اسکولس اور کالجس حیدرآباد میں کافی ہیں۔ لیکن ہمارے پاس فلک نما، اور گولکنڈہ میں جو کالجس ہیں، یہاں پر جونئر کالجس کو upgrade کرنے کی ضرورت ہے۔ یہاں پر facilities کو اور بڑھانے کی ضرورت ہے۔ فلک نما میں جو کالج ہے اس کے اندر کافی چھوٹی سی جگہ ہے، وہاں پر ہم نے اپنے فنڈ سے ایک نیا بلاک بھی بنوایا ہے اور وہاں پر اسٹاف کی کمی ہے۔ وہاں پر additional staff چاہئے۔ تو آپ کو اس میں دیکھنا پڑے گا۔ اردو میڈیم کا ایسا ہے صاحب کہ It is a very neglected area for years together. I am not talking about just now when Telangana has been formed. For years together, it has been neglected. So at grassroot level if things are done properly, if the infrastructure in the schools is working in proper condition, then people will definitely go to Government schools. There is no reason. So, now when these Government schools not functioning properly with less infrastructure, the private schools are flourishing in the entire State. So, the

Government schools and the colleges have to really come up. I think that a big change is required. اور facilities کے بارے میں ہم نے کہا ہے صاحب، یہ چھوٹی چھوٹی چیزیں ہیں کئی جگہوں پر hostels ہیں جیسے Minority Hostels ہیں اب آپ 70 minority residential schools کھول رہے ہیں، بہت اچھی بات ہے، It is a very good sign, but when you are doing this Sir, kindly سروے کروائیے کہ کہاں پر ان کو کھول سکتے ہیں، کہاں پر population ہے اور اس میں لوگوں کو educate بھی کرنا پڑے گا کہ آپ کو residential schools سے کیا فائدہ ہونے والا ہے، وہاں پر رہ کر پڑھ جانے میں ان کے والدین کی پہلے کونسلنگ کرنی پڑے گی ورنہ لوگ نہیں آئیں گے۔ سرکاری اسکولس کا نام سنتے گئے تو لوگ at least urban areas میں تو یہ ہو گیا ہے کہ نہیں سرکاری اسکول میں تو پڑھانا ہی نہیں ہے۔ اس چیز کو آپ دور کرنے کے لئے کافی محنت کرنا ہے اور یہاں پر جو اسکولس اور کالجس ہیں، ان کو improve کرنے کے لئے آپ کو کافی بجٹ کی ضرورت پڑے گی تو آپ specifically infrastructure development کے لئے کتنا پیسہ allocate کر رہے ہیں، یہ میں آپ کے ذریعہ منسٹر صاحب سے جاننا چاہتا ہوں۔ اور آپ نے مجھے education پر بات کرنے کے لئے موقع دیا، میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

It is a very good sign. But, when you are doing this, kindly get the survey done.

శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి ( ఉపాధ్యాయ నియోజకవర్గం - మహబూబ్ నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) : అధ్యక్షా, విద్యా విధానంపై ఒక సంతోషకరమైన విషయం ఏమిటంటే, అధ్యాపకునిగా అనుభవం ఉన్నటువంటి వ్యక్తి, గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిగా సేవలందించిన వ్యక్తి ఇవాళ కూడా విద్యాశాఖ మంత్రిగా ఉండి, విద్యా వ్యవస్థకు కృషి చేస్తారని ఆశిస్తున్నాను. విద్య అనేది సమాజ అభివృద్ధికి అనుసంధానమైనది. ఈనాడు విద్యాపరంగా, ప్రతి విద్యార్థి సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా తీర్చిదిద్దబడినప్పుడే, సమాజం కూడా అభివృద్ధి చెందుతుంది. ఇలా ప్రతి విద్యార్థి ద్వారా వారి కుటుంబం బాగుపడడమే గాక, ఈ రాష్ట్రం, దేశం కూడా బాగుపడే అవకాశముంటుంది. కాబట్టి సమాజాభివృద్ధిపై విద్య యొక్క ప్రభావం ఉందనేది, వాస్తవమనే విషయాన్ని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఈనాడు కొంత బాధకరమైన విషయమేమంటే, పిల్లల enrolment మన ప్రభుత్వ పాఠశాలలో తగ్గడానికి కారణమేంటని, మనం ఒకసారి ఆలోచన చేయవల్సిన అవసరముంది. నిన్ననే గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు వివరణ ఇస్తూ, ఈ నాడు ప్రభుత్వ పాఠశాలలో enrolment తగ్గుతోంది, దానికి కారణమేంటిది, ఇవాళ రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం పిల్లవాడికి 5 సంవత్సరాలు వయసు వస్తే గాని విద్యనభ్యసించే తెలివి తేటలు రావు గనుక, 5 సంవత్సరాలు నిండిన తర్వాతనే మన ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ చేయాలనే నిబంధన ఉన్నది. ఈ నాడు awareness పెరిగింది.

ప్రభుత్వ పాఠశాలల మధ్య పోటీ జరుగుతున్న సందర్భంలో, అదే విద్యార్థికి ప్రైవేటు పాఠశాలలో 2 సంవత్సరాలు నిండగానే ప్లే స్కూల్ అంటున్నారు, 3 సంవత్సరాలు నిండగానే ఎల్‌కెజి, యుకెజి, ఫస్ట్ క్లాస్ అంటున్నారు. ఈ నాడు నేను కూడా చాలా మందిని సర్వే చేయడం జరిగింది. అప్పుడు కొంతమంది కూలీ పని చేసుకునే వ్యక్తులను అడిగినప్పుడు, "నేను కూలీకి పోయి వచ్చే వాణ్ణి, నా పిల్లగాడు నన్ను సంరక్షిస్తాడనే" ఉద్దేశ్యంతో, 2 సంవత్సరాలు నిండగానే ప్లే స్కూల్‌లో వేసి, ఆ విధంగా ఎల్‌కెజి, యుకెజిలో చేర్చి ఆ విధంగా అక్కడనే కొనసాగించే విధంగా చేయడం జరుగుతోంది. మనం ఈ రోజు ప్రభుత్వ వ్యవస్థలో, ఆ పూర్వ శిశు తరగతులను తొలగించుదామా లేకపోతే ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశ పెడదామా లేదా ప్రైవేటు పాఠశాలలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, ఈ నాటి సమాజంలో ఇంగ్లీషు మీడియం మీద ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ రోజు ఏ తండ్రైనా తన కొడుకు ఆంగ్ల మాధ్యమంలో చదివినట్లయితే గ్లోబలైజేషన్‌లో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆంగ్లవిద్యకు ప్రాధాన్యతనివ్వడం జరుగుతోంది. మన ప్రభుత్వ పాఠశాలలో కూడా ఆంగ్ల విద్యను ప్రవేశ పెట్టినట్లయితే, తప్పకుండా ఎన్‌రోల్‌మెంట్ పెరిగే అవకాశముంటుంది. గతంలో నేను పాఠశాలలను సందర్శించినప్పుడు, అక్కడ పేరెంట్స్‌తో గాని, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ తోటి మాట్లాడినప్పుడు, వాళ్లు సందేహాలను తెలియజేయడం జరిగింది. అయ్యా! "3 సంవత్సరాల వయసు ఉన్న మా పిల్లలను దూర ప్రాంతాలలో ఉండే ప్రైవేటు పాఠశాలలకు పంపాలని మాకు ఇష్టం లేదు, మా ఊరు ప్రభుత్వ పాఠశాలలోనే అవకాశమున్నట్లైతే join

చేయించడానికి మేము సుముఖంగానే ఉన్నామని" చెప్పడం జరిగింది. కాబట్టి తప్పనిసరిగా విద్యా విధానంలో మార్పు తీసుకొచ్చి, పూర్వశిశు తరగతులను గాని, ఆంగ్ల విద్యను గాని ప్రవేశపెట్టినట్లయితే, మన ప్రాథమిక వ్యవస్థ బలోపేతమయ్యే అవకాశముంటుంది.

ఈ రోజు మనం విజయవంతమైన ఉన్నత పాఠశాలల్లో ఆంగ్లవిద్యను ప్రవేశపెట్టాము. ప్రైవేటు పాఠశాలలో 5 వతరగతి వరకు చదివిన వారిని, మన ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతిలో ఆంగ్ల విద్య ఉండడం వల్ల వారి తల్లిదండ్రులు join చేయించిన సందర్భాలున్నాయి. ఇవ్వాళ రంగారెడ్డి జిల్లా చుట్టుప్రక్కల ఉన్న సెమి అర్బన్ ఏరియాలలో ఆంగ్ల విద్యలో join చేపిద్దామంటే, తరగతి గదిలో కూర్చోలేనంత అడ్మిషన్స్ వస్తున్నాయంటే, ఆ విద్యకు ఎంత ప్రాధాన్యత ఉందో, మనం ఒకసారి ఆలోచన చేస్తే బాగుంటుంది. ఆ విధంగా ప్రాథమిక స్థాయి నుంచి పూర్వ శిశు తరగతులను, ఆంగ్ల విద్యను ప్రవేశ పెట్టినట్లయితే, మన enrolement కూడా పెరుగుతుంది.

అదేవిధంగా, నిన్ననే మన ఉప ముఖ్యమంత్రిగారు, "Amalgamation of Schools" అని చెప్పడం జరిగింది. ఇది కూడా మంచి ఆలోచన అధ్యక్షా. ఎందుకంటే, విద్యా వ్యవస్థలో ప్రతి తరగతికి ఒక గది, ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా మన ప్రాథమిక విద్యా వ్యవస్థను పటిష్టపరచినట్లయితే బాగుంటుంది. కొన్ని ఉదాహరణలు కూడా ఇవ్వడం జరిగింది. ఒకే గ్రామ పంచాయితీ పరిధిలో నాలుగైదు పాఠశాలలున్నాయి, అందులో ఐదు తరగతులు, ఇద్దరు ఉపాధ్యాయులు ఉండడం వలన మనం నాణ్యతమైన విద్యను అందించలేక పోతున్నాము. కాబట్టి వాటిని amalgamation చేసి, ఒక మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దినట్లయితే, మన పాఠశాలలోని విద్యా వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు, ఇదే జూబ్లి హాల్లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసినప్పుడు, నేను ఒకటే చెప్పడం జరిగింది.

ఏ విద్యా విధానమైనా తప్పుడు విద్యా విధానం కాదు, ఈ విద్యా విధానం విఫలమవ్వడానికి కారణం, మన పాఠశాల యొక్క పరిస్థితులు గాని, మన పిల్లల యొక్క సామాజిక, ఆర్థిక స్థితిగతులు బాగా లేక పోవడం వలనే కొన్ని విద్యా విధానాలు విఫలమయ్యాయి. కాబట్టి మన పాఠశాలలో సిసిఇ విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టే ముందు, వాళ్ల యొక్క పరిస్థితిని తీర్చిదిద్దే విధంగా కృషి చేసినట్లయితే, తప్పకుండా విజయవంతమవుతుందని, ఆ రోజు సూచించడం జరిగింది. ఇవాళ సిసిఇ విద్యా విధానమనేది, విద్యార్థి స్వతహాగా ఆలోచన చేసే విధంగా ఉన్నది. కాని ఈ విద్యా విధానంలో కొంత వరకు క్యాటగిరీల వారీగా టీచర్లను నియామకం చేయక పోవడం, క్రాఫ్ట్, డ్రాయింగ్, మ్యూజిక్, హెల్త్ ఎడ్యుకేషన్, అలాగే వ్యాయామోపాధ్యాయులు అందుబాటులో లేకపోవడం, అలాగే చాలా ఉన్నత పాఠశాలలో పది సెక్షన్‌లకు తెలుగు, హిందీ బోధించే భాషా పండితుడు ఒక్కడే కావడం చూస్తున్నాం. కాబట్టి ఈ విద్యార్థుల యొక్క నిష్పత్తికనుగుణంగా, ఉపాధ్యాయుల పోస్టులను పెంచడం జరిగితే బాగుంటుందని నా అభిప్రాయం.

అదేవిధంగా ఈ రోజు హెల్త్ ఎడుక్యేషన్ చాలా ముఖ్యమైనది కాబట్టి, విద్యార్థుల సంఖ్య మేరకు వ్యాయామోపాధ్యాయులను, అలాగే భాషా పండితులను నియామకం చేసినట్లయితే, ఈ సిసిఇ విద్యా విధానాన్ని success చేసే అవకాశముంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. దీని గురించి మంత్రిగారు ఆలోచన చేస్తున్నారు. అలాగే కొన్ని పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉంటే ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగాను, విద్యార్థుల సంఖ్య తక్కువ ఉంటే ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా ఉంది. కాబట్టి ఒక సెక్షన్‌కు 25 నుండి 30 మంది విద్యార్థులున్నప్పుడే ఈ సిసిఇ విద్యా విధానంలో successfulగా విద్యాబోధన చేయగలుగుతారు. అదేవిధంగా ఈ నాడు సిసిఇ విద్యా విధానంలో ప్రాజెక్టు వర్క్‌కు కూడా చాలా ప్రాముఖ్యత ఉన్నది. ఈ ప్రాజెక్టు వర్క్‌కు సంబంధించి గతంలో మనకు కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఉండేది, అది ల్యాప్సయింది కనుక మళ్లీ దీనిని పునరుద్ధరించి, విద్యార్థి దశ నుండి ఆలోచన శక్తిని పెంపొందించే విధంగా చేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలియజేస్తున్నాను.

ఈ నాడు ఏ సర్వే వచ్చినా ఉపాధ్యాయుల నియామకం చేసే అవకాశముంటుంది. అదేవిధంగా వారానికొకరోజు వీడియో కాన్ఫరెన్సని, టెలి కాన్ఫరెన్సనే విధంగా కాకుండా academic year మధ్యలో ఈ నాడు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నటువంటి సందర్భాలున్నాయి. దయచేసి మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమిటంటే, ఏ వృత్తి పరమైన శిక్షణ కానివ్వండి, ఏ సర్వే కానివ్వండి ఏదైన వేసవి సెలవుల్లోనే నిర్వహించేటట్లు, అకాడమిక్ మొదలు చివరి వరకు ఉపాధ్యాయుడనేవాడు తరగతి గదికే పరిమితమయ్యే విధంగా విద్యావిధానాన్ని రూపొందించినట్లయితే, తప్పకుండా మన ప్రభుత్వ విద్యావ్యవస్థ మీద ప్రజలకు నమ్మకం ఏర్పడుతుంది. ఎందుకంటే మనం అక్షరాస్యతలో 32 స్థానంలో ఉండడం, అదేవిధంగా literacy percentage 66 శాతంలో ఉంది కాబట్టి తప్పకుండా నూతన విద్యా విధానాన్ని రూపొందించి బడి ఈడు కలిగిన పిల్లలందరు బడిలో ఉండే విధంగా, child labourను నిర్మూలించేటట్లు తగిన చర్యలు తీసుకోవడం వలన మన ప్రభుత్వం యొక్క విద్యావ్యవస్థ పటిష్టవయ్యే అవకాశవుంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఎడ్యుకేషన్ యాక్ట్‌లో 25 శాతం ఈ రోజు ప్రైవేటు పాఠశాలలో join చేయాలని అంటున్నారు. మన ప్రభుత్వ పాఠశాలలో అవకాశం లేనప్పుడు మాత్రమే ప్రైవేటు పాఠశాలలో అడ్మిషన్ చేసుకోవాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా దీనిమీద సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ విద్యా హక్కు చట్టంలో మార్పు తీసుకొచ్చే విధంగా మనం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ప్రైవేటు పాఠశాలలో 25 శాతం అడ్మిషన్ చేసుకొనే నిబంధనను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని మీకు తెలియజేస్తున్నాను.

1.40 మ. అధ్యక్షా, విద్యా వ్యవస్థ ఈ రోజు నిర్వీర్యమయి పోయింది. కాబట్టి దానిని పటిష్టపరచవలసిన అవసరం ఉంది. సరైన సూపర్‌వైజింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయవలసి ఉంది. MEOలు, Deputy EOలు, లెక్చరర్సు లేకపోవడం వలన విద్యావ్యవస్థ మీద ప్రభావం పడుతున్నది. అందుకే మీ ద్వారా గౌరవ ఉపముఖ్యమంత్రి మరియు ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమిటంటే గతంలో ఉన్న సుప్రీం కోర్టు కేసుకి సంబంధించి జడ్జిమెంటు కూడా రావడం జరిగింది కనుక, వెంటనే సర్వీస్ రూల్స్ ప్రతిపాదనలు కేంద్రానికి పంపి, వాటిని ఆమోదింపజేసినట్లయితే, ప్రస్తుతం ఉన్న in-charge వ్యవస్థ తొలగించి, MEOల నియామకం జరిగే విధంగా చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

ఒక ఉప విద్యాశాఖాధికారి పరిధిలో యాభై పాఠశాలలు ఉన్నట్లయితే సక్రమంగా వాటిని తనిఖీ చేయగలుగుతాడు. కాని ఈ నాడు అతనికి దాదాపు మూడు వందల పాఠశాలలు ఉన్నాయి. వెనకటి రోజుల్లో ఉప విద్యాశాఖాధికారి పాఠశాలకు తనిఖీకి వచ్చినప్పుడు, రెండు రోజులపాటు డీటెయిల్డ్‌గా మొత్తం పాఠశాల పనితీరుని పర్యవేక్షించి, ఉపాధ్యాయులకు సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగేది. ఆయన కూడా ఒక మోడల్ లెసన్ తీసుకుని పిల్లలకు బోధించి, ఆ విధంగా ఉపాధ్యాయులకు ప్రేరణ కలిగించేవాడు. కాని ఈ నాడు Dy.EOలు పాఠశాలను విజిట్ చేయడానికే తీరిక లేని స్థితిలో ఉన్నారు. కావున ప్రతి నియోజక వర్గానికి ఒక Dy.E.O. పోస్టును క్రియేట్ చేసినట్లయితే, ఆ నియోజక వర్గ పరిధిలో ఉండే 50,60 పాఠశాలలను క్షుణ్ణంగా తనిఖీ చేయడానికి వీలుంటుంది.

ఇక హయ్యర్ మరియు టెక్నికల్ ఎడ్యుకేషన్ గురించి చెప్పుకోవాలంటే ఈ రంగంలో కూడా మార్పు రావలసిన అవసరం ఎంతైనా ఉంది. ఒక రోజు నేను ఇబ్రహీంపట్నంలో ఉన్న ఓ ఇంజనీరింగ్ కాలేజీకి వెళితే, అక్కడి విద్యార్థులు రన్నింగ్ మరియు లాంగ్‌జంప్, హైజంప్ ప్రాక్టీసు చేయడం కనిపించి, నాకు డౌట్ వచ్చి వారిని అడిగాను ఏదన్నా Sports Day ఉందా అని. లేదు, మేము కానిస్టేబుల్ ఉద్యోగానికి ప్రాక్టీసు చేస్తున్నాము అని చెప్పారు.

అంటే పిల్లలు చదివే చదువుకు, చేసే ఉద్యోగానికి సంబంధం లేకుండా పోతున్నది. ఈ రోజు హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ఏ విద్యార్థికి ఎందులో స్కిల్ ఉన్నదో అదే అతను చదివే విధంగా ప్రోత్సహించాలి. మేము కూడా ఉపాధ్యాయ ప్రతినిధులమే. ఎక్కడికి వెళ్లినా మేము ఒకటే విషయం

చెబుతుంటాము. మనం మంచిగా బ్రతకాలంటే ముందు వ్యవస్థ బాగుండాలి. అప్పుడే మనం అనుకున్నది సాధించి, కోరికలు తీర్చుకోగలుగుతాము. హక్కుల గురించి ఏ విధంగా పోరాటం చేస్తామో, అదే విధంగా మన విధుల గురించి కూడా ఆరాటపడవలసి ఉంటుంది అని పిల్లలకు చెబుతుంటాము. ఏది ఏమైనా ప్రభుత్వ విద్యా వ్యవస్థ పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలి. ఇప్పటివరకు మీరు తీసుకుంటున్న చర్యలను స్వాగతిస్తూ, అందరికీ సమానమైన విద్యావకాశాలు కల్పించవలసిందిగా కోరుతున్నాను.

సామాజిక న్యాయం విద్యా వ్యవస్థనుండే ఆరంభం కావాలి. ఉన్న వాడికి ఒక విద్యా విధానం, లేని వాడికి ఒక విధానం ఉండకూడదు. అందరికీ సమానమైన విద్యావకాశాలు కల్పించే విధంగా విద్యా వ్యవస్థకి రూపకల్పన చేయాలి. అలాగే రెసిడెన్షియల్ స్కూల్స్‌ని పెంచవలసిన అవసరం ఉంది. ప్రస్తుతం ఉన్న మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలలు వంటి వాటినన్నిటినీ ఒక గొడుగు క్రిందకు తీసుకువచ్చి, అన్నిటి పర్యవేక్షణ ఒక శాఖలో ఉండే విధంగా చర్య తీసుకుంటే బాగుంటుందని మనవి చేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రరావు : అధ్యక్షా, ఈ రోజు చాలా ముఖ్యమైన అంశం పైన ఇక్కడ చర్చ జరుగుతున్నది. నిన్న ఈ సభలో గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ వాస్తవానికి విద్యా వ్యవస్థ తప్పుదారి పడుతున్నది అని వారు స్వయంగా ఒప్పుకోవడం జరిగింది. ప్రతిపక్షంగా విమర్శించే అవకాశం, అధికారం మాకు ఉన్నప్పటికీ కూడా, ప్రభుత్వంలో ఉన్నటువంటి మంత్రిగారే ఈ వ్యవస్థ భ్రష్టు పట్టింది, దీనిని మార్చవలసిన అవసరం ఉంది అని చెప్పినందుకు వారిని నేను అభినందిస్తున్నాను. నేను ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదువుతున్న సమయంలో విద్యార్థుల సభలో మాట్లాడుతూ ఈ విద్యా వ్యవస్థ మారాలి అని చెప్పాను. కాని విద్యా వ్యవస్థ మారలేదు కాని, విద్యా మంత్రులు మారుతున్నారు. ఆ నాడు 1980లో ఉన్నటువంటి వ్యవస్థనే ఇప్పటికీ కొనసాగుతున్నది. ఆ కాలంలో ప్రైవేట్ పార్టిసిపేషన్ తక్కువగా ఉండేది. కాని ఈ రోజు ప్రైవేటు వారి ఆధిపత్యం ఎక్కువగా నడుస్తున్న విషయం మనం గమనించవలసి ఉంది. మంత్రిగారు విద్యా రంగాన్ని ఐదు కేటగిరీలుగా విభజించారు.

స్కూల్ ఎడ్యుకేషన్, జూనియర్ కాలేజి, డిగ్రీ, టెక్నికల్ ఎడ్యుకేషన్ మరియు విశ్వ విద్యాలయాలు. స్కూల్ ఎడ్యుకేషన్‌ని పరిశీలించినట్లయితే, అకడమిక్ కేలండర్ ఏదైతే ఉందో, మార్చి 21 తరువాత పరీక్షలు ముగిసిన తరువాత , కొత్తగా అకడమిక్ కేలండర్ మొదలుపెట్టి, ఏప్రిల్‌లో ముగించే ఆలోచన ఉండేది. కాని తరువాత మళ్లీ పాత ఆలోచనతో జూన్ నుండి అకడమిక్ కేలండర్ మొదలుపెట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఏప్రిల్ 23 వరకు పాత అకడమిక్ సంవత్సరం ఉంటుంది. మరి మార్చిలో పరీక్షలు ముగిసిన తరువాత, ఈ మధ్యలో ఉండే ఒక నెల పాటు విద్యార్థులు వారు ఏ క్లాసులో ఉన్నారో, వారి పరిస్థితి ఏమిటి అనే విషయంలో స్పష్టత ఇవ్వవలసిన అవసరం ఉన్నది. అలాగే టెక్స్ట్ బుక్స్ సమయానికి అందించేటటువంటి ప్రయత్నాలు జరుగుతున్నాయా అనేది పర్యవేక్షించవలసిన అవసరం ఉంది. ప్రైవేట్ టెక్స్ట్ బుక్స్ మరియు వారు పెట్టే సిలబస్ పై ప్రభుత్వ నియంత్రణ ఉందా? అనే విషయాలు కూడా మనం ఆలోచించవలసిన అవసరం ఉన్నది.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పడిపోతూ ఉండడంగాని, లేదా drop outs గాని, it is a matter of concern. నేను కూడా ప్రభుత్వ పాఠశాల నుండి వచ్చినవాడినే. కాకపోతే కేంద్రీయ విద్యాలయం. డిగ్రీ, పి.జీ. కూడా ప్రభుత్వ కళాశాలలో చేసాను. ఎల్.ఎల్.బి. కూడా ప్రభుత్వ కళాశాలలోనే చేసాను. ఈ రోజు ప్రైవేట్ కళాశాలలకు డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పటికి కూడా, ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్రీయ విద్యాలయాలకు కూడా అదే స్థాయిలో డిమాండ్ ఉండడం గమనార్హం. చాలా మంది ఎం.పి.ల దగ్గరకు కేంద్రీయ విద్యాలయాల్లో సీట్ల కొరకు రికమండేషన్స్ కొరకు వెళుతుంటారు. సెంట్రల్ గవర్నమెంటులో ఉన్న స్కూల్స్‌కు అంత డిమాండు ఉన్నప్పుడు, స్టేట్ గవర్నమెంటులో ఆ పరిస్థితి ఎందుకు లేదు? రాష్ట్ర ప్రభుత్వం తలుచుకుంటే ఆ పని చేయగలుగుతుందని నాకు నమ్మకం ఉంది. ప్రభుత్వానికి కమిట్‌మెంటు ఉంది కాబట్టి, కేంద్రీయ విద్యాలయాల

మాదిరిగా, ఇక్కడ కూడా ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను రప్పించే ప్రయత్నం చేయవలసి ఉంది. నేడు గ్రామాల్లో కూడా పిల్లలను కార్పొరేట్ స్కూల్స్‌కు పంపించే మనస్తత్వం పెరిగిందంటే, అది చాలా ప్రమాదకరమైనటువంటి పరిణామం.

పిల్లలను ఇంగ్లీషు మీడియంలో చదివించాలనే ఆలోచనతో, స్థోమత లేకపోయినా, పోటీ తత్వంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లలో చదివిస్తున్నారు. ఒక రైతుగాని, కూలిపని చేసే వ్యక్తి గాని, అప్పులు చేసైనా, తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు పంపుతున్నారు. కాబట్టి అటువంటి పరిస్థితి రాకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టాలి. నాలుగైదు గ్రామాలకు ఒక స్కూల్ పెట్టి, NGOs సహకారం తీసుకుని, వారి ద్వారా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేసి, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే ప్రయత్నం చేయాలి.

ప్రభుత్వ పాఠశాలల్లో మంచి క్వాలిఫైడ్ టీచర్లు ఉంటారు. ప్రైవేటు స్కూల్స్‌లో మూడు, నాలుగు వేల జీతాలకు పనిచేసే టీచర్లు ఉంటారు. గవర్నమెంటు స్కూల్స్‌లో క్వాలిఫైడ్ టీచర్లు, ట్రైన్డ్ టీచర్లు ఉన్నప్పటికీ, విద్యార్థుల సంఖ్య ఎందుకు తక్కువగా ఉంటున్నది? అలాగని మనం ప్రైవేటు స్కూల్స్‌కి వ్యతిరేకం కాదు. కాని వారు వసూలు చేసే అధిక ఫీజులను మేము తప్పకుండా వ్యతిరేకిస్తాము. లక్ష రూపాయల పైన ఫీజులు వసూలు చేసే కాలేజీలు చాలా ఉన్నాయి. ఎయిర్ కండిషన్డ్ క్లాసు రూములు, డైనింగ్ హాల్స్, ఏసి బస్సుల వంటి సౌకర్యాలు పిల్లలకు వారు ఏర్పాటు చేస్తున్నారు. అయితే అందరూ ఈ భారాన్ని మోయలేరు. వారు ఇటువంటి దోపిడీకి గురి కాకుండా ఒక చట్టాన్ని తీసుకురావలసిన అవసరం ఉంది.

నాకు తెలిసిన సమాచారం ప్రకారం పదిహేను పాఠశాలలకు స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ నోటీసులు ఇవ్వడం జరిగింది. వారి దగ్గర నుండి ఏమైనా రిప్లై వచ్చిందా? ఆ పాఠశాలల యాజమాన్యంపై ఏదన్నా చర్య తీసుకుంటారా? అనే విషయం గురించి కూడా మంత్రిగారు చెబుతారని ఆశిస్తున్నాను. అదే విధంగా MEOs , DEOs నియామకం జరగవలసిన అవసరం ఉన్నది. నిన్ననే ఆర్థికశాఖ మంత్రిగారు త్వరలోనే ఈ ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుందని చెప్పారు.

అదే విధంగా తెలుగు పండిట్స్‌కు, హిందీ పండిట్స్‌కు ప్రమోషన్ అవకాశాలు తక్కువగా ఉన్నాయి. వారికి న్యాయం చేయవలసిన అవసరం ఉంది. గ్రామాలలో పాఠశాల దూరంగా ఉన్నట్లయితే, వారికి ఆర్టీసి బస్సుల ద్వారా రవాణా సౌకర్యం కల్పించాలి. ఈ రోజు గ్రామీణ్ సడక్ యోజన్ ద్వారా రోడ్లన్నీ బాగుపడ్డాయి. కాబట్టి వారి స్కూల్ వేళలకు అనుగుణంగా తండాలు, hamletsకు బస్సులు నడుపవలసిన అవసరం ఉంది. అలాగే ప్రభుత్వం ఈ రోజు కొత్తగా 75 జూనియర్ కాలేజీలు మంజూరు చేసింది గాని, వాటికి పోస్టులు శాంక్షన్ చేయలేదు. అదే విధంగా 62 కాలేజీలకు స్వంత భవనాలు లేవు. They are all running in private buildings. ఈ రోజు ప్రభుత్వం అనేక వేల కోట్ల రూపాయలు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి flagship programmes క్రింద ఖర్చు పెడుతున్నది. దానిని మేము స్వాగతిస్తూ, అదే విధంగా విద్యపైన కూడా అదే శ్రద్ధతో, ఎక్కువ నిధులు కేటాయించవలసి ఉంది.

అలాగే Intermediate education is very crucial. ఎందుకంటే ఆ చదువు పూర్తయిన తరువాతనే విద్యార్థి భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. మార్చి, ఏప్రిల్ నెలల్లో మనం టి.వి.ల ముందు కూర్చుంటే, ప్రైవేటు కాలేజీలు ర్యాంకులు ప్రకటనలు గుప్పిస్తుంటాయి. నేను కాలేజీల పేర్లు చెప్పను. గ్రామాల్లో రైతులను కూడా వారు ఆకర్షిస్తున్నారు.

ఇటువంటి ప్రకటనలను నిషేధించాలి. వాళ్లు ప్రజలను mislead చేస్తున్నారు. మంచి తెలివితేటలుగల విద్యార్థులను ప్రలోభ పెట్టి, తమ కాలేజీల్లో చేర్చుకుంటున్నారు. Commmercial complexesలో వాళ్లు కాలేజీలు నడుపుతున్నారు. పిల్లలకు ఆటస్థలాలు ఉండవు. వారిని ఎంసెట్ ర్యాంకుల కొరకు ఒత్తిడి చేసి, మానసికంగా వారిని పాడుచేస్తున్నారు. బలహీనపరుస్తున్నారు. చివరికి కొందరు విద్యార్థులు ఆ టార్చర్‌ను భరించలేక, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, because of depression.

ఈ రోజు జూనియర్ కళాశాలల్లో నాలుగు వందలకు పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని వెంటనే భర్తీ చేయవలసి ఉంది. మొన్న నన్ను మల్కాజిగిరి డిగ్రీ కాలేజీకి గెస్ట్‌గా పిలిస్తే వెళ్లాను. అక్కడ ఒక డిగ్రీ కాలేజీ ఉన్నట్లు ఆ ప్రాంత ప్రజలకే తెలియని పరిస్థితి ఉంది. ఈ రోజు ప్రతి తండ్రి తన పిల్లలను ఇంజనీరింగో, ఫార్మసీనో, మెడిసినో చదివించాలనుకుంటున్నాడు కాని, బి.ఏ., బి.కాం. చదివించాలని ఎవరూ అనుకోవడం లేదు. ఈ రోజు A.V College, V.V College లాంటి పెద్దపెద్ద కాలేజీలు మూతపడే పరిస్థితి వచ్చింది. ఎందుకంటే B.A., B.Com., B.Sc., వంటి traditional coursesకి విద్యార్థులను పంపడం లేదు. కాబట్టి ఈ విషయంలో కూడా మనం పేరెంట్స్‌కి కౌన్సిలింగ్ చేయవలసిన అవసరం ఉంది. డిగ్రీ చదువును మనం ప్రోత్సహించే ప్రయత్నం చేయాలి.

ఈ సందర్భంలో ఒక చిన్న ఉదాహరణ చెప్పదలచుకున్నాను. ఒక తండ్రి తన పిల్లవాడిని చేర్పించదలచుకున్న ఒక ఇంజనీరింగ్ కాలేజీ భవనం ముందు నిలబడి, ఆ ప్రాంతాన్ని పరికించి చూస్తున్నాడు. ఇంతలో వాచ్‌మేన్ వచ్చి, ఏం సార్, ఏం చూస్తున్నారని అడిగాడు. మా అబ్బాయిని ఈ కాలేజీలో అడ్మిట్ చేయాలనుకుంటున్నాను. ఇక్కడ చదువు ఏ విధంగా ఉందని అడిగాడు. ఇది బ్రహ్మాండమైన కాలేజి సార్, మంచి కాలేజి, మంచి రూంలు, గొప్ప ఫ్యాకల్టీ సార్ అని చెప్పాడు. ఆ తండ్రి నీకెట్లా తెలుసయ్యా అని అడిగితే, వాచ్‌మేన్ చెప్పాడు నేను ఇదే కాలేజి స్టూడెంటుని సార్ అని.

ఈ రోజు నిరుద్యోగుల పరిస్థితి ఎలా ఉందంటే, కానిస్టేబుల్ పోస్టుకి ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ దరఖాస్తు చేసుకుంటున్నారు. చిన్నచిన్న గుమాస్తా ఉద్యోగాలకు కూడా వారు పోటీపడుతున్నారు. ఇంజనీరింగ్ కళాశాలలను నియంత్రించవలసిన అవసరం ఎంతైనా ఉంది. నేను అనేక ఇంజనీరింగ్ మరియు లా కాలేజీలకు ఇన్‌స్పెక్షన్‌కి వెళ్లాను.

2.00 మ. మన హైదరాబాద్‌లో ఉన్న ఉస్మానియా విశ్వ విద్యాలయానికి 2017 సంవత్సరానికి 100 సంవత్సరాలు పూర్తి కాబోతున్నాయి. దాని విషయంలో సెంటినరీ సెలబ్రేషన్స్ కొరకు నిధులు విడుదల గురించి మన మంత్రిగారు ఆలోచించాలి. మనం అందరం ఆ యూనివర్సిటీలో చదువుకున్నాం. ఇప్పుడు 11 యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్స్ లేరు. ఈ రోజు వైస్ ఛాన్స్ లర్స్ లేకుండా వేరే ఆఫీసర్స్‌తో నడుపుతున్నారు. ఇది ఎంత వరకు న్యాయం. ఒకసారి ముఖ్యమంత్రిగారు వచ్చి పింగళి జగన్‌మోహన్‌రెడ్డి కాలాన్ని గుర్తు చేశారు. నేను కూడా ఇదే యూనివర్సిటిలో చదువుకున్నాను, మా నాన్నగారు కూడా అక్కడే పనిచేశారు కాబట్టి నాకు అక్కడ వ్యవస్థ గురించి తెలుసు అన్నారు.

గతంలో హాషీమ్‌అలీగారు I.F.S., వైస్ ఛాన్సలర్‌గా వచ్చి నప్పుడు ఒక నాన్ అకడమిక్ వైస్‌ఛాన్సలర్‌ని ఒప్పుకోమని విద్యార్థి సంఘాలవారు అన్నారు. కానీ అప్పుడు ఉన్న ప్రభుత్వం వారిని బలవంతంగా వీ.సీ. పదవిలోకి తీసుకున్నారు. నాన్ అకడమిక్ ఆఫీసర్ వస్తే అకడమిక్ వాతావరణాన్ని వారు అర్థం చేసుకోగలుగుతారా? Administration ఒక్కటే కాదు, they should also try to understand the psychology of the students and the staff. తెలంగాణ యూనివ ర్సిటీలో సి.వి.రామన్‌గారి కమిటీ పెట్టారు. అక్కడ జరిగిన అవకతవకలు, కమిటీ రిపోర్ట్ ఈ రోజు మన ప్రభుత్వం ముందు ఉంది. చర్య తీసుకోవలసిన అవసరం ఉందని ముఖ్యమంత్రి గారు చెప్పారు. వైస్‌ఛాన్సలర్‌ల ఉద్యోగానికి కాంట్రాక్ట్ ఉద్యోగం గురించి చెప్పారు. 50% మంది ఫ్యాకల్టీ మెంబర్స్ ఉన్నారు. అన్ని ఆలోచించి వైస్‌ఛాన్సలర్‌లను నియమించాలి. వెంటనే ఫ్యాకల్టీని నియమించాలి. బ్లాక్ గ్రాంట్ ఏదైతే ఉందో గత సంవ త్సరంలో ఉన్న దానినే ఈ సంవత్సరం గ్రాంటుగా పెంచారు. ప్రతిసారి బ్లాక్ గ్రాంట్ పెరుగుతూ ఉంటుంది. న్యాక్ Accreditation పోయింది అది పోతే మనకు సెంట్రల్ ఫండ్స్ రావు, యూ.జీ.సీ. ఫండ్స్ రావు. అనేక రకాలైనటువంటి దయ నీయమైన పరిస్థితులలో విద్యావ్యవస్థ ఉంది కాబట్టి ఈ విద్యా వ్యవస్థను బాగుచేసే ప్రయత్నం చేస్తే ప్రతిపక్షాలుగా మేము సంతోషిస్తామని మనవి చేస్తున్నాను. Therefore, I request that considering the present deteriorating standards in the educational sector in the State of Telangana, the Government should declare

educational emergency and thereby brining in more radical reforms into the field so as to further make education more strong and standardized one.

మరొక ముఖ్యమైన విషయం ఎక్కడ చూసినా ప్రైవేట్ కోచింగ్ సెంటర్స్ ఉన్నాయి. వీరు వేలు, లక్షలు, కోట్ల రూపాయాలు సంపాదిస్తున్నారు. ఈ కోచింగ్ సెంటర్స్‌ను షెడ్లలో కూడా పెడుతున్నారు. వేలమంది విద్యార్థులు చేరి కేవలం ఉద్యోగాల కోసం చదువుతున్నారు. దీని మీద ఒక నియంత్రణ ఉండాలి అంటే ప్రభుత్వం ఒక చట్టం తీసుకురావాలి. ప్రైవేటు కాలేజీలలాగా ప్రైవేటు యూనివర్సిటీలు కూడా రావచ్చు, కాని ప్రైవేటు యూనివర్సిటీలలో మామూలు విద్యార్థులు చదువలేరు. సామాన్యుడు చదవాలంటే స్టేట్ యూనివర్సిటీలో చదవాలి. స్టేట్ యూనివర్సిటీలో చదవాలంటే అతడికి మంచి బోధన ఉండాలి. ఇప్పటికే ఆలస్యం అయ్యింది ఏ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోవాలన్నా మంచి భవిష్యత్ కొరకు పిల్లలకు బంగారు బాట వెయ్యాలని, మరియు ప్రైవేటు యాజమాన్యంపై కంట్రోలు ఉండాలని విద్యార్థుల కోసం మీరు ఏం చేసినా మా పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: భోజన విరామం కొరకు సభను 30 నిమిషాలు వాయిదా వేయడమైంది.

(భోజన విరామం కొరకు సభను 30 నిమిషాలు వాయిదా వేయడమైంది.)

2.20 మ. (After lunch break, the House reassembled at 2.35p.m. with Dy.Chairman in the Chair)

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్: అందరికీ నమస్కారం. ఇప్పుడు రాష్ట్రంలో విద్యా విధానంపై చర్చ కొనసాగుతుంది. సతీష్ కుమార్ గారు మాట్లాడుతారు.

శ్రీ పురాణం సతీష్ కుమార్: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ఆనాడు తెలంగాణ ఉద్యమ ప్రస్థానం కొనసాగుతున్నప్పుడు ఉద్యమ నాయకుడిగా ప్రస్తుత ముఖ్యమంత్రి గౌరవనీయులు, పెద్దలు కెసిఆర్ గారు ఒక మాట చెబుతుండేవారు. ఆరోజున్న తెలంగాణ ప్రాంతమే నేడు రాష్ట్రంగా రూపుదిద్దుకొంది. తెలంగాణ ప్రాంత సకల దరిద్రాలకు కారణం – ఈ ప్రాంతంలో విద్య లేకపోవడమే అని వారు ఆనాడు చెప్పడం జరిగింది. సరే, అందరినీ ఏకం చేసి, తెలంగాణ ప్రజల సహకారంతో, తెలంగాణ రాష్ట్ర సమితి కెసిఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం తీసుకరావడం జరిగింది. వచ్చినటువంటి తెలంగాణ రాష్ట్రంలో ఏదైతే కెసిఆర్ గారు కలలు కన్నారో, ఈ ప్రాంత సకల సమస్యలకు విద్యే ప్రధాన పరిష్కారమని ఏదైతే ఆలోచన చేశారో, దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి అయిన తర్వాత, తెలంగాణ ప్రజలు టిఆర్‌యస్‌కి పట్టం కట్టిన తర్వాత, ఈ 2016-17 బడ్జెటులో ప్లాన్ క్రింద రూ.1694కోట్లు, మరియు నాన్‌ప్లాన్ క్రింద రూ.9044కోట్లు, వెరసి రూ.10733కోట్లు విద్య కోసం వెచ్చించాలని ప్రతిపాదించడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు. విద్య కోసం పెట్టింది ఖర్చు కాదు, విద్య కోసం పెట్టిన దాన్ని ఒక పెట్టుబడిగా భావిస్తూ, ఆ పెట్టుబడి పెట్టి రేపు విద్యాధికులైన విద్యార్థులను ఈ రాష్ట్రాభివృద్ధి కోసం, ఈ రాష్ట్రాన్ని ఉన్నత స్థానానికి తీసుకుపోవడంలో ఆ విద్యార్థులు దోహదపడతారనే ఏకైక లక్ష్యంతో దాన్ని ఖర్చు పద్దు క్రింద కాకుండా పెట్టుబడి క్రింద పెట్టిన వాళ్లు కెసిఆర్ గారు, ఈటల రాజేందర్‌గారు, ఈసభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కడియం శ్రీహరి గారిని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. దీంట్లో భాగంగానే యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీ, ఇబిసి పిల్లలకు పుస్తకాల కోసం, బట్టల కోసం, ఇతరత్రా సదుపాయాల కోసం ఖర్చు చేయడం జరుగుతుంది. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యని మంచిగా అభ్యసించి, రేపు బంగారు తెలంగాణ నిర్మాణంలో వారి భాగస్వామ్యం ఉంటుందనే లక్ష్యంతో ఎవరూ కోరకపోయినా, ఎన్నికల ప్రణాళికలో పెట్టకపోయినా సన్నబియ్యం ఇచ్చి విద్యార్థులను ఆదుకుంటున్న ప్రభుత్వం ఇది.

2.40 మ. అధ్యక్షా, దురదృష్టం ఏమిటంటే, గతం నుండి ఈరోజు వరకు కూడా పాలకులు, ప్రభుత్వాలు ఎన్ని కోట్లు ఖర్చు చేసినా ప్రభుత్వ విద్యలో అనుకున్న ఫలితాలు

రావడం లేదు. అందుకే ఎవరు నొచ్చుకున్నా, ఎవరు బాధపడ్డా ఒక విషయాన్ని మాత్రం స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కార్పొరేటు విద్యా సంస్థలు విచ్చలవిడిగా, కోకొల్లలుగా పుట్టుకొచ్చినటువంటి సందర్భంలో ప్రకటనల పేరుమీద, ఇతరత్రా ఆకర్షణీయమైనటువంటి విధానాలని అవలంబించడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు విద్యా సంస్థలు, కార్పొరేటు విద్యా సంస్థలపైన మొగ్గు చూపుతున్న సందర్భంలో, మన ప్రభుత్వ పాఠశాలల, జిల్లా పరిషత్ పాఠశాలల, మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయులందరు కూడా వారికి దీటుగా పోటీతత్వాన్ని అలవర్చుకోవాల్సిన అవసరముందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఎందుకంటే, గౌరవనీయులు శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు, అదేవిధంగా విద్యా వంతుడైనటువంటి ఉప ముఖ్యమంత్రి గారైన శ్రీ కడియం శ్రీహరి గారు ఒక ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వ విద్యా రంగాన్ని పటిష్టం చేసేందుకు కంకణం కట్టుకున్న సందర్భంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కూడా సహకరించాల్సిన అవసరం ఉంది. నిన్న గౌరవ సభ్యులు శ్రీ కర్నె ప్రభాకర్ గారు చెబితే చాలా బాధ అనిపించింది. అమ్మాయిని కార్పొరేట్ విద్యా సంస్థలో చదివించాలని ఆమె కూలీ, నాలీ డబ్బులు సరిపోకపోకపోతే హైందవ సంప్రదాయంలో అత్యంత గౌరవ ప్రదమైనటువంటి మంగళ సూత్రాన్ని కూడా అమ్మేందుకు సిద్ధమయ్యారంటే, ఆ కార్పొరేటు విద్యా సంస్థలపైన ఈరోజు ఉన్నటువంటి పేరెంట్స్‌కి ఏవిధమైనటువంటి ఆకర్షణ ఉన్నది, ఏవిధమైనటువంటి నమ్మకం ఉంది. ఆ నమ్మకాన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో కూడా తేవాల్సిన బాధ్యత మనపైన, మన ప్రభుత్వంపైన ఉన్నదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈరోజు ఒక ఉపాధ్యాయులే కాదు. గత కాలం లోపల పాలకుల నిర్లక్ష్యం. ఎందుకంటే, సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యా సంస్థలన్నీ కూడా ఆంధ్ర ప్రాంతానికి చెందినటువంటి విద్యా సంస్థలు. ఆంధ్ర పాలకులు ఈ రాష్ట్రాన్ని ఏలిన సందర్భంలో ఆంధ్రా ప్రాంత విద్యా సంస్థల అధిపతుల ఆర్థిక ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వ విద్యా రంగాన్ని మంటగలిపినటువంటి ప్రభుత్వాలు ఆ ప్రభుత్వాలు.

ఈ ప్రభుత్వ విద్యా రంగాన్ని నాశనం చేస్తేనే ప్రైవేటు విద్యా సంస్థలు లేస్తయని చెప్పి, ఒక దురుద్దేశంతోటి ఈ ప్రాంతంలో ఉన్నటువంటి వనరులను కొల్లగొట్టడంలో భాగంగా, ఇక్కడున్నటువంటి తల్లిదండ్రుల డబ్బులను గుంజుకోవడంలో భాగంగా ప్రైవేటు విద్యా సంస్థల్ని ఇక్కడ ఎంకరేజ్ చేసి ప్రభుత్వ విద్యా సంస్థల్ని నాశనం చేసిన ఘనత గత పాలకులకు దక్కుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎక్కడికక్కడ వారి, వారి గ్రామాల్లో ఉన్నటువంటి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలి. కరపత్రాల ద్వారా కానివ్వండి, వారి ఆటిట్యూడ్‌ల ద్వారా కానివ్వండి, వారు అవలంభిస్తున్నటువంటి విద్యా విధానంపై కానివ్వండి వారు చిత్తశుద్ధితో పని చేసి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల వైపు మరల్చేందుకు కృషిచేయాలి. దానికి ప్రభుత్వం కూడా తోడ్పాటు అందించాల్సిందిగా మనవి చేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలలపైన విద్యార్థులకు నమ్మకం కలగాలి. విద్యార్థుల తల్లితండ్రులకు నమ్మకం కలిగించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులపై ఉందని మనవి చేస్తున్నాను.

ఎందుకంటే, ఈ సందర్భంగా ఒకటి గమనించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా సెలెక్ట్ కానివారే ప్రైవేటు విద్యా సంస్థల్లో చేరుతారు గానీ, ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన తరువాత ఎవ్వరు కూడా ప్రైవేటు విద్యా సంస్థల్లో పని చేయడానికి ముందుకు రారు. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా సెలెక్ట్ కావాలంటే, వారు డిఈడి గానీ బీఈడి గానీ చేయాలి. డిఎస్‌సి, టెట్, ఇంటర్వ్యూలు అటెండ్ కావాలి. ఈ విధమైనటువంటి వడపోతల తరువాతనే ఆ వ్యక్తి ఒక ఉపాధ్యాయునిగా ఒక ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు రంగం తయారవుతుంది. కాబట్టి, అతడు ఎంతో మేధస్సు కలిగి ఉంటేనే, ఒక మేధావిగా రూపాంతరం చెందితేనే ఆ వ్యక్తి ఈరోజు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయునిగా

రూపాంతరం చెందగలుగుతాడు. ప్రైవేటు పాఠశాలల్లో ఇంటర్ మీడియెట్, డిగ్రీ చదివినటువంటి నిరుద్యోగ యువకులు మాత్రమే పని చేస్తున్నటువంటి కార్పొరేటు సంస్థలకు విద్యార్థుల తల్లిదండ్రులు ఎందుకు ఆకర్షితులు అవుతున్నారో ఒకసారి మనం ఆలోచించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

విద్యార్థులని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేటువంటి ప్రక్రియ ఉపాధ్యాయులనుండే మొదలు కావాలని తెలియజేస్తున్నాను. మన పిల్లల్ని, ఉపాధ్యాయుల పిల్లల్ని ప్రైవేటు కార్పొరేటు పాఠశాలల్లో చేర్పించి మిగతా వారిని మా పాఠశాలల్లో చేర్పించమంటే విద్యార్థుల తల్లిదండ్రులు నమ్మరు. మనపై మనకు నమ్మకం కలగాలి. ఎందుకంటే, నేనొక ఉపాధ్యాయుని కొడుకుగా ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల్లో చదివిన వ్యక్తిగా తెలియజేస్తున్నాను. ఆరోజు ప్రభుత్వ పాఠశాలల్లో గానీ, కళాశాలలో గానీ సీటు వచ్చిందంటే, గొప్పగా చెప్పుకునే వారు. ప్రభుత్వ కళాశాలల్లో సీటు రాకపోతే నామోషిగా ఫీల్ అయ్యే వారు. కానీ, ఈరోజు ప్రభుత్వ పాఠశాలలో గానీ, కళాశాలలో గానీ చదివేందుకు విద్యార్థుల కొరత ఉంది.

మొన్నీమధ్య నన్ను, గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిగారిని దిల్‌సుకునగర్ పబ్లిక్ పాఠశాల వారు Valedictory functionకి చీఫ్ గెస్ట్‌గా పిలిచినప్పుడు చూస్తే చాలా బ్రహ్మాండంగా వేలమంది సమక్షంలో School Day function చేయడం జరిగింది. అదేవిధంగా మేము ప్రభుత్వ పాఠశాలలకు కూడా School Day functionsకి వెళుతాము. కానీ, అక్కడ వందల సంఖ్యలో కూడా విద్యార్థులు హాజరు కానటువంటి సందర్భం ఉంటుంది. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా మూవాడు గ్రామంలో 166 మంది విద్యార్థులుంటే, 11 పాఠశాలలున్నాయి. ఖానాపూర్ నియోజకవర్గంలోని షట్‌పల్లిలో 10 పాఠశాలలుంటే, 126 మంది విద్యార్థులున్నారు. అధ్యక్షా, అసలు ఈ పరిస్థితి ఎందుకు వస్తుంది. ఈ ప్రైవేటు విద్యా సంస్థల్లో, ప్రభుత్వ విద్యా సంస్థల్లో వ్యత్యాసం ఎందుకు వస్తుందో ఒకసారి బేరీజు చేసుకోవాల్సిన అవసరముందని కోరుతున్నాను.

ఆదిలాబాద్ జిల్లా అంతా కూడా ఏజెన్సీ ప్రాంతానికి చెందినటువంటి ప్రాంతం. ఏజెన్సీ ప్రాంతంలో ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా ఏజెన్సీ ప్రాంతంలో విద్యావ్యవస్థ అంతా కూడా చాలా కుంటుపడిపోయింది. నిన్న ఉప ముఖ్యమంత్రి గారు కోట్ చేసినటువంటి రెండు గ్రామాలు కూడా ఏజెన్సీ ప్రాంతాలకు చెందినవే. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి పాఠశాలల్లో ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయులను నియమించడం వల్ల అక్కడ విద్యార్థులకు గానీ, విద్యావ్యవస్థకు గానీ కొంత ఇబ్బంది వస్తుంది. ఆ విషయాన్ని లేఖ ద్వారా ప్రభుత్వానికి అందజేస్తున్నాను(సభలో లేఖను చూపించడం జరిగింది). ఎవరి హక్కుల కొరకు వారు పోరాడితే తప్పు లేదు. హక్కుల కోసం పోరాడుతున్న తరుణంలో ఇతరుల హక్కులను గానీ, ప్రయోజనాలను గానీ కాలరాసే విధానం మంచిది కాదు. విద్యార్థులకు నష్టం చేస్తే, భావితరాలు క్షమించవని కూడా మనవి చేస్తున్నాను.

చాలా బాగా పనిచేసేటువంటి ఉపాధ్యాయులు కూడా ఉన్నారు. గౌరవ సభ్యులు శ్రీ కర్నె ప్రభాకర్ గారు చెప్పినట్లు కస్తూర్బా పాఠశాలల్లో పని చేస్తున్నటువంటి CRTలు ఫెస్టివల్ డ్యూటీలని, హాలిడేస్ డ్యూటీలని వారి పండుగలని ఇంట్లో వారి పిల్లలతో జరుపుకోకుండా హాస్టల్‌లలో, విద్యాలయాల్లో ఉన్నటువంటి విద్యార్థులతో జరుపుకున్నటువంటి సందర్భం అని తెలియజేస్తున్నాను. వారు గ్రామాలల్లో తిరుగుతూ చాలా మంది పిల్లల్ని మోటివేషన్ చేస్తారు, డ్రాప్ అవుట్స్‌ని గుర్తించి వారి పాఠశాలల్లో జాయిన్ చేసుకుంటారు. దాదాపు 360 కస్తూర్బా పాఠశాలలు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో బ్రహ్మాండంగా నడుస్తున్నాయి. మోడల్ పాఠశాలలు కూడా బాగా నడుస్తున్నాయి. అందుకే ఈ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు కేజీ టు పిజి విషయంలో కృతనిశ్చయంతో ఆలోచన చేస్తున్నారు. అది కూడా ప్రవేశపెట్టి ఈ తెలంగాణ రాష్ట్రంలో ఎవ్వరు కూడా ప్రైవేటు విద్యా సంస్థలకు ఆకర్షితులు కాకుండా, ప్రైవేటు విద్యాసంస్థల జోలికి పోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ.

శ్రీ కె. దామోదర్ రెడ్డి (స్థానికసంస్థలు - మహబూబ్‌నగర్): అధ్యక్షా, మొదటిసారి మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పెద్దలు గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు విద్యాశాఖ మంత్రి అవడం హర్షించదగిన విషయం. ఎందుకంటే, వారు విద్యారంగంలో ప్రావీణ్యత, అవగాహన కలిగినటువంటి వ్యక్తి. అలాంటి మంచివ్యక్తిని విద్యా రంగానికి తీసుకున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి గారు పార్టీ మ్యానిఫెస్టోలో కేజి టు పిజి ప్రవేశ పెడతామని తెలియజేయడం జరిగింది. అది రాబోయే అకాడమిక్‌లో మొదలు చేస్తే బాగుంటుంది. వాస్తవంగా 12మంది లోకల్‌బాడీ ఎమ్మెల్సీలుగా ఎన్నికవడం జరిగింది. విద్యారంగంలో లోకల్ బాడీస్‌ని పూర్తిగా దూరం చేసినటువంటి పరిస్థితి ఉంది. గ్రామీణ ప్రాంతంలో ఉండేటువంటి సర్పంచ్‌లు గానీ, మండల పరిషత్ ఛైర్మన్‌లు గానీ, జిల్లా పరిషత్ ఛైర్మన్‌లు గానీ ఎక్కడా కూడా involvement లేనటువంటి పరిస్థితి. ఎందుకంటే, నేను సర్పంచ్‌గా, మండల పరిషత్ సభ్యుడిగా, జిల్లా పరిషత్ సభ్యుడిగా చేయడం జరిగింది. ఒకప్పుడు మండల పరిషత్ సభ్యులు గానీ, జిల్లా పరిషత్ సభ్యులు గానీ విద్యా రంగానికి ఛైర్మన్‌లుగా ఉండేవారు. ఉపాధ్యాయుల సెలెక్షన్ కూడా జిల్లా పరిషత్ చేసేటువంటి పరిస్థితి ఉండేది. కానీ ఈరోజు జిల్లా పరిషత్‌ల వారు జిల్లా పరిషత్ పాఠశాలల భవనాలు మరమ్మత్తులు చేసేది తప్ప, వేరే దాంట్లో involvement లేనటువంటి పరిస్థితి ఉంది.

నేను ఈ ప్రభుత్వం, ఆ ప్రభుత్వం అని చెప్పడం లేదు. కానీ, రోజు రోజుకి లోకల్ బాడీలని దూరం చేసేటువంటి పరిస్థితి ఉంది. గ్రామ స్థాయిలో సర్పంచ్‌లను involvement చేస్తేనే వాస్తవంగా ఆ గ్రామాలలో ఉన్నటువంటి పాఠశాలలు కొంత కంట్రోల్‌లో ఉండేటువంటి పరిస్థితి ఉంది. ఏ పాఠశాలలోనైనా ఉపాధ్యాయులను గానీ, హెడ్ మాస్టర్లను గానీ ఏదైనా విషయం గురించి ప్రస్తావిస్తే మీరెందయ్యా అనేటటువంటి పరిస్థితి ఉంది. శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు మరియు శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి గారు మా జిల్లానుండి ఎన్నికయినటువంటి పరిస్థితుల్లో జిల్లా పరిషత్తులో కలిసినప్పుడు వారితో ఈ విషయాలు చర్చించేది. మీ హక్కులు అడగండి, పిల్లలకి మంచి బోధన చెప్పండి ఆవిధంగా ఉపాధ్యాయుల మీద ఆజమాయిషీ పెట్టండని రిక్వెస్టు చేయడం జరిగింది. కానీ, లోకల్ బాడీలను గ్రామ స్థాయిలో గానీ, మండల స్థాయిలో గానీ, జిల్లా స్థాయిలో గానీ involvement చేయాల్సిన పరిస్థితి ఉంది.

అదేవిధంగా మేమంతా అ, ఆ ల నుండి డిగ్రీ వరకు కూడా ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే చదివాము. ఆ రోజుల్లో ఇంగ్లీష్ అంతగా లేనటువంటి పరిస్థితి. కానీ ఇప్పుడు ఎక్కడికి వెళ్లినా ఇంగ్లీష్ బాగా వస్తేనే మీకు జాబ్ ఇస్తామనే పరిస్థితి ఉంది. కాబట్టి గ్రామ స్థాయి నుండి ఇంగ్లీష్‌ని పటిష్టంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. సాధారణంగా గ్రామ స్థాయిల్లో 10వ తరగతి పూర్తి చేసి, పట్టణాలకి వచ్చి ఇంటర్‌మీడియేట్‌లో జాయిన్ అయినప్పుడు పిల్లలు హాస్టళ్లలో ఉంటారు. ఎందుకంటే, గ్రామ స్థాయిల్లో చదివేటటువంటి పిల్లలంతా కూడా హాస్టళ్ల మీదే ఆధారపడేటటువంటి వారే. ఆ వయస్సు అంత మంచిది కాదు. ఆ వయస్సులో పిల్లలు కంట్రోల్‌గా ఉంటేనే మంచిగా క్రమశిక్షణగా బ్రతుకుతారు. ఆ వయస్సులో ఒక నోట్ బుక్ తీసుకొని ఒకపూట కళాశాలకు వెళ్లి మిగతాదంతా డుమ్మా కొట్టేటువంటి పరిస్థితి. అటువంటి పరిస్థితుల్లో అక్కడుండేటటువంటి వార్డెన్స్ ఆ పిల్లల మీద కొంత ఆజమాయిషీ చేస్తేనే పిల్లలు బాగుంటారు. ఇంకా వీలైతే వార్డెన్స్‌కి తప్పనిసరిగా హాస్టళ్లో రూము ఇచ్చి వారిని అక్కడనే ఉంచి, వారు అక్కడనే భోజనం చేసే విధంగా చేస్తే బాగుంటుంది. ఎందుకంటే, ఈరోజుల్లో వంట మనిషినే వార్డెన్‌గా ట్రీట్ చేస్తున్న పరిస్థితి ఉంది. అలాగే ప్రతి రెండు మాసాలకు ఒకసారి పేరెంట్స్ కమిటీ సమావేశం ఏర్పాటు చేస్తే తల్లిదండ్రులకి కూడా మా పిల్ల వాడు బాగా చదువుతున్నాడనే నమ్మకం వస్తుంది. ఉపాధ్యాయులే గానీ, వార్డెన్‌లే గానీ పిల్లల్ని కంట్రోల్ చేస్తే వారు కంట్రోల్ అయ్యేటువంటి పరిస్థితులలో లేరు. ఎవరైనా ఉపాధ్యాయులు గానీ, వార్డెన్‌లు గానీ, లెక్చరర్స్ గానీ పిల్లల్ని మందలిస్తే, పిల్లలు

ఏదైనా అగాయిత్యం చేసుకుంటే వారిమీదకే పోతుంది. అట్లా కాకుండా తల్లితండ్రులను కూడా involve చేస్తే బాగుంటుందనేది నాయొక్క అభిప్రాయం.

రాజీవ్ విద్యా మిషన్ క్రింద కొన్ని భవనాల నిర్మాణానికి అనుమతులు వస్తున్నాయి. వాటి విషయంలో లోకల్ బాడీస్‌ని involve చేయకుండా సంబంధిత ఎం.ఈ.ఓ.లు, హెడ్ మాస్టర్స్ చెప్పిన చోటనే వాటిని నిర్మాణం చేస్తున్నారు. దానివల్ల ఉన్నదగ్గరే విపరీతమైన అకామిడేషన్ ఉంటుంది. లేని దగ్గరేమో అసలు అకామిడేషన్, మౌలిక వసతులు లేకుండా పోతున్నాయి. వాటి నిర్మాణానికై కొన్ని కోట్లల్లో నిధులు విడుదల అవుతున్నాయి. అందుకని వాటిలో కూడా లోకల్ బాడీస్‌ని involve చేయాలి.

ప్రస్తుత కాలంలో చాలా పాఠశాలలు భవనాల్లోనే వెలుస్తున్నాయి. వాటికి గ్రౌండు ఉండదు, ఏమీ ఉండదు. ప్రభుత్వ నార్మ్స్ ప్రకారం అన్నీ ఉంటేనే వాటికి అనుమతులివ్వాలి. గ్రామాలల్లో ప్రైవేటు పాఠశాలలు ఏర్పాటవడంతో అక్కడున్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అవుతున్నాయి. ఇవన్నీ కూడా కంట్రోల్ చేసుకోకపోతే ప్రభుత్వ పాఠశాలలు ఇబ్బంది పడే పరిస్థితి తప్పదు. ఎందుకంటే ప్రభుత్వ పాఠశాలలకి మంచి, మంచి ఉపాధ్యాయులు వస్తున్నారు. కానీ, ప్రభుత్వ పాఠశాలల మీద నియంత్రణ లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది.

అదేవిధంగా సీనియర్ హెడ్ మాస్టర్స్‌ని ఇన్‌ఛార్జ్ ఎం.ఈ.ఓ.లుగా ఇస్తున్నారు. అటువంటి ఎం.ఈ.ఓ.లకి ఆయా మండలల్లో ఉండేటువంటి ఇతరత్రా పాఠశాలలని చూసుకోవడమే సరిపోతుంది గానీ, తన పాఠశాలని కంట్రోల్ చేసేటువంటి పరిస్థితి ఉండదు. ఏ ఉపాధ్యాయుడు ఎప్పుడు వస్తున్నాడు, ఏ ఉపాధ్యాయుడు ఎప్పుడు పోతున్నాడు, ఏ ఉపాధ్యాయుడు క్లాసు చెబుతున్నాడు అనే విషయాన్ని తెలుసుకునే పరిస్థితి లేదు. హెడ్‌మాస్టర్లని ఒకసారి ఎం.ఈ.ఓ.లుగా నిర్ణయిస్తే, హెడ్‌మాస్టర్లుగా ఉంచగూడదనేది నా భావన. ఉదాహరణకు ఏదైనా విశ్వవిద్యాలయంలో ఎవరైనా వైస్ ఛాన్స్‌లర్ పదవీ విరమణ చేస్తే, తన స్థానంలో మళ్లీ ఎవరిని తీసుకుంటారనేది తాను పదవీ విరమణ చేసే 15 రోజుల ముందే కొత్త విసి ఎవరనేది నిర్ణయించడం జరుగుతుంది. తదనుగుణంగా ఎం.ఈ.ఓ.లను కూడా ముందే నిర్ణయించుకుంటే బాగుంటుంది. ఇటువంటి చిన్న, చిన్న సూచనలతో కొన్ని విషయాలను సరిదిద్దుకుంటే, ప్రభుత్వ పాఠశాలలు బాగుపడతాయి. ఈరోజు ఎన్నో వేల కోట్లు మన విద్యావ్యవస్థ మీద ఖర్చు చేస్తున్నాము గనుక వాటిని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేసుకుంటే బాగుంటుంది. ఎందుకంటే, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు విద్యా శాఖ నుండి వచ్చారు. వారికి విద్యావ్యవస్థపై ఒక అవగాహన ఉంది. అదేవిధంగా విద్యావ్యవస్థలో కొన్ని యుూనియన్స్ ఉన్నాయి. మనం ఎన్ని చేసినా అక్కడున్నటువంటి ఇబ్బందులు వారికి ఎక్కువగా తెలుస్తాయి. కాబట్టి వారికి ఉన్నటువంటి ఆలోచనలు కూడా మనం తీసుకుంటే బాగుంటుంది. ముఖ్యంగా నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ఛైర్మన్ గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

**3.00 ము.** డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం-వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) : అధ్యక్షా, ముఖ్యంగా ఇవాళ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రభుత్వం అనేక విషయాల్లో వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ, పరిపాలన సాగిస్తున్నది. విద్యా వ్యవస్థ గురించి ఇంకా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. తెలంగాణ ప్రజలు విద్యా వ్యవస్థలో అనేక మార్పులు రావాలని కోరుకుంటున్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో మనం కెజి టు పిజి గురించి చెప్పాము. ఆ మ్యానిఫెస్టో రచయిత మన ఉపముఖ్యమంత్రి శ్రీ కడియం శ్రీహరిగారు ఇక్కడనే ఉన్నారు కాబట్టి, ఆ దిశలో తప్పకుండా న్యాయం జరుగుతుందనే నమ్మకం మాకు ఉందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. అయితే వారు చేయవలసిన కృషిలో కొన్ని అంశాలను ఈ సభ ద్వారా మీ దృష్టికి తీసుకురాదలచాను.

ఈ సభలో విద్యారంగానికి చెందిన అనేకమంది నిష్ణాతులు ఉన్నారు. అనేక దశాబ్దాలుగా ఆ వ్యవస్థ బాగు

కొరకు కృషిచేస్తున్న ప్రజా ప్రతినిధులు కూడా ఇక్కడ ఉన్నారు. కాబట్టి నేను ఆ విషయాలు మాట్లాడితే వారికి కొంత ఇబ్బందిగా ఉంటుంది. అయినా నాకు తోచిన విషయాలు చెప్పక తప్పదు. నేను మూడు జిల్లాలకు ఎమ్మెల్సీగా పోటీ చేయడమే కాకుండా, అంతకు ముందు ఎలక్షన్స్‌లో కూడా తిరిగాను కాబట్టి, నేను గమనించిందేమిటంటే ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజలకు విశ్వాసం సన్నగిల్లింది. అది ఇవ్వాళ్టి పరిస్థితి కాదు. కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో అధికారులుగాని, రాజకీయ నాయకుల పిల్లలు గాని చదవడం లేదు. ఆఖరికి ఆ పాఠశాల హెడ్‌మాస్టర్ల పిల్లలు కూడా చదవడం లేదు. మండల అధికారుల పిల్లలు కూడా అక్కడ చదవడం లేదు. అక్కడ చదివేది ఎవరు అంటే అతి పేద పిల్లలు. నెలకు వంద, నూటయాభై రూపాయల ఫీజు కూడా కట్టడం కష్టమైన వాళ్లు. జెండర్ వివక్ష కూడా కారణం అని చెప్పవచ్చు. ఆడపిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారు.

ఒక పాఠశాలలో హెడ్‌మాస్టర్ మంచిగా ఉంటే, ఆయన పాఠశాల పట్ల మంచి శ్రద్ధ కనబరుస్తుంటే, అక్కడ వసతులు ఉన్నా, లేకపోయినా, పిల్లలు ఎక్కువ సంఖ్యలో చేరడానికి అవకాశముంటుంది. ఈ రోజు అటువంటి మంచి హెడ్‌మాస్టర్లు మనకు కనిపించడం లేదు. మన ప్రభుత్వం తక్షణం చేపట్టవలసిన కొన్ని చర్యలు ఏమిటంటే infrastructureను మెరుగుపరచడం. స్కూల్ భవనాలను చక్కగా నిర్వహించడం, వాటిలో బాత్ రూం వంటి సౌకర్యాలను ఏర్పాటు చేయడం, అక్కడ రక్షిత మంచినీటి వసతి, విద్యుత్తు నిరంతరంగా అందించడం, ఇవన్నీ అరకొరగా, అనేక పథకాల ద్వారా జరుగుతున్నా, పూర్తి స్థాయిలో లేవని నేను భావిస్తున్నాను.

కాబట్టి ప్రభుత్వం మొదట infrastructureను ఏర్పాటు చేయవలసి ఉంది. రెండవది ఈ రోజు మనకు అద్భుతమైన ఉపాధ్యాయులున్నారు. మంచి క్వాలిఫైడ్ టీచర్లు ఉన్నారు. బి.ఇడి, పిహెచ్‌డి లు చేసిన వారున్నారు. కాని వారి సేవలు పది శాతం కూడా ఉపయోగపడడం లేదు. ఈ రోజు ఒక గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పదిమంది మంచి టీచర్లు ఉన్నప్పటికీ, పందమంది పిల్లలు కూడా ఉండడం లేదు. కాని ప్రైవేట్‌పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లు లేకపోయినా, కేవలం డిగ్రీ చదివిన వాళ్లు పాఠాలు బోధిస్తున్నా, వందల సంఖ్యలో పిల్లలు చేరుతున్నారనేది వాస్తవం. అది ఇంగ్లీషు మీడియం మీద మోజు కావచ్చు, పాఠశాల నిర్వహణ పట్ల వారికున్న విశ్వాసం కావచ్చు, లేక అక్కడ ఉన్నటువంటి మంచి పనితత్వం కావచ్చు. కాబట్టి మనకున్న ఉపాధ్యాయులను మోటివేట్ చేయాలి, వారికి మరికొంత ట్రైనింగ్ ఇస్తూ, ఇంగ్లీషులో కొంత తర్ఫీదు ఇప్పించాలి. కొన్నిటిని ఇంగ్లీషు మీడియం పాఠశాలలుగా మార్చాలి. అప్పుడే ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ స్కూల్స్‌కి దీటుగా నిలబడతాయి. అక్కడ ఉన్నట్లుగానే మన ప్రభుత్వ పాఠశాలల్లో మేనేజ్‌మెంటు మెరుగుపడాలి. మన దగ్గర నిర్వహణ లోపం కూడా ఉన్నట్లు ఖచ్చితంగా తెలుస్తున్నది.

ఈ విధంగా స్కూల్స్‌లో బేసిక్ సౌకర్యాలు మెరుగు పరచి, టీచర్లు బాగా పనిచేసి, మంచి వాతావరణం ఉన్నట్లయితే, అధికారులు, రాజకీయ నాయకుల పిల్లలను కూడా అక్కడ చదివించినట్లయితే, ఒక విశ్వాసం లాంటిది ఏర్పడుతుంది. అప్పుడే మన విద్యావ్యవస్థ బాగుపడుతుంది. కాబట్టి పాఠశాల విద్యా విధానంపై నా యొక్క అభిప్రాయాన్ని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

రెండవ అంశం ఇంటర్మీడియట్. భారతదేశంలో అద్భుతమైన ఇంటర్మీడియట్ వ్యవస్థ మన దగ్గర ఉన్నది. నేను వరంగల్ పట్టణంలో చదివినప్పుడు మాకు మంచి లెక్చరర్స్ ఉండేవారు. మన ఉప ముఖ్యమంత్రిగారు కూడా మాకు పాఠాలు బోధించేవారు. ఈ రోజు కెమిస్ట్రీ టీచర్ అనగానే లక్ష్మయ్యగారు, ఫిజిక్స్ అనగానే జగన్మోహన్‌గారు అని చెప్పుకుంటున్నాము. ఈ రోజు అటువంటి ఉపాధ్యాయ వ్యవస్థ లేదు. గవర్నమెంటు ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ గురించి చెప్పుకోవడం మరీ బాధాకరం. మంచి భవనాలు లేవు, ప్రయోగశాలలు లేవు. లెక్చరర్స్ తక్కువ మంది ఉన్నారు. అలాగే నిర్వహణ లోపం. మరొక పక్క ప్రైవేటు జూనియర్ కాలేజీలు, ఎయిడెడ్ కళాశాలల నుండి పోటీ. కార్పొరేట్ విద్యావ్యవస్థ వచ్చి, ప్రభుత్వ కళాశాలలను కనుమరుగు

చేస్తున్నారు. ప్రైవేట్ కాలేజీలో పనిచేసే లెక్చరర్స్ అందరినీ వారి అధీనంలోకి తీసుకున్నారు. అక్కడి యాజమాన్యం కూడా వారి దగ్గర క్లర్కులుగా చేరిపోయారు. ఒక మంచి లెక్చరర్‌కి పేరు కూడా రానివ్వకుండా, వారు బోధించే అంశాలను విభజించడం జరుగుతున్నది.

తెలంగాణ ప్రాంతంలోని అద్భుతమైన లెక్చరర్స్ ఈ రోజు లెక్కల మాస్టారుగా, సైన్సు మాస్టారుగా, తెలుగు మాస్టారుగా గుర్తింపు లేకుండా, ఒక వృత్తం గురించి చెప్పే మాస్టారుగా, ట్రిగనామెట్రి చెప్పే మాస్టారుగా మాత్రమే మిగిలిపోయారు. కేవలం రెండు కార్పొరేట్ కళాశాలలు మాత్రమే తెలంగాణలోని ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థను తమ గుప్పిట పెట్టుకున్నాయి. వారికి కావలసింది మార్కులు మరియు ర్యాంకులు మాత్రమే. ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్మీడియట్ కొరకు ఎవరూ వెళ్లడం లేదు. దీనిని మనం గమనించి, ఏం చేస్తే వారిని నియంత్రించగలమనేది ఆలోచించవలసి ఉంది.

ఇంటర్మీడియట్ వ్యవస్థను బాగుచేయాలంటే ఉన్న infrastructure పెంచుకుంటూ, కార్పొరేట్ సంస్థలు నిబంధనలు పాటించేటట్లు చూడడం, ప్రభుత్వ కళాశాలల్లో లెక్చరర్ పోస్టులను భర్తీ చేయడం, ప్రయోగశాలలు, గ్రంధాలయాలను మెరుగుపరిచినప్పుడే మనం విద్యార్థులను ఆకర్షించడానికి అవకాశముంటుంది. మనం అరకొర సౌకర్యాలు పెట్టి, పిల్లలను చదివించుమంటే ఎవరూ మన దగ్గరకు పంపరు. మన వ్యవస్థను బలోపేతం చేయవలసిన అవసరం ఉంది. మన ఇంటర్మీడియట్ సిలబస్ భారతదేశంలోనే గొప్పది. కాబట్టి దీనిని కొద్దిగా సరిచేసుకుంటే ఈ అద్భుతాలు కొనసాగుతూ ఉంటాయి.

ఈ రోజు యూనివర్సిటి వ్యవస్థగాని, డిగ్రీ చదువుల పరిస్థితి గాని విద్యా మంత్రిగారికి తెలుసు. వారే చెప్పారు భవనాలు లేవు, సరైన infrastructure లేదు అని. యూనివర్శిటీలోనే రీసెర్చ్ లేకుండా పోయింది. డిగ్రీ విద్యావిధానం గందరగోళంగా మారిపోయింది. ప్రిన్సిపాల్స్ లేరు, లెక్చరర్స్ లేరు. వ్యవస్థ అంతా కాంట్రాక్ట్ విధానం మీద ఆధారపడి నడుస్తున్నది. కాబట్టి మనం వీటన్నిటినీ బాగుచేసుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజు నేను ఉస్మానియా యూనివర్సిటీకి అకడమిక్ సెనేట్‌లో మెంబర్‌గా ఉన్నాను. అక్కడే నేను పి.జి చేసి, పి.హెచ్.డి. కూడా చదువుకున్నాను. మొన్న అకాడమిక్ సెనేట్ మీటింగ్ జరిగితే నేను అటెండయ్యాను. యూనివర్సిటీలంటే మేధో నిలయాలు. అక్కడ రీసెర్చ్ చేయడానికి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి, గ్రాంట్స్ తెచ్చుకోవాలి, పబ్లికేషన్స్ చేయాలి, పేటెంట్స్ తెచ్చుకోవాలి. గవర్నమెంటు యూనివర్శిటీలుగాని, డిగ్రీ కాలేజీలుగాని ఈ రోజు అచేతనంగా ఉన్నాయి. అక్కడ చదవడానికి ఎవరూ ఉత్సాహంగా ముందుకు రావడం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో కొంతమంది పిల్లలు మాత్రం చేరుతున్నారు. యూనివర్శిటీలన్నీ మళ్లీ పూర్వ వైభవం పొందాలంటే ముందు పరిపాలన సవ్యంగా ఉండాలి. రీసెర్చర్స్‌గాని, అడ్మినిస్ట్రేటర్స్‌గాని స్ట్రిక్ట్‌గా ఉండాలి. వైస్ ఛాన్సలర్స్ అంతా నిష్పక్షపాతంగా, విద్యా విధానం గురించి ఆలోచించి, అంకితభావం ఉన్నవారిని మాత్రమే నియామకం జరపాలి. ఇప్పుడక్కడ రీసెర్చి జీరో అయిపోయింది. విద్యార్థులు క్లాసుకు అటెండ్ కావడం కూడా తగ్గిపోయింది.

పరీక్షా విధానం మారాలి. బెదిరింపు ధోరణులు నడుస్తున్నాయి. మనకు నిధులు రావాలంటే, వ్యవస్థ బాగుపడాలి. తెలంగాణ ఆర్థిక పరిస్థితితో పాటు, ఇక్కడ మేధో సంపత్తి ఎలా ఉంది, ఇక్కడ విద్యా విధానం ఎలా ఉంది అనేటటువంటి విషయాలు కూడా పరిగణించబడతాయి. గత పాలకులు చేయలేని దానిని మనం చేసుకోవలసి ఉంది. యూనివర్సిటీలను బలోపేతం చేసుకోవలసిన అవసరం ఉంది. చివరిగా ఈ రోజు ప్రొఫెషనల్ కాలేజీలు, టెక్నికల్ కాలేజీలమీద మనం నియంత్రణ కొరకు ప్రయత్నిస్తున్నాము. ఈ రోజు పుట్టగొడుగుల్లాగా అనేక విద్యా సంస్థలు పుట్టుకొచ్చిన మాట వాస్తవం. ప్రైవేట్ అనగానే ముందు వారు లాభం గురించి ఆలోచిస్తారు. 1980లో రాజీవ్‌గాంధీగారు గ్లోబలైజేషన్‌లో భాగంగా న్యూ ఎకనమిక్ పాలసీని తీసుకురావడం జరిగింది. దానికి అనుగుణంగానే పి.వి. నరసింహారావు గారు న్యూ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకువచ్చారు. ఆ రోజు నుండే భారతదేశంలో అనేక ప్రైవేట్ విద్యా సంస్థలుగాని, ప్రైవేట్ యూనివర్సిటీలు గాని మొదలైనాయి. నిరుద్యోగులు ప్రైవేట్‌స్కూల్స్‌ను, కాలేజీలను

స్థాపించడం జరిగింది. అలాంటి చోట్ల ఖచ్చితంగా నిబంధనలు అమలు జరిగేలా మనం చూడవలసిందే. ఈ రోజు మనకు గ్లోబల్ కాంపిటేషన్ ఉంది. సిలికాన్ వ్యాలీ తీసుకుంటే, అందులో 50 శాతం తెలుగు మాట్లాడేవారే ఉన్నారు. ఈ రోజు ఏ గ్రామం తీసుకున్నా, అది దళితవాడయినా, గిరిజన తండా అయినా, అక్కడ ఒక ఇంజనీరింగ్ విద్యార్థి మనకు కనబడతాడు. విద్యలో క్వాలిటీ ఉండడం లేదు. ఒకప్పుడు 300 కాలేజీలు ఉంటే, ఈ నాడు 200 మాత్రమే ఉన్నాయి. అవి ఇంకా తగ్గిపోయే అవకాశం ఉంది. ఒకసారి క్వాంటిటీ వస్తే, క్వాలిటీ అదే వస్తుంది.

భారతదేశంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలను చూస్తే, వాటి వెనుక వందల సంవత్సరాల చరిత్ర ఉంది. ఐదు, పది సంవత్సరాలలో అవి అభివృద్ధి కాలేదు. కాబట్టి మన తెలంగాణలో ఉన్న విద్యా వ్యవస్థను బలోపేతం చేసుకుంటూ, అదే విధంగా ప్రైవేటు సంస్థల మీద నిబంధనలను ఖచ్చితంగా అమలు చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలి. అప్పుడే నాణ్యమైన విద్య బయటకు వస్తుంది. ప్రైవేటు వారితో మనకు ఒక ఆరోగ్యకరమైన పోటీ ఉండాలి. అనారోగ్యకరమైన పోటీ ఏర్పడినట్లయితే, అనేక అవాంఛనీయమైన సంఘటనలు జరుగుతాయి.

ఈ రోజు ఎక్కడ చూసినా ఫీజు రీయింబర్స్‌మెంటు గురించి చర్చ జరుగుతున్నది. నేను కూడా కళాశాలలు నడుపుతున్నవాడిని. ప్రభుత్వ విద్యా వ్యవస్థ బాగుండాలని నమ్మిన వాడిని. ప్రభుత్వంలో ఉద్యోగం రాక, ప్రైవేట్ కళాశాలలు పెట్టడం జరిగింది. ఫీజు రీయింబర్స్‌మెంటు వలన ప్రైవేటు విద్యాసంస్థల కంటే, విద్యార్థులు ఎక్కువ లాభం పొందుతున్నారు.

ఈ రోజు మనం రూ.4000 కోట్లు ఆసరా పించన్ల క్రింద ఇస్తున్నాము. ఫీజు రీయింబర్స్‌మెంటు క్రింద రూ.2,500 కోట్లు ఇవ్వవలసి వస్తుంది. ఒక గ్రామీణ ప్రాంతంలోని ఒక కుటుంబంలో ఒక అమ్మాయికిగాని, అబ్బాయికిగాని ఉద్యోగం వస్తే, ఆ కుటుంబ పరిస్థితి బాగుపడుతుంది. కాబట్టి ఈ విషయంలో కొంత సర్వే చేసి, నిజమైన లబ్దిదారులను గుర్తించడం, రెండవది విద్యా సంస్థలో వారు చేరిన తరువాత, ఖచ్చితంగా హాజరై, కోర్సు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం. అందు కొరకు బయోమెట్రిక్ విధానం కూడా ప్రవేశ పెట్టాలి. ఈ రకంగా విద్యా సంస్థలను క్రమ పద్ధతిలో నిర్వహింపబడే విధంగా చూసినట్లయితే, పేద కుటుంబాలు బాగుపడతాయి. ఆ విధంగా మీరు కృషిచేయాలని, చేస్తారని ఆశిస్తున్నాను. ఈ రోజు ఎస్సీ వెల్ఫేర్ మరియు ఎస్టీ వెల్ఫేర్‌లో అనేక రెసిడెన్షియల్ పాఠశాలలు చాలా బాగా పనిచేస్తున్నాయి. ఇకముందు పెట్టబోయే పాఠశాలల్లో కూడా ఐదవ తరగతి నుండి పన్నెండవ తరగతి వరకు రెసిడెన్షియల్ విధానం కొనసాగినట్లయితే, అద్భుతమైన ఫలితాలు దక్కుతాయి. అప్పుడే తెలంగాణ విద్యా వ్యవస్థ నుండి వచ్చే ప్రతి విద్యార్థి కూడా ఆణిముత్యంలాగా ఉంటాడని నేను నమ్ముతున్నాను. మన విద్యా విధానం భారతదేశ విద్యా విధానానికి ఒక దిక్సూచిగా ఉండాలని ఆశిస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పూల రవీందర్ః అధ్యక్షా, ధన్యవాదాలు. సమాజంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన విద్యారంగం గురించి ఈ రోజు మన గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు చర్చకు ఆహ్వానించినందుకు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఏ సమాజం అభివృద్ధి చెందాలన్నా, విద్య మరియు వైద్య రంగంలో సమూలమైనటువంటి మార్పులు, సంస్కరణలు, సమగ్రమైనటువంటి మార్గదర్శకాలతో ముందుకు వెళ్లినట్లయితే, తప్పకుండా ఆ సమాజం ఎంతో చైతన్యవంతంగా తయారవుతుందని మనవి చేస్తున్నాను. ముందుగా అక్షరాస్యత గురించి తీసుకున్నట్లయితే, మన రాష్ట్రం వెనుకబడి ఉండడానికి కారణం గత ప్రభుత్వాలు నామమాత్రంగా, కేవలం 2–3 సంవత్సరాలు మాత్రం చాలా పద్ధతిగా అక్షరాస్యతను సాధించడానికి ప్రయత్నం చేశారు.

3.20 మ. కాని, ఆ తరువాత ఒక ప్రత్యేకమైన శాఖను ఏర్పాటు చేసినప్పటికీ, సరైన వసతులు లేక, అది నామమాత్రంగా ఉండిపోయింది. అక్షరాస్యత జాతీయ స్థాయిలో 73 శాతం ఉండగా, మన రాష్ట్రంలో 66 శాతం ఉంది. అంటే మనం పూర్తిగా వెనుకబడి ఉన్నాము. పురుషుల

అక్షరాస్యత జాతీయ స్థాయిలో 80 శాతం ఉండగా, మహిళలు మాత్రం 75 శాతం వద్ద నిలిచిపోయారు. మన రాష్ట్రపరంగా చూస్తే పురుషులు 66 శాతం అయితే, స్త్రీల అక్షరాస్యత 54 శాతంగా ఉంది. ప్రధానంగా స్త్రీల యొక్క అక్షరాస్యతను మనం ఎప్పుడైతే పెంచుకుంటామో, అప్పుడే సమాజం విద్యారంగంలో మరింత ముందుకు వెళుతుంది. పిల్లలకు ఏ విషయమైనా ముందుగా చెప్పగలిగేది ఇంటి ఇల్లాలు మాత్రమే. కాబట్టి మహిళా విద్యా విషయం పట్ల ఒక ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిందిగా మన ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. ఈ విషయమై కొన్ని నిర్దిష్టమైన విధివిధానాలు రూపొందించవలసిన అవసరం ఉంది. విద్య విషయంలో కొంత నిర్బంధం ఉండాలి. స్త్రీలకు విద్య విషయంలో ఈ నాడు ప్రభుత్వం కొంత ప్రోత్సాహాన్ని అందిస్తుంది. వెనకటికి, ఇప్పటికీ పరిస్థితిలో చాలా మార్పు వచ్చింది. మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. వారికి ప్రత్యేకంగా బ్యాంకులు రుణాలు అందిస్తున్నాయి. ఒకనాడు మహిళలు వంటింటికే పరిమితమై ఉండేవారు. కాని నేడు ఆ పరిస్థితి లేదు. మన సమాజం ఇంకా ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది.

నేడు ప్రాథమిక విద్య ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నది. ముఖ్యంగా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యావ్యవస్థ మొత్తం ఒకే విధమైనటువంటి విధివిధానాలతో ముందుకు వెళ్లవలసి ఉంది. ప్రైవేటు రంగానికి ఒక రకంగా, ప్రభుత్వ రంగానికి మరొక రకంగా విధివిధానాలు కొనసాగుతున్నాయి. ఇది ఒక రకంగా ఇబ్బందికరం. రాబోయే రోజులలో మనం పూర్తిగా ప్రైవేటు పాఠశాలలపై ఆధారపడవలసిన ప్రమాదం కూడా తలెత్తే అవకాశం ఉంది.

ప్రైవేటు పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టి, మూడు సంవత్సరాలకే పిల్లవాడికి అడ్మిషన్ ఇస్తున్నాము. ప్రభుత్వ పాఠశాలకు వచ్చేసరికి, యాభై ఏళ్ల క్రిందట ఏ విధమైన విధివిధానాలు ఉన్నాయో, నేడు కూడా అవే ఉన్నాయి. పిల్లవాడికి ఐదేళ్లు నిండితేనే స్కూల్లో చేర్చుకుంటున్నాము. ఈ సమస్య ఇప్పటికిప్పుడు, రాత్రికి రాత్రి ఏర్పడినది కాదు. ఒక్కరోజులో దీనిని మనం మార్చుకోలేము. కాకపోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, మన ముఖ్యమంత్రిగారు అన్ని రంగాలమీద ప్రత్యేకమైన దృష్టితో ముందుకు వెళుతూ, కెజి టు పిజి వంటి ఒక మంచి ఆలోచన చేసారు. కాని తొందరపడి ఒక నిర్ణయం తీసుకుని, అబాసుపాలు కావద్దని మా విన్నపం. ఇందుకు వారికి మా సంపూర్ణ మద్దతు తెలుపుతూ, మన విద్యా రంగాన్ని కాపాడుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

ఒకటి నుండి ఐదవ తరగతి వరకు మాతృభాషలోనే విద్యాబోధన జరిగే విషయమై పెట్టిన నిబంధన కేవలం ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే వర్తిస్తుందా, ప్రైవేటు వారికి వర్తించదా? పుస్తకాల ముద్రణ, పరీక్షల నిర్వహణ అంతా వారి ఇష్టప్రకారమే జరిగిపోతుంది. కొత్త ఎడ్యుకేషన్ పాలసీలుగాని, ట్రైనింగులు గాని వారికి వర్తించవు. ఇంటర్నేషనల్ పాలసీని దృష్టిలో పెట్టుకుని, అక్కడ ఉన్నటువంటి విద్యా రంగాన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పటికి ఒక ఆరు రకాల ట్రైనింగులు తీసుకురావడం జరిగింది. పాలసీలు తీసుకువచ్చాము. అవన్నీ పోయాయి. శాస్త్రజ్ఞులు కొత్త మందులు కనిపెట్టినప్పుడు ముందు దానిని ఎలుకల మీద ప్రయోగిస్తారు. అది ఏ విధంగా పనిచేస్తున్నదని తెలుసుకోవడానికి ఎలుకలను వాడుకుంటారు. చస్తే చస్తుంది, బతికితే బతుకుతుంది. అలాగే విద్యా రంగంలో ఏ కొత్త పాలసీ తెచ్చినా దానిని ప్రభుత్వ పాఠశాలల మీద రుద్దుతున్నారు. ప్రైవేటు పాఠశాలలకు వీటితో సంబంధం లేదు.

కాని ఇది సరైన విధానం కాదు. కొన్ని దశాబ్దాలుగా ఇది కొనసాగుతున్నది. దీనిని మార్పు చేసుకోవలసిన అవసరం ఉంది. మనం చాలా మంచి కార్యక్రమాలు చేస్తున్నాం. పిల్లలకు సన్న బియ్యంతో అన్నం పెడుతున్నాము. నేను టీచరుగా ముప్పై సంవత్సరాలుగా చేసాను. ఆ నాడు వారు అన్నం తినలేక చాలా మంది పడేసేవారు. కాని మన ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు హాస్టల్ పిల్లల కష్టాలు తెలిసి, సన్న బియ్యం ప్రవేశపెట్టారు. పిల్లలు కడుపునిండా తింటున్నారు.

అంతర్జాతీయ క్రీడల పోటీలు జరిగితే మన దేశాన్ని క్రింది నుండి చూసుకుంటూ రావలసిన పరిస్థితి ఉంది. పై నుండి మన దేశం పేరు ఎక్కడా కనిపించదు. కారణం మన

పాఠశాల విద్యావ్యవస్థలో ఎప్పుడూ కూడా మనం ఆటలకు సరైన ప్రాధాన్యం ఇవ్వలేదు. చైనా, జపాన్, జర్మనీ వంటి దేశాల్లో, మనం ఎల్‌కెజిలో ఏ విధంగా వేస్తున్నామో, అక్కడ వారు ప్లే స్కూల్‌లో వేస్తున్నారు. ఆ విధంగా వారికి మంచి శిక్షణ ఇచ్చి, తయారుచేయడం వలన మెడల్స్ అన్నీ వారికి దక్కుతున్నాయి. కాబట్టి నేను మీ ద్వారా గౌరవ విద్యా మంత్రిగారికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే ప్రాథమిక విద్య నుండే యోగా విద్యను, వ్యాయామ విద్యను ప్రవేశపెట్టినట్లయితే, ఆరోగ్యవంతమైన సమాజం తయారుచేయగలుగుతాము. కాని మనం ఎక్కడా క్రీడలకు ప్రాముఖ్యతను ఇవ్వడం లేదు.

ఇకపోతే అంగన్‌వాడి ఒక శాఖ క్రింద ఉంటే, ప్రైమరీ విద్యా రంగం మరొక శాఖ క్రింద ఉంటుంది. ఈ రెండిటిని అనుసంధానం చేసి, ప్లే స్కూల్స్, ప్రీ ప్రైమరీ స్కూల్స్‌ను మనం ప్రభుత్వ విద్యారంగంలో ప్రవేశపెట్టినట్లయితే, అలాగే ఇంగ్లీషు మీడియం పెట్టి, మూడు సంవత్సరాలకు అడ్మిషన్ ఇచ్చినట్లయితే, ప్రభుత్వ పాఠశాలలు నిండుగా కళకళలాడుతాయని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

ఈ రోజు మండలానికి 50,60 పాఠశాలలు ఉన్నాయి. పిల్లల సంఖ్యతో పని లేదు. పది మంది ఉండనీ, ఇరవై మంది ఉండనీ. అక్కడ ఇద్దరు టీచర్సు ఉండవలసిందే. ఈ రకమైన పరిస్థితుల్లో మనం ఏ రకంగా పోటీపడి, ముందుకు వెళ్లగలుగుతాము ? పిల్లల సంఖ్య పెరగాలి అంటే, ఖచ్చితంగా ఇంగ్లీషు మీడియం పెట్టాలి. నేను ఖమ్మంలో జరిగిన రెవ్యూ మీటింగులో మూడు విషయాలను గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది.

ప్రతి పాఠశాలకు ఒక అటెండరు, స్వీపరు కావాలని, తాగునీటి సౌకర్యము మరియు ఆ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ఆవశ్యకత గురించి చెప్పగా, ముఖ్యమంత్రిగారు సానుకూలంగా స్పందించి, వెంటనే నోట్ చేయించడం జరిగింది. ప్రతి మండలంలో 50,60 పాఠశాలలు దేనికి? గ్రామ పంచాయతీని ఒక యూనిట్‌గా తీసుకుని, ఒక ఇంగ్లీషు మీడియం పాఠశాలను ఏర్పాటు చేయించి, మిగిలిన hamletsలో అంగన్‌వాడీలను అనుసంధానం చేసి, ఒక టీచర్‌ను ఏర్పాటు చేసి, విద్యను అందిస్తే, బలమైనటువంటి పాఠశాలలను ఏర్పాటు చేసుకోవచ్చు.

ఇక హయ్యర్ ఎడ్యుకేషన్ విషయానికి వస్తే, మనం SUCCESS అనే ఒక పథకం తెచ్చాము. అది కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినది. కాని అది సక్సెస్ కాలేదు. ఇలా రెండు,మూడు సంవత్సరాలకు ఒక్కొక్క పథకం పెట్టుకుంటూ పోతే, ఈ విద్యా వ్యవస్థ ఎటుపోతుంది? చివరకు నింద ఉపాధ్యాయుల మీద మోపుతున్నారు. ఇప్పుడు మన ముఖ్యమంత్రిగారు మార్పు కొరకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారికి నా మనవి ఏమిటంటే ప్రతి మండలానికి 12-15 హైస్కూల్స్ ఉన్నాయి. అక్కడ పిల్లలు 40-80 ఉండగా కొన్ని చోట్ల 800-'1000 కూడా ఉన్నారు. ఒక చోట పిల్లల కొరత, మరికొన్ని చోట్ల టీచర్ల కొరత. మేము కోరేది ఏమిటంటే స్కూల్స్‌ను సర్దుబాటు చెయ్యండి. మండలానికి 15 స్కూల్స్ అవసరం లేదు. మొత్తం ఐదు స్కూల్స్ మాత్రమే ఉంచి, వాటిని strengthen చెయ్యండి. అప్పుడు ప్రభుత్వ విద్యారంగం ఎందుకు బాగుపడదో ఆలోచన చేయవచ్చు.

ఏ పిల్లలయితే ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుండి పదవ తరగతి వరకు చదువుతారో, అటువంటి వారికి పై చదువుల్లో గాని, ప్రభుత్వ ఉద్యోగాల్లో గాని 25 శాతం రిజర్వేషన్ కల్పించినట్లయితే, అప్పుడు automaticగా ప్రభుత్వ పాఠశాలల్లో సంఖ్య పెరుగుతుంది. ఎడ్యుకేషన్ పాలసీలో ఈ విధమైనటువంటి మార్పులు తీసుకురావాలి. మూస పద్ధతిని మార్చవలసిన అవసరం ఉంది. అలాగే Right to Education కానివ్వండి, సక్సెస్ స్కూల్ విధానం కానివ్వండి. ప్రతి హైస్కూల్‌లో School Assistant మాత్రమే నియమింపబడాలి. కాని తెలుగు, హిందీ, గ్రేడ్-II పండిట్స్ లేకపోవడం వల్ల, పదవ తరగతి వరకు తక్కువ వేతనంతో టీచర్లను నియమించి, బోధిస్తున్నారు. Physical Director కి బదులుగా పిఇటిలు వ్యాయామ విద్యను బోధిస్తున్నారు. ఈ రెండు పోస్టులను అప్‌గ్రేడ్ చేసినట్లయితే పిల్లలకు సరైన న్యాయం జరుగుతుంది. School Assistantగా క్వాలిఫైడ్ వాళ్లే ఉంటే మంచి ఫలితాలు రావడానికి అవకాశం ఉంటుంది.

Residential Schools విషయంలో Social Welfare, Tribal Welfare Residential Schools, Model Schools, ఇలా రకరకాలుగా ఉన్నాయి. ఎవరికీ

నష్టం జరగకుండా, వీటినన్నిటినీ ఒకే గొడుగు క్రిందకు తీసుకురావలసిన అవసరం ఉంది. ఏ పిల్లవాడికైనా Residential School system ఒకటే ఉంటే బాగుంటుంది. ఆ పద్ధతిలో ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే Aided Schools గురించి చెప్పాలంటే ఒకప్పుడు అవి చాలా గొప్పగా పనిచేసాయి. వాటికి పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నాను. మనకు ఇంటర్ విద్య కూడా చాలా ముఖ్యమైనది. కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను రెగ్యులరైజ్ చెయ్యాలని మన ముఖ్యమంత్రిగారు ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు. ఆ క్రమంలో గత ప్రభుత్వాలు 79 కాలేజీలను శాంక్షన్ చేసాయికాని, వాటికి పోస్టులను మాత్రం శాంక్షన్ చేయలేదు. అక్కడ చాలా మంది కాంట్రాక్ట్ లెక్చరర్స్ పనిచేస్తున్నారు. కొంతమంది రూల్ ఆఫ్ రిజర్వేషన్ క్రింద అపాయింటై, శాంక్షన్ పోస్టులోనే వారు నియమింపబడి కూడా, తరువాత వారు పోస్ట్ శాంక్షన్ లేని కళాశాలలకు బదిలీ అయి వెళ్లారు. అటువంటి వారికి నష్టం జరగకుండా చూడవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే 40% కోటా సీనియర్ School Assistants కొరకు ప్రమోషన్ మీద జూనియర్ లెక్చరర్‌గా వెళ్లడానికి అవకాశం గతంలో ఉంది. దానిని పునరుద్ధరించినట్లయితే, మంచి అనుభవం గల టీచర్స్ పదోన్నతులు పొందుతారు. అలాగే విద్యార్థులు కూడా లాభపడతారు.

చివరగా Education Departmentను మనం ఒక Industry గా గుర్తించవలసిన అవసరం ఉంది. దీనికి చేసే వ్యయం ఒక ఖర్చుగా మనం భావించకూడదు. ఎందుకంటే దేశానికి మనం మంచి విద్యావంతులను అందిస్తున్నాము. కాబట్టి విద్యారంగానికి మరింత ఎక్కువ బడ్జెటును కేటాయించినట్లయితే, విద్యా వ్యవస్థ పటిష్టంగా రూపుదిద్దుకోవడానికి అవకాశముంటుందని మనవి చేస్తున్నాను.

అలాగే ప్రతి వ్యవస్థలో చిన్నచిన్న లోపాలుంటాయి. కాని పిల్లలను స్కూలుకి తీసుకువచ్చే విషయం గురించి మేము రిప్రజంటేషన్ చేసాము. ముఖ్యమంత్రిగారు, విద్యాశాఖ మంత్రిగారు సానుకూలంగా స్పందించారు. ఆ విధంగా చేయగలిగితే విద్యారంగం బలోపేతం అవుతుంది.

దానితోపాటు టీచర్ల సమస్యల మీద కూడా దృష్టిపెట్టాలి. ఎన్నో లక్షలు పెట్టి బిల్డింగులు కట్టిస్తున్నాము. కాని దాన్ని ఊడ్వడానికి స్వీపరుగాని, గంట కొట్టడానికి అటెండరుగాని లేడు. ఇది ఈ రోజు తెలంగాణ ప్రభుత్వంలో వచ్చిన సమస్య కాదు. ప్రతి పాఠశాలకు ఒక అటెండరో, ఒక స్వీపరో ఉండాలి. ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కావాలంటే మండల స్థాయిలో MEOలు ఉండాలి. డివిజన్ స్థాయిలో Deputy Educational Officers ఉన్నారు. మనం సరైన స్టాఫ్‌ను ఇవ్వకపోవడం వల్ల, నామమాత్రంగా సీనియర్ హెడ్‌మాస్టర్ ఆ విధులు నిర్వర్తిస్తున్నాడు. అంతేకాకుండా మనం సర్వీస్ రూల్స్‌ను రూపొందించి, కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపించవలసి ఉంది

**3.40 ము.** రెసిడెన్షియల్ స్కూల్స్ సిస్టమ్ ఏదైతే ఉందో మోడల్ స్కూల్స్‌ను కూడా నార్మ్స్ ప్రకారం నడిపించాలి. మోడల్ స్కూల్స్ వాళ్లకి ఇప్పటికి కూడా పి.ఆర్.సి. రాలేదు. ఉపాధ్యాయుడు సంతోషంగా చదువు చెప్పగలిగేటట్లు ఉండాలి. ఉదయం అడిగినట్లు మీరు క్యాలెండర్‌లో మార్పు తీసుకొస్తారు అన్నారు మళ్లీ పాత క్యాలెండర్‌ను తీసుకొచ్చారు అన్నారు. మనం ఎ.సి. రూంలల్లో కూర్చొని మాట్లాడటం కాదు ఒక్కసారి ఆ పాఠశాలలకు తిరిగితే పిల్లలు 2గంటలకు వెళ్లి 5 గంటలదాకా ఉంటారా! దాని గురించి ఆలోచించాలి. ఆ ఆలోచన చేసి మంత్రిగారు మంచి నిర్ణయం తీసుకున్నారు. ఆ విషయంలో సంపూర్ణమైన మద్దతును తెలియజేస్తున్నాను. స్పెషల్ ఎడ్యుకేషన్ చేసిన టీచర్స్ SCERTలో ఉద్యోగం పొందారు. వాళ్లని గత సంవత్సరం తొలగించడం జరిగింది. వారిలో కొంతమంది కోర్టుకు వెళ్లారు. వారిలో 18, 20 మంది ఉన్నారు. వారిని తిరిగి నియమిస్తే వారి జీవితాలు బాగుపడతాయని కోరుతున్నాను. విద్యామంత్రిగారు ఇప్పటికి 2,3 సార్లు సమావేశాలు పెట్టి ఏవిధంగా మార్పులు తెస్తే విద్యావ్యవస్థ బలపడుతుందో ఆలోచిస్తున్నారు. ఏమైనా మంచి ఆలోచనలు చేస్తున్నందుకు మంత్రిగారికి, ఉపముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి ఆకుల లలిత (శాసనసభ నియోజకవర్గం): అవకాశం ఇచ్చిన అధ్యక్షులకు, మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ముఖ్యంగా 12,178 ప్రైమరి పాఠశాలలు ఉంటే దానిలో 60 మంది మాత్రమే విద్యార్థులు ఉన్నారు. అందులో ఇద్దరు టీచర్స్, ఐదు క్లాసెస్ చెబుతున్నారు, 20 సబ్జెక్ట్స్ ఉంటున్నాయి. ప్రైమరి పాఠశాలలను బలోపేతం చెయ్యాలంటే గ్రామ స్థాయిలో తల్లిదండ్రులను, ప్రజాప్రతినిధులలో, గ్రామప్రజలలో అవేర్‌నెస్ తీసుకువచ్చి అక్కడ గ్రామ సభలు పెట్టి వాళ్లకి అవగాహన కలుగజేయాలి.

కొంతమంది పెద్దవాళ్ల పిల్లలు ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో చదివిస్తున్నారని, పేదవారు కూడా అలా చదివించాలని చాలా కష్టపడి ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. అంతేకాకుండా మనం ఒక పాఠశాల పెట్టాం అంటే దానిలో ఎంతమంది పిల్లలు ఇంగ్లీష్ మీడియం చదువుతున్నారు. టీచర్స్ ఎలా ఉన్నారు వీటి అన్నింటిని పరిగణలోకి తీసుకోవాలి.

మా నిజామాబాద్ జిల్లాలో చూస్తే 130 సక్సెస్ పాఠశాలలు ఉన్నాయి. అందులో ఇంగ్లీష్ మీడియం టీచర్స్ లేరు, అలాగే స్కూల్‌కు కాంపౌండ్ వాల్స్ లేవు. సదుపాయాలు కల్పించాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో 72 జూనియర్ కాలేజీలు ఉన్నాయి. 632 లెక్చరర్ ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయి. దానిలో కేవలం ప్రిన్సిపల్ ఉద్యోగాలు మాత్రమే ఉన్నాయి. లెక్చరర్స్ కాంట్రాక్ట్ ఉద్యోగాలలో ఉన్నారు కాబట్టి వారిని రెగ్యులర్ చెయ్యాలని కోరుతున్నాను.

మా నిజామాబాద్ జిల్లాలో 5 పాలిటెక్నిక్ కాలేజీలు ఉన్నాయి. నిజామాబాద్‌లోని బాలికల పాలిటెక్నిక్ కళాశాలకు హాస్టల్ లేదు. దాని కొరకై NABARD నుండి రూ.1.00 కోటి నిధులు మంజూరు చేయడం జరిగింది. రెండవసారి రూ.55 లక్షలు మంజూరు చేశారు, కానీ దానిని ఇంకా రిలీజ్ చేయలేదు.

విద్యావ్యవస్థను కే.జి. నుండి పీ.జి. వరకు విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలంటే చాలా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మరియు ట్రైబల్ ఏరియా వరకు నాణ్యమైన విద్యను అందించాలంటే నాణ్యతను పెంచవలసిన అవసరం ఉంది. గ్రామాలలో కూడా మంచి స్కూల్స్ ఉన్నాయి వాటిని బలోపేతం చేయడానికి ప్రజాప్రతినిధులతో కలిపి అందరికి అవగాహన కల్పించాలి.

మేము గతంలో కూడా రోడ్ల మీద తిరిగే పిల్లలందరినీ స్కూల్స్‌లో చేర్చడం జరిగింది. తెలుగుమీడియంతోపాటు, ఇంగ్లీష్ మీడియం రెండింటి యొక్క నాణ్యతా ప్రమాణాలను పెంచవలసిన అవసరం ఉంది. కేంద్రప్రభుత్వం Right to free education to children below the age of 14 years అనే చట్టాన్ని తీసుకొచ్చింది UPA Chairperson సోనియాగాంధీగారు. కొన్ని కారణాలవల్ల అది చట్టాల్లో అమలు కాలేదు. కే.జి. నుండి పీ.జి. స్టాండర్డ్స్‌ను ప్రమోట్ చెయ్యాలని జాయింట్ హౌజ్ కమిటిని వెయ్యాలని మంత్రిగారిని కోరుతున్నాను. అలా కమిటీ వేస్తూ మనం అన్ని రాష్ట్రాలు తిరిగితే మనకు తెలుస్తుంది అన్ని రాష్ట్రాలలో ఏవిధంగా విద్యావ్యవస్థను అమలుచేస్తున్నారో తెలుస్తుంది కాబట్టి ఆ కమిటీ వెయ్యాలని మంత్రిగారిని కోరుతున్నాను.

అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను ఉపయోగించుకోవాలంటే పదవీ విరమణ వయస్సు 58 నుండి 60 సంవత్సరాలు పెంచాలని దీనిద్వారా 66% లిటరసీ రేటు పెరుగుతుందని తెలియజేస్తున్నాను. ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజు నియంత్రణ చేపట్టాలని చట్టం తీసుకురావాలని కోరుతున్నాను. మిడ్ డే మీల్స్ కార్యక్రమం కూడా బాగుంది దానిని విజయవంతంగా కొనసాగించాలని కోరుతున్నాను. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథలాగా ఎడ్యుకేషన్ మిషన్‌ను తీసుకురావాలని కోరుతున్నాను. అందరి సహకారంతో కే.జి. నుండి పీ.జి. విద్యను సక్సెస్ చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ యం. శ్రీనివాసరెడ్డి (నామినేటెడ్): నేను 30 సంవత్సరాలు వెటర్నరీ కాలేజీలో టీచింగ్ స్టాఫ్‌గా పనిచేశాను. రాష్ట్రంలో ఉన్నత కళాశాల ప్రొఫైల్‌లో హార్టికల్చర్, అగ్రికల్చర్ ఉంది కాని వెటర్నరీ లేదు. పొరపాటున దీనిని చేర్చలేదని నేను అనుకుంటున్నాను. వెటర్నరీ హార్టికల్చర్, అగ్రికల్చర్ అన్నింటికి ఒక బోర్డు, వీ.సీ., ఉద్యోగులు ఉంటారు. ఇప్పుడు కొత్త రాష్ట్రం, కొత్త ప్రభుత్వం కాస్త ఆలస్యం అయ్యింది గాని

ప్రతిసారి వీ.సీ. రిటైరైన తరువాత కొత్త వీ.సీ. రావడానికి మిని మమ్ 6 నెలలు లేదా ఒక సంవత్సరం పడుతుంది. ఒక్క సంవత్సరంలో అనేక మార్పులు జరుగుతాయి. అదేవిధంగా జనరల్ స్టాఫ్‌ను కూడా ప్రతిసారి తీసుకోవలసి వస్తుంది. దీనిని ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఫిలప్ చేయాలి. నిబంధనల ప్రకారం గ్రాడ్యుయేట్ కోర్సు ఉంటే ఒక ప్రొఫె సర్, ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఉండాలి. అందులో పీ.జీ., Ph.D ఉంటుంది. ఇద్దరు, ముగ్గురు ప్రొఫెసర్స్ ఉంటారు ఎలా? వాళ్లని ఎలా సంతృప్తి పరచాలి? కాబట్టి నేను అనేదేమంటే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఒక వీ.సీ.ని కూడా రిక్రూట్ చేయకపోవడం వలన మనకు నష్టం జరుగుతుంది.

ఒకసారి దీనిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా వచ్చిన తరువాత చివరి వరకు దానిలో కొనసాగుతాడని నమ్మకం లేదు. ఆయన రీసెర్చ్‌కు పోవచ్చు, ఎక్స్‌టెన్షన్‌కి పోవచ్చు. ఈ మూడింటిని సమన్వయం చేయాలి. 2004వ సంవత్సరంలో కోరుట్లలో ఒక వెటర్నరీ కాలేజీ ప్రారంభము య్యింది, 2010 వరకు కూడా దీనిని మూసివేస్తామని అన్నారు, ఎందుకంటే వీ.సీ. పోస్టు భర్తీ చేయడం లేదు కాబట్టి దీనిని మూసివేస్తామని అన్నారు. ఆ కాలేజీలో విద్యార్థులు చాలా తక్కువగా ఉన్నారు. ఈ మధ్యకాలంలో వీరిని పాత కాలేజీకి షిఫ్ట్ చేశారు. అంటే 60 సంవత్సరాలు ఉన్న వెటర్నరీ కాలేజీలు ఇప్పుడు తక్కువ ఉన్నాయి. వాటిని వాళ్లు క్లోజ్‌చేయలేరు ఎందుకంటే దీనిని 60 సంవత్సరాలకు ముందు స్థాపించడం జరిగింది. నేను అనేదేమంటే రెగ్యులర్ వీ.సీ.లుగా ఉండి, రెగ్యులర్‌గా రిక్రూట్ జరిగితే తప్ప ఈ సమస్యలు తీరవు.

హాస్టల్స్‌లో ప్రతి నలుగురికి ఒక టాయిలెట్/బాత్‌రూమ్ ఉండాలి. ఆ రేషియో లేకపోతే చాలా ఇబ్బందులు ఎదురవుతాయి. హెల్త్ & స్పోర్ట్స్ మీద శ్రద్ధ పెట్టడం లేదు. జూనియర్ కాలేజీలలో చదువుకోవాలి కాలేజీకి లేదా ట్యూషన్స్‌కి వెళ్లాలి. ఇంకొక రంగం గురించి ఆలోచించడు. మనిషి బాగా ఒత్తిడికి గురై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుంది.

డిగ్రీ కాలేజీలలో పిల్లల సంఖ్యను పెంచవలసిన అవసరం ఉంది, మరియు సైన్స్ కాలేజీలల్లో ల్యాబ్‌లను, లైబ్రరీలను పెంచవలసిన అవసరం ఉంది. professional collegesను ఇష్టం ఉన్నట్లు పెంచకూడదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇంజనీరింగ్ కాలేజీలు 300 కాలేజీల నుండి 200 కాలేజీలకి వచ్చాయి. ఉపముఖ్యమంత్రిగారు వరంగల్‌లో వెటర్నరీ కాలేజీ పెట్టడానికి నిర్ణయించుకున్నారు. సంతోషం. ఎందుకంటే గత 50 సంవత్సరాలలో unemployment ఉంది. ఇప్పుడు రిక్రూట్ చేయండి, స్టాండర్స్‌ను పెంచండి. అదేవిధంగా కోరుట్ల కాలేజీ నుండి వచ్చినట్లు నోటీసు రావద్దని కోరుతున్నాను.

1960లో తెలంగాణ ఉద్యమం తరువాత మొత్తం ఎడ్యు కేషన్ స్టాండర్డ్స్ పడిపోయాయి. అమెరికన్ కౌన్సిల్‌కు వీసా కోసం వెళితే the students passed out from the Osmania University need not apply అని రాసి ఉంటుంది. అంటే విద్యావ్యవస్థ అంత దిగజారిపోయింది. 600 కాలేజీల సంఖ్యను తగ్గించి అలాగే నాణ్యతా ప్రమాణాలను పెంచుతున్నారు దానికి నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను.

వెటర్నరీలో స్టాఫ్ రిక్రూట్ అయితే దానిలో టీచింగ్, రీసెర్చ్, మరేదైనా ఉండవచ్చు. ఒకవేళ రీసెర్చ్‌కి పోతే మనకి కావలిసిన దానికి రీసెర్చ్ చెయ్యాలి. తనకు వ్యక్తిగతంగా ఇష్టం ఉన్న సబ్జెక్ట్‌లో రీసెర్చ్ చేయకూడదు. ఫండమెంటల్ రీసెర్చ్, అప్లైడ్ రీసెర్చ్ ఉంటుంది కాని మనం నీడ్ బేస్డ్ రీసెర్చ్ చేయాలి. అగ్రికల్చర్ ఒక్కటే చెయ్యాలా, లైవ్ స్టాక్ చెయ్యా లా, రెండూ చెయ్యాలా ఏది లాభం ఉంటుంది, ఏది నష్టం ఉంటుందని ఆలోచించాలి. గొర్రెలు, మేకలు ఫార్మ్స్‌లో మాంసం ధర కేజీ రూ.500, బ్రాయిలర్ ఇండస్ట్రీ వచ్చాక ఈ ధరలు తగ్గాయి, లేకపోతే ధర చాలా ఎక్కువగా ఉంటుంది. గ్రామాలలో మేకలను బంజరు భూములలోకి మేతకు తీసుకెళ్లేవారు, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. వీటి పెంపకానికి రెయిన్ సిస్టమ్, ఇన్‌టెన్సివ్ సిస్టమ్, సెమి ఇన్‌టె న్సివ్ సిస్టమ్, వీటి కోసం ప్రయోగాలు చేయాలి. ఏ విధంగా చేస్తే లాభాలు వస్తాయో ప్రయోగాలు చేసి రైతులకు చెప్పే

ప్రయత్నాలు చేయాలి. అగ్రికల్చర్ ల్యాబరేటరీ నుండి భూమి వరకు, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ రైతులవద్దకు వెళ్లి వారికి ఏది అవసరమో దాని గురించి తెలియజేయాలి. వీటి గురించి బాగా ఆలోచనలు చేయండి.

4.00 సా. కానీ ఇప్పుడు గవర్నమెంటు పాలసీ ప్రకారం బంజరు భూములు లేవు, అడవులు లేవు కాబట్టి పశువులు మేతకి పోయే అవకాశం లేదు. మరి వీటిని ఎలా పెంచాలి? రెయిన్ సిస్టమా, ఇంటెన్సివ్ సిస్టమా లేక సెమి-ఇంటెన్సివ్ సిస్టమా, ఏది అడాప్ట్ చేసుకోవాలో ఆలోచించాలి. ఎంత ఖర్చవుతుంది, ఎంత రాబడి వస్తుందనే దాంట్లో తప్పకుండా కొన్ని ప్రయోగాలు చేయాలి. ఏది అవసరమైతే అది చేయాలి. రైతులకు లాభం వచ్చే ప్రయత్నం చేయాలి. వ్యవసాయానికి సంబంధించి from lab to land అనే సూత్రీకరణ ఒకటి ఉంది. అంటే లేబరేటరీలో చేసే ప్రయోగాల వల్ల రైతుకు లాభం చేకూరాలి. ఇది చాలా బాగా పని చేయవలసిన అవసరం ఉంది. ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌గా ఉన్న వ్యక్తి సబ్జెక్టు మేటర్‌లో స్పెషలిస్టుగా ఉంటే రైతులకు ప్రయోజనం కలుగుతుంది. ఏ పంట వేసుకోవాలో రైతుకు వివరంగా చెప్పాలి. మూడు, నాలుగు దశాబ్దాల క్రింద మనం ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకునే పరిస్థితి ఉండేది. కానీ గ్రీన్ రెవల్యూషన్ మరియు ల్యాబ్ టు ల్యాండ్ ప్రోగ్రాము వల్ల నేడు మనం ఎగుమతి చేసే స్థాయికి వెళ్లడం జరిగింది. రీసెర్చ్ మీద, ఎక్స్‌టెన్షన్ మీద దృష్టి సారించాలి.

అమెరికాలో నాకు నచ్చింది ఒకటి ఏమంటే – అక్కడ ప్రతి సిటీలో స్కూల్ డిస్ట్రిక్ట్ ఉంటుంది. ఆ ఏరియాలో ఉన్న వాడు ఆ పర్టిక్యులర్ స్కూల్‌లోనే చదవవలసి ఉంటుంది. వేరే స్కూల్‌కి పోవడానికి వీలు లేదు. హైదరాబాదు లాంటి పెద్ద సిటీలలో రెండు, మూడు పెద్ద స్కూల్స్ ఉంటాయి. 20, 30 కిలోమీటర్లు పోవలసి ఉంటుంది కాబట్టి స్కూల్ డిస్ట్రిక్టులని పెడితే పేరెంట్స్ గానీ, మిగతా వారు కానీ చాలా శ్రద్ధ చూపెడతారు, కాన్‌సెంట్రేట్ చేస్తారు. అక్కడ ఉన్న వాళ్లు అక్కడే చదువుకోవలసి వస్తుంది కాబట్టి అది ఖచ్చితంగా ప్రైమరీ ఎడ్యుకేషన్‌కి దోహదపడుతుంది. మనలాగా ఉదయం నుంచి సాయంత్రం వరకు చదివి మెడికల్ లేదా ఇంజినీరింగ్ కాలేజీలో సీటు తెచ్చుకోవాలని ఉండదు. అమెరికాలో ప్రతి స్టూడెంట్ యొక్క యాప్టిట్యూడ్ ఏమిటో తెసుసుకునే ప్రయత్నం చేస్తారు. స్పోర్ట్స్, ఆర్ట్స్, డ్యాన్స్, మ్యూజిక్... ఏదైనా కావచ్చు, వాడికి ఏది ఇంట్రెస్ట్ ఉంటే అందులోనే వేస్తారు. మనిషి తనకున్న యాప్టిట్యూడ్‌ని బట్టి ఫీల్డ్‌ని ఎంచుకుంటే అందులో మంచిగా నేర్చుకుంటాడు, రాణిస్తాడు కూడా. వాడికి ఇంట్రెస్ట్ లేని దాంట్లో వేస్తే తల్లిదండ్రులకు నష్టమని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: విద్యలో అనేకమైన అంశాలున్నాయి. ప్రతి ఒక్కరూ సేమ్ సబ్జెక్టుపై మాట్లాడడం వల్ల రిపీట్ కావడం లేదా? కాబట్టి డిఫరెంట్ ఇష్యూస్ వచ్చేలా మాట్లాడండి. అది కూడా పది నిముషాలలో పూర్తి చేయాలి.

డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి (స్థానిక సంస్థలు – నిజామాబాద్): అధ్యక్షా, నాకు ఈ విద్యా వ్యవస్థ మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తన కలల ప్రోగ్రామైన కెజి టు పిజిని ముఖ్యమంత్రిగారు ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టడం జరిగింది. మంచి విద్యావేత్త అయిన డెప్యూటీ సియం గారు నేడు విద్యాశాఖా మంత్రిగా ఉండడం మన తెలంగాణాకి మంచి పరిణామమని నేను భావిస్తున్నాను. ఈ స్టాటిస్టిక్స్, ఎగ్జిస్టింగ్ సిస్టం లోతుకి పోకుండా, అసలు విద్యా విధానం ఎలా ఉండాలి, ఏ సంస్కరణలు తీసుకొస్తే బాగుపడుతుందో ఆలోచించవలసిన అవసరం ఉంది. విద్యకి సంబంధించి మన బడ్జెటులో ప్లాన్ మరియు నాన్ ప్లాన్ క్రింద రూ.11,000కోట్లు కేటాయించారు. ఇది మొత్తం బడ్జెటులో 8శాతం. అంత పెద్దమొత్తంలో పెట్టినా కూడా అనుకున్న స్థాయిలో ఫలితాలు తీసుకురాలేకపోవడం అన్నది ప్రధాన సమస్య. ఇంతకు ముందు చాలా మంది సభ్యులు మాట్లాడుతూ ఏమన్నారంటే – ఈరోజు ప్రైవేటు విద్యా సంస్థలతో ఎలా తట్టుకోవాలో ఆలోచించాలని అన్నారు. నేను ఏమంటున్నానంటే, ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా ఈరోజు విద్యా వ్యవస్థలో గానీ వైద్యంలో గానీ ప్రైవేటు సెక్టారు లేకుండా కేవలం ప్రభుత్వ

సెక్టారులోనే నడపడం వీలు కాదని నేను భావిస్తున్నాను. ప్రైవేటు సెక్టారు అవసరం ఖచ్చితంగా ఉంది.

ఈరోజు 50శాతం విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లోనే చదువుతున్నారు. ప్రైవేటు సెక్టారులో పాఠశాలలు ప్రారంభించకూడదనే రూల్ఏమీ లేదు. అఫీషియల్‌గా మనం వాళ్లకి అనుమతులు ఇస్తున్నాం. గవర్నమెంటు స్కూల్స్‌లో వాతావరణం బాగాలేదు, ప్రైవేటు స్కూల్స్‌లో చాలా బాగా ఉందని చాలా సభ్యులు మాట్లాడారు. నేను దానికి భిన్నంగా నేను అంటున్నదేమంటే – చాలా మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ బాగా ఉన్నాయి. ఈరోజు గవర్నమెంటు స్కూల్స్‌లో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ ఉన్నాయి. పోటీ పరీక్షల్లో కూడా 50శాతం మంది అభ్యర్థులు గవర్నమెంటు స్కూల్స్‌లో చదివిన వాళ్లే విజయం సాధిస్తున్నారు. నేను నిజామాబాదులో ఒక ప్రైవేటు హైస్కూలు చూశాను, ఒక డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో హైస్కూలు నడుపుతున్నారు. వాళ్లకి పార్కింగ్ ప్లేస్ లేదు, ప్లేగ్రౌండు లేదు. అసలు బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చరే లేదు. మనకి ఎక్కడ సమస్య ఉందంటే monitoring system is totally lacking. ప్రభుత్వపరంగా ఎన్ని డబ్బులు ఖర్చు పెట్టినా, విద్యార్థి స్కూల్‌కి వస్తున్నాడా లేదా చెక్ చేసే మానీటరింగ్ సిస్టం లేదు.

టీచర్ టైముకి వస్తున్నాడా, కరిక్యులమ్ ఏమిటి, నెలకి ఎన్ని రోజులు ఆయన సబ్జెక్టు చెబుతున్నాడో మానీటరింగు లేదు. ప్రైవేటు సెక్టారులోనైతే స్కూల్స్ కనీస మౌలిక సదుపాయాలు లేకుండా నడుపుతున్నారు.

ఇప్పుడున్న విద్యా విధానంలో ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ఉన్నాయి. మాదగ్గర ఒక అప్పర్ ప్రైమరీ స్కూలుంది. అక్కడ 48మంది విద్యార్థులున్నారు. వాళ్లకి ఇద్దరు పండితులు, ఒక మేథ్స్ టీచర్, ఒక సైన్స్ టీచర్ ఉన్నారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు మొత్తం స్ట్రీమ్ లైన్ చేసి చిన్న విలేజ్‌లో వీలు కాకుంటే పెద్ద విలేజ్‌లో ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న వాటన్నింటినీ మెర్జ్ చేసి దానికి కరెక్టుగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇచ్చి మంచి టీచర్లను పెడితే ప్రభుత్వ సెక్టారులో మంచి విద్యా విధానం తీసుకరావచ్చని నేను భావిస్తున్నాను. ప్రైవేటు సెక్టారులోని స్కూల్స్‌కి ఎక్కువ మంది విద్యార్థులు పోవడానికి కారణం ఏమంటే అక్కడ ప్రీ స్కూల్‌లో నర్సరీ, ప్లే స్కూల్‌లో పిల్లల్ని జాయిన్ చేయించుకుంటున్నారు. ఇంగ్లీష్ మీడియం ఖచ్చితంగా అక్కడ ఉంటుంది. చాలా మంది ప్రైవేటు స్కూల్స్ వాళ్లు ట్రాన్స్‌పోర్టేషన్ ఫెసిలిటీ ఇస్తున్నారు. పిల్లల్ని ఇంటి దగ్గర నుంచి తీసుకొని పోయి మళ్లీ సాయంత్రం సేఫ్‌గా ఇంటి దగ్గర వదిలిపెడుతున్నారు కాబట్టి తల్లిదండ్రులకు వాళ్ల మీద నమ్మకం కలుగుతోంది. వీటన్నింటినీ అడ్రస్ చేస్తే ప్రభుత్వ సెక్టారులో కూడా ప్రైమరీ స్కూల్ సిస్టం బలోపేతం చేయవచ్చు. ఈ స్కూల్ మానీటరింగు సిస్టంలో స్థానిక ప్రజా ప్రతినిధులైన సర్పంచులను, యంపిపి లను భాగస్వాములను చేస్తే బాగుంటుంది.

ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు ఇంజినీరింగు పాసైన విద్యార్థులు చాలా మంది పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు అప్లై చేస్తున్నారు. చదువుకున్న చదువుకి చేస్తున్న ఉద్యోగానికి సంబంధం లేని విద్యా వ్యవస్థని అమలు చేస్తున్నాం. యస్‌యస్‌సి వరకు ఓ.కే., పర్సనాలిటీ డెవలప్‌మెంటుకి ఆవిద్య ఉపయోగుడుతుంది. యస్‌యస్‌సి తర్వాత మాత్రం మన దేశానికి, మన రాష్ట్రానికి ఉపయోగుడే విద్య ఉండాలి. టియస్–ఐపాస్ అనే ఇండస్ట్రియల్ పాలసీని తీసుకొచ్చాం. శ్యామ్‌సంగ్ సెల్ ఫోన్ సంస్థ పార్ట్స్ అసెంబ్లింగ్ యూనిట్‌ను ఇక్కడ పెడుతున్నట్లు మేము పత్రికలలో చదివాం. దానికి సంబంధించిన మ్యాన్ పవర్ మన దగ్గర లేదు. వ్యవసాయానికి సంబంధించి ఎన్నో యంత్ర పరికరాలున్నాయి. ట్రాక్టర్ మెకానిక్స్ లేరు. గృహ నిర్మాణానికి సంబంధించిన ప్లంబర్స్, ఎలక్ట్రీషన్స్ లేరు. యస్‌యస్‌సి తర్వాత పై చదువులు చదువుకోలేని వారిని సెమి–స్కిల్డ్ మ్యాన్ పవర్‌గా తయారుచేయడానికి ప్రత్యేకంగా కాలేజీలు ప్రారంభిస్తే బాగుంటుంది. అవసరాన్ని బట్టి మ్యాన్ పవర్‌ని ప్రొడ్యూస్ చేసుకోవలసిన ఆవశ్యకత మనకుంది, ఆ దిశలో ప్రభుత్వం ఆలోచిస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

యూనివర్శిటీల పరిస్థితి చాలా దురదృష్టకరం. 100 top world universities ని తీసుకుంటే, తెలంగాణాలోనే కాదు, ఈవెన్ భారతదేశంలో ఒక యూనివర్శిటీ కూడా

మొదటి వందలో లేకపోవడం దురదృష్టకరం. The aim of Universities is to produce experts. Most of the students బయటకు వచ్చిన తర్వాత ఏమవుతున్నారంటే .. Jack of all trades and master of none గా తయారవుతున్నారు. చదువుకున్న చదువుకి, చేసే పనికి సంబంధం లేకుండా పోయింది. Research work is zero. ఒక డిగ్రీ తర్వాత పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌లో యూనివర్శిటీ లెవెల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో ఒక చిన్న ఫీల్డ్ తీసుకొని ఎక్స్‌పర్ట్స్‌ని ప్రొడ్యూస్ చేయగలిగితే వాళ్లు మన కంట్రీలోనే గాకుండా, తెలంగాణాలోనే గాకుండా మొత్తం గ్లోబల్ లెవెల్‌లో అమెరికా, జపాన్ దేశాలతో కాంపిటీషన్‌లో ఇన్వాల్వ్ అయి మనుగడ సాధించే అవకాశం ఉంది. కాబట్టి యూనివర్శిటీలలో ఎక్స్‌పర్ట్స్‌ని ప్రొడ్యూస్ చేసే అవకాశం ఉండాలి. దీనికి స్టాండర్డ్స్ చాలా పెరగాలి. పదో తరగతి లేదా ఐదో తరగతి పిల్లవాడు ఒక వారం రోజులు స్కూల్‌కి రాకపోతే ఒక డాక్టర్ సర్టిఫికేట్ ప్రొడ్యూస్ చేయమనో లేక తల్లిదండ్రులు ఎక్స్‌ప్లెనేషన్ ఇవ్వాలనో అడుగుతున్నారు. కానీ దురదృష్టం ఏమంటే యూనివర్శిటీలో విద్యార్థి ఒక నెల రోజు పోకపోయినా అడిగేవారు లేరు. అంటే Standards are very low. International standars కాదు కదా, National standards కూడా లేవు. నిజానికి ఈ యూనివర్శిటీలను ప్రభుత్వం చాలా ఇంప్రూవ్ చేయవలసిన అవసరం ఉంది. గ్లోబలైజేషన్‌లో మన యూనివర్శిటీలను ఇంటర్నేషనల్ యూనివర్శిటీలతో టైఅప్ చేసుకుంటే బాగుంటుంది. ఇంటర్నెట్ వచ్చింది కాబట్టి అన్ని యూనివర్శిటీలలో ఈ-లైబ్రరీలు పెట్టి డెవలప్ చేస్తే కమ్యూనికేషన్, లిటరేచర్ విద్యార్థులకు అందుబాటులో ఉంటుంది. విద్యార్థులు బుక్కులు కొనవలసిన అవసరం ఉండదు.

ప్రతి యూనివర్శిటీలో ఒక పెద్ద ఈ- లైబ్రరీ పెట్టి , హాస్టల్స్‌లో వై-ఫై సదుపాయం కల్పించి యూనివర్శిటీ విద్యను బలోపేతం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. యూనివర్శిటీ నుంచి మన విద్యార్థులు బయటకు వస్తే, వాళ్లు మన దేశ ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలి కానీ ఇక్కడ పని చేయకుండా వేరే దేశాలకు వెళ్లి పని చేస్తున్న పరిస్థితి ఉంది. నేర్చుకున్న చదువుకి చేస్తున్న ఉద్యోగానికి సంబంధం లేని పరిస్థితి ఉంది. దీన్ని సమగ్రంగా మార్పు చేసుకుంటే లాంగ్ రన్‌లో దేశానికి, మన తెలంగాణ రాష్ట్రానికి ఉపయోగపడుతుందని భావిస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను, జై తెలంగాణ !

శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి (స్థానిక సంస్థలు – మహబూబ్‌నగర్): అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దేశంలో అక్షరాస్యతలో మనం 32వ స్థానంలో ఉన్నామని అందుబాటులో ఉన్న డేటా ప్రకారం చెబుతున్నారు. 15 సంవత్సరాల లోపున్న పిల్లలందరూ కూడా ఈరోజు ప్రభుత్వం తీసుకున్న చర్యల మూలంగా స్కూల్స్‌కి పోతున్నారు. అక్షరాస్యత లేని వాళ్లంటే 70 సంవత్సరాలు, 80 సంవత్సరాలు దాటిన వ్యక్తులు, వృద్ధులు ఉండవచ్చు. ఆవిధంగా లెక్కలోకి తీసుకుంటే మన రాష్ట్రం కూడా ముందు ఉందని చెప్పాలి. అయినా కూడా క్వాలిటేటివ్ ఎడ్యుకేషన్ ఇవ్వలేని పరిస్థితి కనిపిస్తోందని మనం యాక్సెప్ట్ చేయవలసి వస్తోందని గౌరవ సభ్యులు చెబుతున్నారు. వాస్తవానికి గవర్నమెంటు స్కూల్స్‌లో ట్రెయిన్డ్, టెస్టెడ్ టీచర్స్ ఆధ్వర్యంలో మంచి నాణ్యత గల విద్యను అందించవలసిన బాధ్యత మన గవర్నమెంటు మీద ఉంది, అలాగే టీచర్స్‌గా పని చేస్తున్న వాళ్లమీద ఉంది. వాళ్లు చెప్పలేక కాదు, గొప్పగా చెబుతున్నారు. ప్రైవేటు స్కూల్స్‌తో కంపేర్ చేసుకుంటే, గవర్నమెంటు స్కూల్స్‌లో ట్రెయిన్డ్ టీచర్స్, టెస్టెడ్ టీచర్స్ పాఠాలు చెబుతున్నారు.

ఇక్కడ టీచర్స్‌ని నిందించడం గానీ, వాళ్లు పాఠాలు చెప్పడం లేదని నేను ఆరోపించడం లేదు. ఇక్కడ కొంత యాజమాన్య లోపం కనబడుతోంది. సూపర్‌విజన్ సరిగా లేదు. ఎంఇఓలు, డెప్యూటీ డిఇఓలు చాలా తక్కువ మంది ఉన్నారు. ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో మండల్ స్కూల్స్‌ని చూస్తే ఒక హెడ్ మాస్టర్‌ని ఎంఇఓగా అదనపు ఛార్జ్ ఇచ్చి పెట్టారు. ఒక హెడ్ మాస్టర్‌ని ఇన్‌ఛార్జ్‌గా పెట్టినపుడు మరి అక్కడ ఉన్న స్కూల్ బాధ్యత ఎవరు తీసుకోవాలి? అక్కడ ఉన్న సీనియర్ టీచర్‌కి హెచ్.యం. బాధ్యతలు అప్పజెప్పినట్లయితే... ఇది నా స్కూల్, నా పిల్లలు, గొప్పగా బాగు పడాలనే

భావనతో పని చేయడానికి అవకాశం ఉంది. ఈదిశగా ప్రభుత్వం ఆలోచిస్తుందని నేను భావిస్తున్నాను. గౌరవ డెప్యూటీ సియం గారు గతంలో విద్యాశాఖ మంత్రిగా పని చేశారు, విద్యకి సంబంధించి వారికి సుదీర్ఘమైన అనుభవం ఉంది. వారి ఆధ్వర్యంలో ఈరాష్ట్రంలో మంచిగా విద్యా వ్యవస్థ నడుస్తుందని నేను ఆశిస్తున్నాను. చిన్న చిన్న విషయాలను గ్రహించి సరి చేసినట్లయితే ఉన్న ఉపాధ్యాయుల తోటే క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వడానికి వీలవుతుంది. ఎడ్యుకేషన్‌ను ఐదు భాగాలుగా చేశారు.

ఈరోజు టెక్నికల్ ఎడ్యుకేషన్ బాగా లేదు, నాణ్యమైన విద్యను అందించడం లేదని అంటున్నారు. ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో వాళ్లకి బేసిక్స్ బాగా నేర్పిస్తే భవిష్యత్తులో ఇబ్బంది ఉండదు. ప్రపంచ స్థాయిలో మన వాళ్లని గుర్తించడం లేదు, ఎక్కువ కాలేజీలు వచ్చాయి, క్వాలిటీ లేదని చెబుతున్నారు.

ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పూర్తిగా బాధ్యత తీసుకొని వాళ్లకి ఏమి అవసరం ఉంది, వాళ్లకి ఏమి పరిజ్ఞానం ఉంది, బేసిక్స్ ఎంతవరకున్నాయి, దేని మీద ఇంట్రెస్ట్ ఉంది, ఏ సబ్జెక్టులో ఆసక్తి చూపిస్తున్నాడో అక్కడ ఉన్న టీచర్స్ గ్రహించి, పేరెంట్స్‌కి కూడా కొంత బాధ్యత ఉంటుంది కాబట్టి ఆవిషయాన్ని గ్రహించి ప్రోత్సహించినట్లయితే, వాళ్లకి ఆసక్తి వున్న సబ్జెక్టులో గొప్పగా ప్రావీణ్యత పొందడానికి అవకాశం ఉంటుంది. ఇంజినీరింగ్ కాలేజీలలో క్వాలిటీ లేదని చెబుతున్నారు. వాస్తవంగా లేకపోవచ్చు. నెంబర్ ఆఫ్ కాలేజెస్ వచ్చాయి. స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి విద్యార్థిని తీర్చిదిద్దినట్లయితే , వాళ్లకి క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇస్తే అది పైస్థాయికి వచ్చినపుడు ఉపయోగపడుతుంది. ఇంజినీరింగు విద్యలో మన దేశంలోనే కాదు, ప్రపంచ స్థాయిలోనే మనం క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇస్తున్నామనే విషయాన్ని అందరూ ఒప్పుకోక తప్పదు. ఎందుకంటే మన రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 25శాతం విద్యార్థులు ఐఐటి లలో సీట్లు సంపాదిస్తున్నారు. ఇక్కడ కూడా ప్రతిభ ఉన్న విద్యార్థులున్నారు, చాలా గొప్పగా ఉన్నారు. ఇదే టీచర్లు చెబుతున్నారు వాళ్లకి. మొక్కై వంగనిది మానై వంగునా అని మనం చెప్పుకుంటున్నాం కానీ ఈ స్టూడెంట్స్‌కి అవసరమైనవి చేయవలసిన బాధ్యత, ఆవశ్యకత ఎంతైనా ఉందని మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. మంత్రిగారు కూడా ఆదిశలోనే మాట్లాడారు.

ఈ రోజు మన రాష్ట్రంలో 40,821 స్కూల్స్ నిర్వహించబడుతున్నాయి. 53శాతం విద్యార్థులు ప్రైవేటు స్కూల్స్‌లో చదువుతున్నారు. ఈ విద్యార్థులందరూ గొప్పగా లేకపోవచ్చు. ట్రెయిన్డ్ టీచర్స్ లేకపోయినా కొన్ని ప్రైవేటు స్కూల్స్ నడుస్తున్న మాట వాస్తవం. అయితే వాళ్లు ఖచ్చితంగా బాధ్యత తీసుకుంటారు. ఒకవేళ స్టూడెంటు పాస్ కాకపోతే, చదువు రాని పరిస్థితి ఉంటే, ఉద్యోగం వచ్చే పరిస్థితి లేకపోతే, పిల్లలు స్కూల్‌కి రారని బాధ్యతతో వాళ్లు చదువు చెబుతున్నారు. మంత్రిగారికి నా రిక్వెస్ట్ ఏమంటే – ఈ ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ట్రెయినింగ్ అవసరం ఉంది. సిసిఇ ప్యాట్రన్‌లో మూడు, నాలుగు సంవత్సరాలకు ఒకసారి తప్పకుండా సిలబస్ మార్పు చేయవలసిన అవసరం ఉంటుంది. మన స్టూడెంట్స్ దానికి కేపబుల్‌గా ఉన్నారు. ఆ టీచర్స్ కూడా నేర్చుకోవలసిన అవసరం ఉంది. పది, పదిహేను సంవత్సరాల అనుభవం ఉన్న టీచర్స్, ఎప్పుడో చదువుకున్నది, నేర్చుకున్నది రిపీట్ చేస్తే ఈ పోటీ యుగంలో వాళ్లు ఖచ్చితంగా అర్హులు కాకపోవచ్చు. వీళ్లకి ప్రభుత్వపరంగా ట్రెయినింగ్ ఏర్పాటు చేయవలసిన అవసరం, బాధ్యత ఉన్నదని మనవి చేస్తున్నాను. ప్రైవేటు స్కూల్స్‌లో ఏమి జరుగుతున్నదంటే – ట్రెయిన్డ్ ఉన్నా లేకపోయినా పిల్లలకి నాణ్యమైన విద్యను అందించడానికి ఎక్స్‌పర్ట్స్‌తో చెప్పిస్తున్నారు. డైట్‌లో పని చేస్తున్న లెక్చరర్స్‌తో, గవర్నమెంటులో పని చేస్తున్న గొప్ప వాళ్లను తీసుకొచ్చి చెప్పించుకుంటున్నారు.

మన గవర్నమెంటులో ఉన్న ఉపాధ్యాయులకు ఖచ్చితంగా ట్రెయినింగ్ ఇవ్వవలసిన బాధ్యత ఉంది. ప్రభుత్వం ఉపాధ్యాయులను ఒక రిటెన్ టెస్టు ద్వారా నియమించడం జరుగుతోంది. అలాంటపుడు టీచింగ్ స్కిల్స్ రావడం కష్టమవుతుంది. కాబట్టి డెమో కూడా చూడవలసిన అవసరం ఉంది. అయితే ఇంత పెద్ద సిస్టంలో వేలాది మంది టీచర్స్ ఉన్నప్పుడు డెమో చూడడం వాస్తవంగా కొంచెం కష్టమే. కానీ క్వాలిటీ ఎడ్యుకేషన్ రావాలంటే ఒకపద్ధతిని ఏర్పాటు చేసుకొని డెమో టెస్టులు నిర్వహించాలి. ఎందుకంటే ఒక క్యాండిడేట్

రిటెన్ టెస్టులో బాగా చేస్తాడు, సెలెక్షన్ అయిపోతుంది. కానీ అతనికి టీచింగ్ మీద శ్రద్ధ ఉండదు. జీవనం కోసం వచ్చిన ఉద్యోగం చేయాలి కాబట్టి చేస్తాడు, అటువంటి వాళ్లు కూడా ఉన్నారు. అపార అనుభవం ఉన్న ఉప ముఖ్యమంత్రి గారు నేడు విద్యాశాఖామంత్రిగా ఉన్నారు కాబట్టి ఈ విషయంపై ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేసి, టీచర్స్ సెలెక్షన్‌లో మార్పు తీసుకొస్తే చిన్న స్కూల్స్‌లో చదివే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని నేను భావిస్తున్నాను.

**4.20 సా.** అధ్యక్షా, గొప్పగా అయినట్లయితే ముందు ఇంత ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకుండా ఉంటుందని తెలియజేస్తున్నాను. సిబిఎస్ఈ, ఐసిఎస్ఈ తో పాటు సిసిఈ ప్యాట్రన్ మన పాఠశాలల్లో ప్రవేశపెట్టడం జరిగింది. అందులో ప్రాజెక్టులు తప్పనిసరిగా చేయాల్సిన అవసరం ఉంటుంది. ఇంతకుముందు చెప్పినట్లుగా విద్యార్థుల, ఉపాధ్యాయుల రేషియో ప్రైమరీ పాఠశాలల్లో 30:1, అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో 35:1, ఉన్నత పాఠశాలల్లో 40:1గా ఉంది. అందుకని ఈ సిసిఈ ప్యాట్రన్‌లో ప్రాజెక్టులు చేయాలంటే ఖచ్చితంగా ఈ రేషియో నెంబరును తగ్గించాల్సిన అవసరం ఉందని భావిస్తున్నాను.

ఇంతమంది విద్యార్థుల్లో కొంతమంది పట్టుదల ఉన్నటువంటి విద్యార్థులను గుర్తించి వారికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇచ్చినట్లయితే ఎవరెస్ట్ శిఖరం ఎక్కినటువంటి పిల్లల్లాగా మిగతా పిల్లలు తయారవుతారని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎంఎన్‌సిల్లో పని చేస్తున్నటువంటి నిష్ణాతులను ఇంజనీరింగ్ కళాశాలల్లోకి, ప్రైవేటు పాఠశాలల్లోకి తీసుకువచ్చి ఆ కళాశాలల్లోని విద్యార్థులకు సాఫ్ట్‌స్కిల్స్ నేర్పిస్తున్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అటువంటివి చేయాల్సిన ఆవశ్యకత ఉందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ప్రైవేటు పాఠశాలల్లో ప్లేస్కూల్స్ పెట్టినట్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్లేస్కూల్స్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2015-16లో దాదాపు 17,826 టాయ్‌లెట్స్ నిర్మించారని అన్నారు.

అలాగే ప్రభుత్వం నిధులు పెంచి ఇంకా అవసరమైనటువంటి మౌలిక వసతులు, టాయ్‌లెట్స్‌లను కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్లోబలైజేషన్ అయిన తరువాత ఇంగ్లీష్ మీడియం తప్పనిసరి అయింది. కాబట్టి, తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఉపాధ్యాయులందరికి కూడా ఇంగ్లీష్ మీద శిక్షణను ఇప్పించినట్లయితే ప్రభుత్వ పాఠశాలల్లో చదివేటువంటి విద్యార్థులందరికీ న్యాయం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

60 మందికంటే తక్కువ విద్యార్థులున్నటువంటి పాఠశాలలు 12,178 ఉన్నాయి. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి. వారు 20 నుండి 24 సబ్జెక్ట్స్ చెప్పాల్సిన పరిస్థితి ఉంది. అందులో ఎవరో, ఒకరు పాఠశాలకు హాజరు కానట్లయితే ఇతర ఉపాధ్యాయునిపై చాలా భారం పడుతుంది. ఒక్కొక్కసారి ఏదైనా పండుగ వస్తే ఇద్దరు ఉపాధ్యాయులు కూడా పాఠశాలకు రాకపోతే పిల్లలకి న్యాయం ఏమీ జరగదు. అలాగే ఒక్కొక్క పాఠశాలలో కనీసం 250 నుండి 300 మంది వరకు విద్యార్థులు ఉండే విధంగా చర్యలు చేపడితే బాగుంటుందని అనుకుంటున్నాను. ఎందుకంటే పాఠశాలల్లో కొన్ని క్లబ్ యాక్టివిటీస్ కూడా చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ లెక్కల ప్రకారం వేతనాలే కాకుండా ఒక్కొక్క విద్యార్థి మీద రూ.5,570/- ఖర్చవుతుంది. వేతనాల ద్వారా రూ.31,968/- ఖర్చవుతుంది. మొత్తంగా చూసినట్లయితే దాదాపుగా రూ.37,538/-లు ఖర్చు పెడుతున్నట్లుగా కనిపిస్తుంది.

ప్రైవేటు పాఠశాలలు పుట్టగొడుగుల్లాగా వస్తున్నాయి. వారు ఫీజుల పేరిట చాలా సంపాదించుకుంటున్నారని అంటున్నారు. అది నిజంగా కూడా వాస్తవం. అయితే ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఒక్కొక్క విద్యార్థికి రూ.35వేల నుండి రూ.1.20లక్షలకు ప్రభుత్వం ఫీజు నిర్ణయిస్తుంది. అదేవిధంగా ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థి మీద రూ.37,538/-లు ఖర్చు చేస్తున్నామని అంటున్నప్పుడు, ప్రైవేటు పాఠశాలల్లో కనీసం లక్షరూపాయల నుండి నాలుగు,

ఐదు లక్షల వరకు వసూలు చేస్తున్నారు. ఇటువంటి పెద్ద మొత్తంలో వసూలు చేసేటువంటి ఫీజులను కంట్రోల్ చేస్తూ ప్రభుత్వం మాదిరిగా ప్రైవేటు వారు కూడా ఫీజులు వసూలు చేసేవిధంగా ప్రభుత్వం ఒక చట్టం చేస్తూ ఈ ఫీజుల విషయాన్ని కంట్రోల్ చేయాల్సిన ఆవశ్యకత ఉందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

నేను కల్వకుర్తి ప్రాంతం నుండి స్థానిక సంస్థల ద్వారా ఎమ్మెల్సీగా ఎన్నికయ్యాను. ఆమన్‌గల్ మండలంలో పది సంవత్సరాల క్రితం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం అయింది. అది చాలా పెద్ద మండలం కూడాను. అయినప్పటికీ, ఇప్పటికీ కూడా ఆ కళాశాలకి ప్రభుత్వ భవనం లేదు. జూనియర్ కళాశాల విద్యార్థులంతా కూడా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే చదువుకుంటున్నారు. దానివల్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు అలాగే కళాశాల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ ఏదైనా సహాయం చేయగలరని అడుగుతున్న సందర్భంలో నన్ను కూడా భూమి గానీ ఏదైనా సహాయం చేయగలరని కోరారు. ఎందుకీ సమస్య వచ్చిందంటే, గతంలో ఈ కళాశాలకి ప్రభుత్వం భూమి మరియు భవన నిర్మాణానికై రూ.70లక్షల నిధులు కూడా మంజూరు చేసింది. కానీ, అది కోర్టు గొడవలో ఉండి పెండింగ్ పడిపోయింది.కాబట్టి, ఆ కళాశాల భవన నిర్మాణానికి రెండు ఎకరాల భూమి ఇవ్వడానికి నేను ముందుకు వస్తున్నానని మీద్వారా గౌరవ ఉపముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలను పోల్చితే ప్రభుత్వ కళాశాలల్లో కూడా చాలా బ్రహ్మాండమైన ఫలితాలు వస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ కళాశాలల్లో దాదాపు 20శాతం ఫలితాలు మెరుగుపడ్డాయి. దానికి తోడు ఇంకా కొద్దిగా మౌలిక సదుపాయాల వృద్ధి చేసుకున్నట్లయితే, ఇంకా మంచి ఫలితాలు పొందవచ్చనేది మీద్వారా గౌరవ మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలు కాయకష్టం చేయకూడదనే ఉద్దేశ్యంతో వారి పిల్లలు మంచి ప్రైవేటు పాఠశాలల్లో గానీ, కళాశాలల్లో గాని చదివిపించాలని వారి పుస్తెలు కూడా అమ్మి పిల్లలకి అక్కడ ఫీజులు కడుతున్నారు.

In-time లో ఎంసెట్ లాంటివి కండక్ట్ చేయకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు ఇంజనీరింగ్ చదువుకోడానికి ప్రక్క రాష్ట్రాలైన చెన్నై, బెంగుళూరు లాంటి ప్రాంతాల్లోకి వెళుతున్నారు. అలాంటి పిల్లల తల్లిదండ్రులు వారికి ఉన్నటువంటి భూములను గానీ ఇతరత్రా వాటిని అమ్మి అక్కడికి వెళ్లి ఫీజులు కడుతున్నారు. కాబట్టి in-timeలో అడ్మిషన్స్ ప్రాసెస్ మొదలుపెట్టి కౌన్సిలింగ్ పూర్తి చేసినట్లయితే వారందరు మన తెలంగాణ రాష్ట్రంలోనే చదువుకునే వీలుంటుందని తమరి ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ వి. భూపాల్ రెడ్డి (స్థానిక సంస్థలు – మెదక్) : అధ్యక్షా, 2008–09లో ఒక జూనియర్ కళాశాలకి అనుమతి తీసుకున్నాను. దానిని ఐదారు సంవత్సరాలు ఉన్నత పాఠశాలల్లోనే నడపడం జరిగింది. కానీ కళాశాల విద్యార్థుల సంఖ్య పెరిగి దాదాపు రెండు వందలు వచ్చేసరికి ఉన్నత పాఠశాలలో నడపడానికి చాలా ఇబ్బంది అయింది. దాంతో 10వేల sft. తో కొత్త భవనం నిర్మాణం చేయడం జరిగింది. ప్రస్తుతం ఆ కళాశాలలో దాదాపు 2260మంది విద్యార్థులున్నారు. ఆ కళాశాలకి ప్రిన్సిపల్ మాత్రం ప్రభుత్వం ద్వారా అపాయింట్ చేయబడ్డారు.

మిగతా తొమ్మిది మంది కూడా కాంట్రాక్టు పద్ధతిలో ఉన్నటువంటి లెక్చరర్స్ మాత్రమే. అందులో ఇప్పటికీ 80శాతం ఫలితాలు వచ్చాయి. ఫలితాలు రాలేదని కాదు. అక్కడ అవసరమైనటువంటి కొంత మంది లెక్చరర్స్‌ని అపాయింట్ చేసినట్లయితే ఫలితాలు ఇంకా బాగుంటాయని తెలియజేస్తున్నాను. బాత్‌రూములు నిర్మించాము, విద్యార్థులకు మంచినీటి ఇబ్బంది రాకూడదని ఆర్‌ఓఆర్ ప్లాంటును కూడా నిర్మించడం జరిగింది. వాటిని క్లీన్ చేయడానికి కూడా ఎవరూ లేరు. కాబట్టి కనీసం ఆ సబ్జెక్ట్స్ చెప్పేటువంటి లెక్చరర్స్ మరియు వాచ్‌మేన్, స్వీపర్లను ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థపై సంక్షిప్త చర్చలో నన్ను భాగస్వామిని చేసినందుకు ప్రత్యేకంగా మీకు ధన్యవాదాలు. నేను 1968లో

గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని వెంటనే అదే సంవత్సరం ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చాను. బాగా కష్టపడి, ఇష్టపడి ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చాను. ఆ రోజుల్లో కమిట్‌మెంట్‌తో ఉన్నవారే ఉపాధ్యాయ వృత్తికి వచ్చేవారు. మొదటిసారి హైదరాబాద్‌లోని మిలటరీ పాఠశాలలో రెండు సంవత్సరాలు పని చేశాను. తరువాత వేరే చోటకి ట్రాన్స్‌ఫర్ అయింది. దాంతో అక్కడ అది వదిలివేశాను. తదుపరి 1971లో కరీంనగర్ జిల్లాలోని చొప్పదండిలో గణిత శాస్త్ర ఉపాధ్యాయునిగా జాయిన్ అయ్యాను. అప్పుడు తెలంగాణ ఉద్యమం ఉధృతంగా నడుస్తుంది. నేను అపాయింట్‌మెంట్ అప్పుడు, స్ట్రైక్‌లో పాల్గొనడం జరిగింది. 1971నుండి మొదలుకొని 2000 సంవత్సరం వరకు గణిత శాస్త్ర ఉపాధ్యాయునిగానే కొనసాగాను. ఏ ప్రమోషన్‌కి నోచుకోలేదు. కేవలం School Assistant (Mathematics)గా అన్ని సంవత్సరాలు పని చేసిన తరువాత చివరికి ఐదు సంవత్సరాల సర్వీసు మిగిలింది.

అప్పుడు హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లిలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయునిగా ప్రమోషన్ పొంది ఐదు సంవత్సరాలు ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించాను. ఇదంతా అకాడమిక్ కెరియర్. అప్పుడు గౌరవ ఉపముఖ్యమంత్రి శ్రీ కడియం శ్రీహరి గారు కెమిస్ట్రీ లెక్చరర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వారు అప్పుడు Federation of Andhra Pradesh Teachers Organisation(FAPTO)కు వరంగల్ జిల్లాకి ప్రాతినిధ్యం వహించేవారు. ఉపాధ్యాయ సంఘాలకు ఏ, ఏ సౌకర్యాలు కావాలి, ప్రమోషన్లు ఎలా ఉండాలనేటి దాంట్లో వారు మాకు మార్గదర్శకుంగా ఉండేవారు.

చిత్తశుద్ధితోని వారి నేతృత్వంలో తెగించి పోరాడి తెలంగాణను సాధించుకున్నాము. తెలంగాణ వచ్చిన తరువాత విద్యావ్యవస్థనంతా ప్రక్షాళన చేసి, వినూత్నమైన విధానాలతోటి, విప్లవాత్మకమైన మార్పులతోటి కొత్త విద్యావ్యవస్థ కావాలనే తలంపుతోటి గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు ఒక మంచి పుస్తకాన్ని రచించారు. దానిలో వారిచ్చినటువంటి వివరాలను పరిశీలించినట్లయితే, పాఠశాల విద్య, ఉన్నత విద్య, సాంకేతిక విద్యకు సంబంధించినటువంటి అంశాలను ఇచ్చారు. కానీ, నేను మాత్రం కేవలం పాఠశాల విద్యకు పరిమితమయ్యే మాట్లాడుతాను.

దేశంలో 29 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలున్నాయి. మొత్తంగా 36 కలుపుకొని ఉన్నట్లయితే, ఆ 36లో మన రాష్ట్రం 32వ స్థానంలో ఉంది. నాకు ఒకటి గుర్తుకు వస్తుంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని గట్టు అనే ప్రాంతంలో వంద శాతం అక్షరాస్యత చేయాలనే సంకల్పంతోటి ఒక సమావేశం నిర్వహించి విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువత అందరం ముక్త కంఠంతో శపథం పూనాము. కానీ, ఆరోజు నుండి ఎన్ని కార్యక్రమాలు నిర్వహించినా అక్షరాస్యత శాతంలో మాత్రం పురోగతి లేకపోయింది. 32వ స్థానం అంటే మంచి స్థానంలో ఉందని అనుకుంటున్నారేమో, కాబట్టి ఆస్థానం కొద్దిగా ఇబ్బంది కలుగుతుంది. నాకన్నా ఎక్కువగా శ్రీ కడియం శ్రీ హరి గారికే తెలుసు.

**4.40 సా.** ఇంత కష్టపడితిమి, ఇప్పటికి కూడా అక్షరాస్యత స్థాయి పెరగడం లేదాయె, దీని సంగతి ఏమిటనే మాట వస్తుంది. వారు పుస్తకంలో వ్రాసినటువంటి భాష్యం చూస్తూ ఉంటే, వారికి ఎంత కమిట్‌మెంట్ ఉన్నదనేది అర్థం అవుతుంది. ఈరోజు పాఠశాలలు ఈవిధంగా మారిపోతున్నాయని, ఎంతో ఆందోళన చెంది, దీనిని ఏవిధంగా గాడిలో పెట్టాలనే దృక్పథంతో ఈ వివరాలన్నింటిని కూడా పొందుపరచడం జరిగింది. దానిలో ప్రధానంగా పాఠశాలల సంఖ్య తీసుకుంటే, ప్రభుత్వ యాజమాన్యంలో పాఠశాలలు నడుస్తున్నాయి. కొన్ని పాఠశాలలు మాత్రం ప్రైవేటు యాజమాన్యంలో ఉన్నప్పటికీ కూడా ఎయిడెడ్ పద్ధతిలో పాఠశాలలున్నాయి. కొన్ని ప్రైవేటు యాజమాన్యంలో ఉన్నాయి. ఈరోజు కేవలం 29,351 పాఠశాలలు ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నాయి. ప్రైవేటు యాజమాన్యంలో ఉన్నటువంటి పాఠశాలల సంఖ్య చూసుకుంటే 21,470 ఉన్నాయి.

ప్రభుత్వ యాజమాన్యంలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య చూసుకుంటే 27.92లక్షలు. ప్రైవేటు యాజమాన్యంలో తక్కువ పాఠశాలలు ఉన్నప్పటికీ కూడా అందులో చదువుతున్న విద్యార్థుల సంఖ్య చూసుకుంటే

29.34లక్షలు. అంటే, పాఠశాలల సంఖ్య తక్కువ ఉన్నది. విద్యార్థుల సంఖ్యనేమో ఎక్కువ ఉన్నది. ప్రభుత్వ యాజమాన్యంలో పాఠశాలల సంఖ్య ఎక్కువ ఉన్నది. విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్నది.

కాబట్టి, దీనిని బట్టి అర్థం అయ్యేది ఏమిటంటే, ప్రభుత్వ యాజమాన్యంలో పాఠశాలల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ కూడా పిల్లలు మాత్రం ప్రభుత్వ పాఠశాలల్లో చేరడానికి జర ఇబ్బంది పడుతున్నారు. తల్లితండ్రులకి నమ్మకం కలగడం లేదు.

ఎన్నో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాము. ఇటు మధ్యాహ్న భోజనం న భూతో న భవిష్యత్ అనేవిధంగా సన్నబియ్యంతో భోజనం పెడుతున్నాము, ఉచితంగా రెండు జతల బట్టలు ఇస్తున్నాము, ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వ పాఠశాలల్లో బడిఈడు కలిగిన పిల్లలు ఎందుకు చేరడం లేదనేది విద్యాశాఖ మంత్రి గారి ఆవేదన. దీనిమీద పెద్దలందరు కూడా వారి, వారి సూచనలు ఇవ్వడం జరిగింది.

1956 కంటే ముందు తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలే. ప్రైవేటు యాజమాన్యంలో అసలు పాఠశాలలే లేవు. మొత్తం 99శాతం ప్రభుత్వ అజమాయిషీలోనే పాఠశాలలు కొనసాగుతూ వచ్చాయి. ఆరోజు శ్రీ చుక్కా రామయ్య, ప్రొఫెసర్ జయశంకర్ గారు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు. అటువంటి మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులందరు కూడా ఆనాడు ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చి, వారు ఉపాధ్యాయులుగా రాణించి, ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పడం వల్ల ఈరోజు మాలాంటి వారు ఈ స్థాయికి వచ్చారు.

ఆ రకంగా ఉన్నటువంటి విద్యావ్యవస్థ కూడా రాను, రాను కునారిల్లి పోయేటువంటి పరిస్థితి వచ్చింది. దానిని ప్రక్షాళన చేయడం కేవలం శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారితోనే అవుతుందని ప్రజలు నమ్ముతున్నారు. అందుకొరకే విద్యామంత్రి గారు నడుం బిగించారు. తదనుగుణంగానే ఈరోజు ఈ కార్యక్రమానికి పూనుకుంటున్నారు. వారు చేపట్టేటటువంటి సంస్కరణలకు పూర్తిగా సంపూర్ణమైన మద్దతు తెలుపుతున్నాము. ఈ కార్యక్రమాలు తీసుకున్నట్లయితే కొంత ప్రభుత్వ పాఠశాలల్ని బలోపేతం చేయడానికి అవకాశం ఉంటుంది.

ప్రాథమికోన్నత పాఠశాలలు ఏవైతే ఉన్నాయో, వాటిలో ప్రైమరీ సెక్షన్లను అన్నింటినీ కూడా కొనసాగిస్తూ 6వ, 7వ తరగతుల్లో ఉండేటువంటి విద్యార్థులను దగ్గరగా ఉండేటువంటి పాఠశాలలకు బదిలీ చేస్తామనే ప్రపోజల్ వచ్చింది. ఈ ప్రపోజల్ గతంలోనే వచ్చింది. అప్పుడు ప్రభుత్వం ఎందుకో ఉపసంహరించుకున్నది. ఈ ప్రపోజల్‌ని అప్పుడే మేము అందరం కూడా ఆహ్వానించడం జరిగింది. ఎందుకంటే, 6వ, 7వ తరగతులకు ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లు, ఇద్దరు భాషా పండితులుంటారు. వారు అక్కడ ఉండేటువంటి పిల్లల సంఖ్యతోటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 6వ తరగతిలో నలుగురు పిల్లలు, 7వ తరగతిలో ఐదుగురు పిల్లలు ఉండడం వల్ల బోధన చేయడంలో ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. కాబట్టి, దానిని క్లబ్ చేయాలనే ప్రతిపాదన మేము గతంలోనే చేయడం జరిగింది.

ఆ రోజు ఉపాధ్యాయ సంఘాలంటే, అకాడమిక్‌లో మేమే involve అయ్యేటువంటివారిమి. ఉపాధ్యాయులకి కావాల్సిన సదుపాయాల గురించి మేమే నివేదించేవారిమి. కాబట్టి, పాఠ్యపుస్తకాలు ఎలా ఉండాలి? వాటిలో ఏ ఏ తరగతుల్లో ఏ ఏ అంశాలుండాలి అనేటువంటిది సవివరంగా వివరించేటువంటి భావన ఉండేది. ఆరోజు ఉన్నటువంటి ఉపాధ్యాయ సంఘాల వారికి బాగా తెలుసు. తెలంగాణ రాష్ట్రంలో 1970 వరకు కేవలం ఒకే ఒక ఉపాధ్యాయ సంఘం ఉండేది. ఆ ఉపాధ్యాయ సంఘం ద్వారా సరియైనటువంటి రీతిగా మార్గదర్శకం చేసేటువంటి మహనీయులందరు కూడా ఆ సంఘంలో సభ్యులుగా ఉన్నారు. శ్రీ వి.పి. రాఘవ చారి గారు గతంలో ఎమ్మెల్సీగా పని చేశారు. గతంలో ఉన్నటువంటి శ్రీ శ్యాంసుందర్ గారు గణితం బోధిస్తూ ఉంటే, inspection అధికారి కూడా ఉపాధ్యాయ సంఘానికి నాయకుడా అనేటువంటి రీతిగా ఉండేది.

ఆరోజు ఉపాధ్యాయ సంఘాలకు నాయకుడు కావాలంటే, మంచి నిష్ణాతుడు అయినటువంటి వాడు, బోధనా పటిమ ఉండేటువంటి వారు నాయకుడిగా ఉండేవారు. అకాడమిక్‌గా మంచి excellentగా ఉండేటువంటి వారు ఉపాధ్యాయ సంఘ నాయకులుగా ఉండేవారు. కాబట్టి, ఆ రకమైనటువంటి భావన వచ్చే రీతిగా విద్యావ్యవస్థలో సమూలమైనటువంటి మార్పులు తీసుకురావాలి.

అప్పర్ ప్రైమరీ తరగతులకు ఇంగ్లీషు గానీ, సామాన్య శాస్త్రం గానీ, గణిత శాస్త్రం గానీ బోధించేటువంటి ఉపాధ్యాయులందరినీ కూడా దగ్గరగా ఉన్నటువంటి పాఠశాలల్లో చేర్చడం జరిగింది. ఇక్కడ ఉన్నటువంటి ఇబ్బంది ఏమిటంటే, దగ్గర ఉన్నటువంటి ఉన్నత పాఠశాల ఏదైతే ఉన్నదో, ఐదు కిలోమీటర్లకు పైబడి ఉన్నటువంటి పాఠశాలలు కూడా ఉన్నాయి. అటువంటి పాఠశాలలకి వెళ్లేందుకు సర్వ శిక్ష అభియాన్ ద్వారా, అదేవిధంగా సంక్షేమ శాఖ ద్వారా రవాణా సౌకర్యాలు కల్పిస్తూ వారికి సరైనటువంటి ఛార్జీలు ఇస్తూ వారిని ప్రక్క పాఠశాలలకు పంపించేటువంటి ఏర్పాటు చేశాం. కాబట్టి మీరు పెట్టినటువంటి సంస్కరణలకు సంపూర్ణంగా మద్ధతు ఇస్తూ దానిని స్వాగతిస్తున్నాము.

ఏదేమైనా సంస్కరణలు తీసుకురావాలి, ప్రభుత్వ పాఠశాలలన్నీ ప్రక్షాళన జరగాలి. కాబట్టి, మా పాఠశాలలు కూడా బాగా రాణిస్తున్నాయనే అనేటువంటి భావనతో ఉపాధ్యాయులంతా ఉన్నారు. కాబట్టి ఉపాధ్యాయులు పని చేయడం లేదనే మాటకు మాత్రం నేను ఒప్పుకోను. మంచి నిష్ణాతులను తయారు చేశాం. మంచి గుర్రాలను తయారు చేశాం. గుర్రాలున్నాయి, కానీ స్వారీ చేయడానికి రౌతు లేడు.

రౌతు బాగుంటే, గుర్రం ఎందుకు నడువదు? అందుకని, రౌతు సరిగ్గా ఉండేటువంటి ప్రక్షాళన జరగాలి. పరిపాలనలో మార్పులు తీసుకువస్తే మేమే ఆహ్వానిస్తున్నాము. ఎటువంటి అడ్మినిస్ట్రేషన్ తీసుకువస్తారో, తీసుకురండి. దానికి మేము సిద్ధంగా ఉన్నాము. కానీ మా పాఠశాలలు మాత్రం బాగా రాణించేట్లుగా, బడి ఈడు కలిగినటువంటి పిల్లలందరు కూడా బడిలో ఉండే విధంగా రూపకల్పన జరగాలి.

ప్రైవేటు యాజమాన్యంలో అనుమతులు లేకుండా pre primary తరగతులు ఎలా నడుస్తాయి? ప్రభుత్వ యాజమాన్యంలో ఎందుకు నడువవు? విద్యా హక్కు చట్టం ప్రకారంగా 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వరకు పాఠశాలల నిర్వహణ జరగాలి. ఏ తల్లిదండ్రులకైనా గానీ 6 సంవత్సరాలు వచ్చేంత వరకు బడిలో చేర్పించేటువంటి పరిస్థితి లేకుండా ఉన్నది. అలాగే ఇవాళ భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తే గానీ ఇల్లు గడిచేటువంటి పరిస్థితి లేదు. ప్రస్తుతం వారి పిల్లలు అమ్మమ్మా, తాతయ్యల దగ్గర ఉండేటువంటి రోజులు కాదు. కాబట్టి, వారి పిల్లలను ఏదో ఒక సెంటర్‌లో వేయాలని ప్రైవేటు పాఠశాలల్లో వేయడం జరుగుతుంది. ఆ ప్రైవేటు పాఠశాలల్లో ప్లే క్లాస్, నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ లాంటి నాలుగు క్లాసులు నాలుగు సంవత్సరాలు చదవాలి. నాలుగు సంవత్సరాలు చదివిన తరువాత మొదటి తరగతిలో ప్రభుత్వ యాజమాన్యంలో చేరమంటే విద్యార్థులు, పిల్లలు ఎలా చేరుతారు. ప్రభుత్వ పాఠశాలలు చూస్తే అగమ్యగోచరంగా ఉండే, ఉపాధ్యాయులు మంచి వారు ఉంటారనే నమ్మకమే లేదాయే. తదనుగుణంగా ఏ తల్లిదండ్రులైనా ప్రభుత్వ యాజమాన్యాల పాఠశాలలకు వారి పిల్లల్ని పంపించడానికి ఇష్టపడడం లేదు. కాబట్టి, దానిని మార్పు చేయడానికి మేము ఆహ్వానిస్తున్నాము.

అంగన్‌వాడి పాఠశాలలు ఏవైతే ఉన్నాయో, వాటిని ప్రైమరీ పాఠశాలలతో అనుసంధానం చేస్తున్నట్లుగా ప్రభుత్వం ప్రపోజల్ పెట్టింది. అవును అనుసంధానం చేద్దాం. అనుసంధానం చేసినప్పటికీ అక్కడి అంగన్‌వాడి టీచర్లకు అర్హతలు లేవు. వారు ఎవరైతే పౌష్టికాహారం అందించేటువంటి కార్యకర్తలుగా ఉన్నారో వారిని దానికే పరిమితం చేయండి. చదువు మాత్రం ఉపాధ్యాయులే చెబుతారు. మా ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఏదైతే ప్రైవేటు పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చెబుతున్నారో వాటిని మా ఉపాధ్యాయులు కూడా బోధిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో 60 శాతం జనాభా ఉంది. కాబట్టి, గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకి నాణ్యమైన విద్య కావాలని కోరుతున్నారు. మన రాష్ట్రంలోనే కాదు, ప్రపంచమంతా నాణ్యమైన విద్య కావాలని కోరుతున్నారు.

మన రాష్ట్రం కొత్త రాష్ట్రం కాబట్టి, కొద్దిగా ప్రక్షాళన చేసి నాణ్యమైన విద్యనందించేటటువంటి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు కీర్తి గడించాలనే తలంపుతో గౌరవ ముఖ్యమంత్రి గారు మంచి ప్రయత్నం చేస్తున్నారు. దానికి అనుగుణంగా గౌరవ ఎల్‌ఓపి గారు, శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు, శ్రీ ఎన్. రామచంద్ర రావు గారు అందరం సంసిద్ధతతో ఉన్నామనే హామీ ఇవ్వడం జరిగింది. అందుకు అనుగుణంగా మనందరం నడుం కడుదాం. ఏదైనా చేసి తీరుదాం. అందుకు అన్ని వర్గాల నుండి మద్ధతు పలికే అవకాశం ఉంది. ఇటువంటి అవకాశాన్ని జారవిడుచుకోకుండా, సద్వినియోగం చేసుకొని వచ్చే విద్యా సంవత్సరం నుండే ఒక విప్లవాత్మకమైన మార్పును తీసుకురావడానికి ప్రయత్నం చేద్దాం.

Upper Primary Classes should be clubbed with Primary Schools and Pre-primary classes should be clubbed with Upper Primary Schools.

2000 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నుండి సర్వ శిక్ష అభియాన్ ద్వారా నిధులు వస్తున్నాయి. గతంలో ఉన్నటువంటి నిధులకి చేదోడు, వాదోడుగా సర్వ శిక్ష అభియాన్ నిధులు కూడా తోడైతే నాణ్యమైన విద్య లభించేందుకు అవకాశం ఉంటుంది. ప్రతి సంవత్సరం లక్షమంది పిల్లలు దూరం అవుతున్నారు. కాబట్టి, వారిని ఆకర్షించడానికి మధ్యహ్న భోజన పథకాన్ని తీసుకురావడం జరిగింది.

ఈ పథకం వల్ల మనం చేస్తున్న ఖర్చు సరిపోతుంది. కానీ అక్కడ ఉన్నటువంటి పరిస్థితి ఏం వస్తుందంటే, పిల్లలకి భోజనం పెట్టే ఏజెన్సీ వేరు. వాటిని చూసేటువంటి బాధ్యత ప్రధానోపాధ్యాయునిది. బియ్యం ఇచ్చేటువంటి ఏజెన్సీ వేరు. ఇంతమందిని కో-ఆర్డినేట్ చేయడంలో కొంత ఇబ్బంది కలుగుతుంది. ఒకసారి బియ్యం రావాయే, ఒకసారి conversion charges రావాయే. వీటన్నింటికి బాధ్యత ఎవరిదని అడిగితే ప్రధానోపాధ్యాయుడు. గతంలో లాగా ఒక మండల విద్యాధికారికే మొత్తం బాధ్యత అప్పజెబితే అది సాధ్యం అవుతలేదు. కాబట్టి, మూడవ సూచనగా School Complex ప్రధానోపాధ్యాయునికి బాధ్యత అప్పజెబితే, ఆయన అజమాయిషీలో 20మంది ఉపాధ్యాయులు ఉంటారు. కాబట్టి, the school complex head master should be answerable and accountable. ఈరోజు మండల విద్యాధికారి వ్యవస్థను చూశాం. డెప్యూటీ ఎడ్యుకేషన్ అధికారి వ్యవస్థను చూశాం. ఎక్కడా కూడా success అవుతలేదు.

బోధనా పద్ధతుల్లో విప్లవాత్మకమైన మార్పు వచ్చిన సంగతిని గతంలో మనం చూశాం. నేను గణిత శాస్త్రం బోధిస్తున్నప్పుడు కాలం-దూరం పాఠం చెప్పాలంటే, ఏ పద్ధతిలో చెబితే విద్యార్థులు ఆకర్షితులు అయ్యేవిధంగా ఉంటుందో ఆలోచించే వాణ్ణి. That is a practical modality. అప్పుడు నేను SCERT లో ఉండే వాడిని. ఆ ప్రొఫెసర్‌తో సంప్రదించి ఈ రకమైన పద్ధతిలో బోధిస్తే ఇంతమంది పిల్లలకి అర్థం అవుతుందనే రీతిలో ఉంటుందని చెప్పాను. ఈరోజు SCERT ఏమిటి అధ్యక్షా! చాలా ఘోరంగా ఉంది. అందుగురించి దానిని ప్రక్షాళన చేయాలి. SCERT లో నిష్ణాతులుండాలి. పాఠ్యం విషయంలో అకాడమిక్‌గా ఏదైనా అనుమానం వస్తే, నివృత్తి చేసేట్లుగా ఉండాలి. బోధనా పద్ధతుల్లో కూడా ఈ రకంగా ఉండాలని చెప్పాలి. పాఠశాల విద్య అంటే మాములు విషయం కాదు. కళాశాలలో అయితే లెక్చరర్ వచ్చి లెక్చర్ ఇచ్చి పోతాడు. ఇక్కడ మాత్రం పిల్లవానికి అనుగుణంగా ఏ పద్ధతిలో చెబితే వాడికి అర్థం అవుతుందనే విషయాన్ని గుర్తించి దానికి అనుగుణంగా చెప్పేటువంటి బాధ్యత ఉంటుంది. అందుగురించి SCERT ని పునరావాస కేంద్రాలుగా మార్చకుండా నిష్ణాతులైనటువంటి వారిని ఏర్పాటు చేయాలి. కొందరు ముప్పయి ఏళ్ల నుండి చేస్తున్నారు. అప్పుడున్న అకాడమిక్ కెరీర్ ఎక్కడ? ఇప్పుడున్న అకాడమిక్ కెరీర్ ఎక్కడా? ఇప్పుడున్న పిల్లల్లో ఎన్ని మార్పులు వస్తున్నాయి. కాబట్టి, పిల్లవానిలోని మార్పులకు అనుగుణంగా నేను తయారు కాకపోతే మాత్రం తరగతి గదిలో అపహాస్యపాలు అయ్యేటువంటి పరిస్థితి వస్తుంది.

కాబట్టి, అలా జరగకుండా నన్ను ఎప్పటికప్పుడు orientation చేస్తుండాలి. పునశ్చరణ తరగతులు అంటే,

నామ మాత్రంగా పునశ్చరణ తరగతులు కాదు. మొక్కుబడిగా కాకుండా, నిష్ణాతులైనటువంటి పదవీ విరమణ చేసినటువంటి ఉపాధ్యాయులున్నారు. వారి సేవలను వినియోగించుకుందాము. వారి సేవలతో జిల్లాకొక శిక్షణా సెంటర్‌ని ఏర్పాటు చేసి, అందులో రెసిడెన్షియల్ మోడల్లో అక్కడ రాత్రింబవళ్లు శిక్షణలు జరగాలి. ఇరవై సంవత్సరాల నుండి ఉపాధ్యాయులు శిక్షణను పొందుతున్నాడు. అతని ప్రవర్తనలో ఏమైనా మార్పు వచ్చిందా అని అడుగుతే ఏమి మార్పు లేదు. కాబట్టి, అలా జరగకుండా అకాడమిక్‌గా ఉండేటువంటి రీతిగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మాధ్యమిక శిక్ష అభియాన్, సర్వ శిక్ష అభియాన్ అంశాలను ఆలోచిస్తే, పిల్లల్ని ప్రాథమిక పాఠశాలల నుండి ఉన్నత విద్యవరకు అనుసంధానం చేయడంలో ఈ మాధ్యమిక శిక్ష అభియాన్ ఎంతో ఉపయోగపడుతుంది. కాబట్టి, దానిని కూడా సరిగ్గా వినియోగించుకొని, వారికి ఉండేటువంటి structure of the school education – ఒకటి, ప్రీ ప్రైమరీ నుండి మొదలుకుంటే ఎనిమిదో తరగతి వరకు, ప్రైమరీ ఎడ్యుకేషన్‌గా, తొమ్మిదో తరగతి నుండి పన్నెండో తరగతి వరకు మాధ్యమిక విద్యగా structure ఏర్పాటు చేసి జవాబుదారిగా చేసినట్లయితే సమర్థవంతంగా నిర్వహణ చేయవచ్చు. ఉపాధ్యాయుల హాజరు విషయంలో కూడా ఉపాధ్యాయులంతా సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వం పరిపాలనా పరమైనటువంటి చర్యలు తీసుకోవాలి. దేనికైనా గానీ మేము సిద్ధంగా ఉన్నాము. ఉపాధ్యాయ సంఘాలు ఎన్ని పెట్టుకున్నప్పటికీ పాఠశాల విడిచిపెట్టి పోకుండా ఉపాధ్యాయుల సంగతేందో చూస్తా అనండి. సంగతేమిటో తెలుస్తుంది. కాబట్టి ఆ రకంగా ఉండేటువంటి అడ్మినిస్ట్రేషన్ ఉండాలి.

**5.00 సా.** అధ్యక్షా, ఉపాధ్యాయ సంఘాలకు గుర్తింపు ఇవ్వడం, ఇవ్వకపోవడం అన్నది వేరే విషయం. హక్కుల గురించి పోరాటం చేసే స్వేచ్ఛ ప్రతి ఒక్కరికీ ఉండాలి. అసోసియేషన్ పెట్టుకునే హక్కు అందరికీ ఉంటుంది. విధులు నిర్వర్తించడంలో అలసత్వం జరిగితే, అప్పుడు చర్య తీసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంటుంది. ఆ రకంగా ఈ మధ్య ప్రభుత్వం కొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టడం జరిగింది. హెడ్‌మాస్టర్లు, విద్యాధికారుల పోస్టులు కూడా ప్రస్తావిస్తూ, నేను పాఠశాల భవంతుల గురించి కూడా చెప్పాను. పదోన్నతులు, నూతన నియామకాలు కూడా జరగాల్సి ఉంది. మా విద్యా మంత్రిగారు అధ్యాపకుడిగా చేసి, వచ్చారు. నేను ముప్పై సంవత్సరాలు స్కూల్ అసిస్టెంటుగా మాథ్స్ చెప్పిన తరువాత ఒకే ఒక్క ప్రమోషన్ దక్కింది హెడ్ మాస్టర్‌గా. ప్రమోషన్ లేకుండా ఉండే కేడర్ ఎక్కడైనా ఉంటుందా? టీచర్లు ప్రమోషన్లకి అతీతులా? వాళ్లకి మాత్రం ఉండదా ప్రమోషన్ రావాలని? కావాలంటే మాకూ టెస్టులు పెట్టండి. మీరు సంతృప్తి పడ్డాకే మాకు ప్రమోషన్లు ఇవ్వండి. ఎవరికైనా లక్ష్యం ఉంటుంది. ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఉంటుంది. మేము కూడా లక్ష్యం పెట్టుకుని బాధ్యతలను నిర్వర్తిస్తున్నాము. మా చుక్కా రామయ్య గారు డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్‌గా చేసారు. ఆ నాడు ఆయన చదువుకుంది హెచ్‌యస్సీ వరకే. తరువాత పియుసి, డిగ్రీ చేసారు. ప్రమోషన్ ఛానల్ ఉండి ఉంటే, ఆయన ఇంకా పెద్ద పోస్టులు చేసి ఉండేవారు.

ప్రమోషన్లు లేకుండా, మొత్తం డైరెక్టు రిక్రూట్‌మెంటు ద్వారా భర్తీ చేస్తామంటే మాత్రం మేము వ్యతిరేకిస్తాము. career advancement కావాలని మేము కోరుతున్నాము. తప్పనిసరిగా ప్రమోషన్ అవకాశాలు కల్పించాలి. మీరే చెప్పారు ప్రొఫెషనల్ అడ్వాన్స్‌మెంటు కొరకు పరీక్షలు నిర్వహిస్తామని. నిరుద్యోగులు చాలా రకాల పరీక్షలు రాయవలసి వస్తుంది. B.Ed, D.Ed., తరువాత TET, DSC. నిరుద్యోగి ఇన్ని పరీక్షలు రాయవలసిన అవసరం దేనికి? ఏది ఏమైనా మంత్రిగారు మంచి అనుభవజ్ఞులు. వారు ప్రవేశపెడుతున్న కొన్ని సంస్కరణలను ఆహ్వానిస్తూ, కొన్నిటిని మాత్రం మేము విభేదిస్తున్నాము. మీరు మొత్తం వ్యవస్థను ప్రక్షాళన చేసి, సంస్కరణలు చేస్తామంటే మా ఉపాధ్యాయ వర్గం అంతా మద్దతు తెలియజేస్తాము అని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, ఈ రోజు శాసన మండలిలో విద్యా శాఖపై జరిగిన లఘు చర్చలో 15 మంది గౌరవ సభ్యులు పాల్గొన్నారు. చాలా చక్కటి సలహాలు, సూచనలు చేసారు. నేను ఒక Status Reportను శాసన

మండలి ముందు పెట్టడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఏ విధంగా ఉంది, ఎలా పనిచేస్తున్నది, అనే సమాచారం అందులో ఇవ్వడం జరిగింది. ఉన్న సమస్యలను చెబుతూనే, పరిష్కారాలు ఏ విధంగా ఉండాలి, ఇంటర్వెన్షన్స్ ఎలా ఉండాలి అనే ప్రతిపాదనలు కూడా ఇందులో చేయడం జరిగింది. దానిపైన కూడా గౌరవ సభ్యులు చాలా చక్కని సలహాలు, సూచనలు సభ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. అందుకు వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రతి ఒక్కరూ అభినందిస్తూ, సహకరిస్తామని, మీతో కలిసి వస్తామని చెప్పడం చాలా సంతోషకరమైన విషయం. ప్రత్యేకంగా గౌరవసభ్యులు శ్రీ భూపాల్‌రెడ్డిగారు తమ నియోజక వర్గంలో జూనియర్ కాలేజీని నిర్మించడానికి నిధులను సమకూర్చడమే కాకుండా, దాని నిర్వహణ బాధ్యతను చేపట్టినందుకు, విద్యా శాఖ మంత్రిగా వారికి నేను ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా మహబూబ్ నగర్ జిల్లా, ఆమన్‌గల్ మండల్‌లో తమ సొసైటీకి చెందిన రెండు ఎకరాల భూమి లీగల్ డిస్ప్యూట్‌లో ఉండగా, అది క్లియర్ అయిన తరువాత దానిని ఆ ఊరి జూనియర్ కాలేజీకి స్వాధీనం చేసిన శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డిగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ప్రభుత్వం చేసే ఏ కార్యక్రమంలోగాని, ముఖ్యంగా విద్యా వ్యవస్థలో, మనందరం భాగస్వాములమైనప్పుడే, ఈ రకమైన చొరవతో ముందుకు వచ్చినప్పుడే మన విద్యా రంగం బాగుపడుతుందని నా అభిప్రాయం. మారుతున్న రాజకీయాల నేపథ్యంలో, ఓట్ బ్యాంక్ రాజకీయాల ఒరవడిలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులు విద్యా రంగాన్ని పట్టించుకోవడం లేదన్నది నా అభిప్రాయం. ఒక వేళ అది తప్పు కూడా కావచ్చేమో.

ఒక రోడ్డు మీదున్న శ్రద్ధ, చెరువు మీదున్న శ్రద్ధ ఇతర అభివృద్ధి కార్యక్రమాల మీద ఉన్న శ్రద్ధ విద్యా వ్యవస్థపై ఉండడం లేదని నేను అభిప్రాయపడుతున్నాను. నేను ఎవరినీ తప్పుపట్టడం లేదు. ఎందుకంటే రాజకీయ వ్యవస్థలో వస్తున్న పరిణామాలు ఆ రకంగా నడిపిస్తున్నాయి. నాలుగు ఓట్లు ఎక్కువ సంపాదించాలని ఆలోచిస్తున్నాము. మనం తెలంగాణ సాధించుకున్నాము. బంగారు తెలంగాణ రూపొందించుకునే కృషిలో ఉన్నాము.

ఆ కల నిజం కావాలంటే మానవ వనరుల అభివృద్ధి జరిగినప్పుడే అది సాధ్యమవుతుంది. మన రాష్ట్రంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. అలాగే ప్రైవేటు జూనియర్, డిగ్రీ మరియు ప్రొఫెషనల్ కాలేజీలు కూడా ఉన్నాయి. అయితే ప్రైవేటు రంగాన్ని నిరుత్సాహపరచాలన్నది ప్రభుత్వ లక్ష్యం కాదు. కాని వాటిని నియంత్రణ చేయవలసిన అవసరం ఉంది. వారిని ఎందుకు discourage చేయవద్దని అంటున్నానంటే ఈ రోజు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకునే విద్యార్థుల సంఖ్య అరవై లక్షలు ఉంటే, ఇరవై ఎనిమిది లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారు, ముప్పై రెండు లక్షల మంది ప్రైవేటు పాఠశాలల్లో ఉన్నారు. అంటే 46 శాతం పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతుంటే, 54 శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నారు. కాబట్టి ఇప్పటికిప్పుడే మనం ప్రైవేట్ రంగాన్ని discourage చేసే పరిస్థితుల్లో లేము. కాకపోతే మనం ప్రైవేట్ రంగాన్ని నియంత్రించాలి. గౌరవ సభ్యులందరూ ప్రైవేట్ రంగాన్ని నియంత్రించాలని, ఇష్టారాజ్యంగా వారు ఫీజులు వసూలుచేయడాన్ని కట్టడి చేయాలని సూచించారు. నేను ఈ సందర్భంగా గౌరవ సభ్యులందరికీ ఒక హామీ ఇస్తున్నాను. ప్రైవేట్ పాఠశాలలను ఏ మాత్రం నిరుత్సాహపరచకుండానే, ఉన్న చట్టాలకు లోబడి, ఆ పాఠశాలలను రెగ్యులేట్ చేసే ప్రయత్నం చేస్తాము. బడుగు, బలహీన వర్గాలపైన, మధ్య తరగతి విద్యార్థులపైన అధిక ఫీజుల భారం పడకుండా చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

మన ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా భ్రష్టుపట్టిపోయాయని చెప్పడానికి నేను సిద్ధంగా లేను. సోదరులు రామచంద్రరావు గారు ఆ మాట చెప్పినప్పటికీ, ఇంకా ఆ స్థాయికి రాలేదని నేను నమ్ముతున్నాను. ప్రక్షాళన

చేసుకునే అవకాశం మనకు ఉంది. పూర్వ వైభవం తీసుకొచ్చే అవకాశం ఇంకా మన చేతుల్లో ఉంది. నిరాశ పడవలసిన అవసరం, పలాయనం చేయవలసిన అవసరం ఇంకా ఇప్పటికి ఏర్పడలేదు. ఎందుకంటే మన తెలంగాణలో Social Welfare, Tribal Welfare Residential Schools నడుస్తున్నాయి. Model Schools ఉన్నాయి. కస్తూర్బా బాలికల పాఠశాలలు ఉన్నాయి. ఎక్కడైతే residential system ఉన్నదో, ఎక్కడైతే ఇంగ్లీషు మీడియంలో విద్యను బోధిస్తున్నామో, అక్కడ మంచి ఫలితాలు ఉంటాయి. ప్రైవేటు స్కూళ్లను తలదన్నే విధంగా మన రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫలితాలు, విద్యా ప్రమాణాలు ఉంటున్నాయి. అయితే గ్రామీణ ప్రాంతాలలో, స్థానిక సంస్థల మరియు ప్రభుత్వ అధీనంలో నడుస్తున్న కొన్ని పాఠశాలలు కొన్ని అనుకున్న రీతిలో ఫలితాలు సాధించడం లేదు. అవి సరిఅయిన రీతిలో ఫలితాలు సాధించాలంటే తల్లిదండ్రుల సహకారం కావలసి ఉంటుంది. ప్రభుత్వం అందుకు చాలా ఇనిషీయేటివ్స్ తీసుకుంటున్నది. మధ్యాహ్న భోజనం, ఉచితంగా బట్టలు, పుస్తకాలు సమకూర్చడంతో పాటు, క్వాలిఫైడ్ టీచర్లను అక్కడ నియమిస్తున్నాము. 90 శాతం స్కూల్స్‌కి మంచి infrastructure కూడా ఏర్పాటు చేసాము.

కాకపోతే కొన్ని చోట్ల ఫర్నీచర్ లేదు, ల్యాబ్స్ లేవు. అక్కడక్కడా కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, చాలా మటుకు కావలసిన వనరులు అన్నీ సమకూర్చాము. అయినప్పటికీ ప్రజల్లో అక్కడ విద్యా ప్రమాణాలు సరిగా లేవు అనే అపోహ ఉండిపోయింది. ఇంగ్లీషు మీడియం పట్ల మోజుతో మన స్కూళ్లకు వారు దూరమవుతున్నారు.

ఈ సమస్యను మనం ఏ రకంగా ఎదుర్కోవాలి అని ఆలోచించుకోవలసిన అవసరం ఉందని చెప్పి నేను మనవి చేస్తున్నాను. నేను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రధానంగా మూడు విషయాలపైన దృష్టిసారించడం జరిగింది.

1. ఎక్కడెక్కడ infrastructure gaps ఉన్నాయి?

2. Faculty gaps.

3. Academic standardsను ఏ రకంగా మెరుగు పరచాలి అనే ఆలోచన కూడా చేసాము.

ఇప్పటివరకు పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ & పాలిటెక్నిక్ స్థాయిలో infrastructure gapsను సరిచేయడానికి రూ.1500 కోట్లు మంజూరు చేయడం జరిగింది. 2008-14 మధ్య కాలంలో 79 కొత్త జూనియర్ కళాశాలలను మంజూరు చేసారు. అందులో 11 కాలేజీలకు మాత్రమే స్టాఫ్‌ను మంజూరు చేసారు. మిగతా 68 కళాశాలలకు బిల్డింగులు లేవు, సిబ్బందీ లేరు. అవి ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో నడుస్తున్నాయి. స్టాఫ్ లేకపోవడం వలన contract lecturers పాఠాలు చెబుతున్నారు. ఎంత విచిత్రమైన పరిస్థితి అంటే ఆ 68 కళాశాలకి శాంక్షన్ పోస్టులు లేవు. కాని, అక్కడి కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను ఏ రకంగా రెగ్యులరైజ్ చెయ్యాలనే ఒక ప్రశ్న ఉత్పన్నమయింది. దాదాపు పది సంవత్సరాలనుండి వారు పని చేస్తున్నారు. ఇవ్వాళ కాకపోతే, రేపైనా రెగ్యులరైజ్ అవుతుందనే ఆశతో ఉన్నారు. కాని ఈ రోజు శాంక్షన్ పోస్టులు లేవు కాబట్టి, వారిని ఎట్లా రెగ్యులరైజ్ చేయాలనే ఒక మీమాంస ప్రభుత్వం ముందు ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే విధంగా గతంలో 59 కొత్త డిగ్రీ కాలేజీలు మంజూరు చేసారు. 14 పాలిటెక్నిక్స్ మంజూరు చేసారు. కాని ఒక్క కాలేజీకి కూడా infrastructure గాని, సిబ్బందిని కాని మంజూరు చేయలేదు. Infrastructure and faculty లేకుండా ఆ కాలేజీలు ఎలా పనిచేస్తాయి? ఒకసారి Part-time అని, ఒకసారి Guest Lecturer అని ఇష్టమొచ్చినట్లు నియామకాలు జరిపారు. ఒకసారి Contract Lecturer అని, మరొకసారి Outsource అని నానా పేర్లతో వారిని అపాయింట్ చేసారు.

వాళ్లు ఈ రోజు త్రిశంకు స్వర్గంలో ఉన్నారు. Sanctioned Posts లేవు. వారి భవిష్యత్తు ఏమిటో వారికే అర్థంకాకుండా ఉంది. ప్రభుత్వం కూడా మీమాంసలో ఉంది. ఇలాంటి పరిస్థితులలో మేము సర్వశిక్షా అభియాన్ ద్వారా పాఠశాలలకు చెందిన infrastructure gaps ఏవైతే ఉన్నాయో వాటిని fill up చేయడానికి ప్రయత్నిస్తున్నాము. Basic facilities ను సమకూర్చే ప్రయత్నం చేస్తున్నాము. చాలా స్కూల్స్‌లో ఫర్నీచర్ లేదు. పిల్లలు క్రిందనే కూర్చుంటున్నారు. ఈ సందర్భంగా ఒక విషయాన్ని నేను

మీ దృష్టికి తీసుకువస్తున్నాను. వచ్చే జూలై రెండు లోపల మన తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పాఠశాలకు 100 శాతం ఫర్నీచర్ ఉండే విధంగా మేము చర్యలు తీసుకుంటున్నామని సభకు తెలియజేస్తున్నాను. అలాగే ప్రతి పాఠశాలకు త్రాగునీటి సౌకర్యం కూడా కల్పించాలని ఆలోచన చేస్తున్నాము. మధ్యాహ్న భోజనం చేస్తున్నప్పుడు, చేతులు కడుక్కోవడానికి కూడా నీళ్లు లేని పరిస్థితి ఉంది. ప్లేటు కడుక్కోవడానికి నీళ్లు దొరకడం లేదు. అలాంటి పరిస్థితిలో నేడు చాలా స్కూల్స్ ఉన్నాయి.

మేము basic facilities మీద ఎక్కువ దృష్టి పెట్టాము. ప్రతి స్కూల్‌లో toilets ఉండాలి. Drinking water, Power supply and compound wall ఇటువంటివన్నీ ఏర్పాటు చేయాలని కృషి చేస్తున్నాము. హరిత హారం క్రింద చెట్లు నాటే కార్యక్రమం కూడా చేపడుతున్నాము. దానికి సంబంధించి detailed information జిల్లా కలెక్టర్లకు పంపడం జరిగింది. అవసరమనుకుంటే ఎమ్మెల్యే ఫండ్ నుండి వారికి నిధులు సమకూర్చడం జరుగుతుంది. ఆ రకంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

5.20 సా. నేను జిల్లా కలెక్టర్లందరితో వీడియో కన్ఫరెన్స్ నిర్వహించి వాళ్లకి కావలసిన సదుపాయాలను గురించి ఏం కావాలో అడిగి సూచనలు ఇవ్వడం జరిగింది. విద్యాశాఖలో బేసిక్ సదుపాయాలు కల్పించే ఏర్పాట్లు కూడా చేస్తున్నాం. 79 జూనియర్ కళాశాలలు మంజూరు అయితే వాటిలో 35 కళాశాలలకు భూములను కేటాయించాం. భూములు ఉన్న వాటన్నింటికి బిల్డింగ్స్ కట్టే ప్రయత్నం చేస్తున్నాము. డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలకు NIDF 19,20,21 ఈ మూడు ఫేజ్‌లలో కూడా నిధులు సమకూర్చుకొని డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలకు కూడా బిల్డింగ్స్ నిర్మించుకోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నాం. ఈరోజు డిగ్రీ కళాశాలలకు న్యాక్ accreditation రావాలంటే ముందు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, తరువాత ఫ్యాకల్టీ చూస్తున్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు ఫ్యాకల్టీ లేక మనకు న్యాక్ accreditation ఇవ్వడం లేదు. వీరు మనకు అనుమతి ఇవ్వ కపోవడం వల్ల U.G.C. నుండి వచ్చే ఫండ్స్ కూడా మనకు రావడం లేదు.

అందుకని వీటి మీద జాగ్రత్తలు తీసుకొని 26 డిగ్రీ కాలేజీలకు న్యాక్ accreditation తెచ్చుకున్నాం. కామారెడ్డి కాలేజీకి D గ్రేడ్ న్యాక్ అక్రిడిటేషన్ వచ్చింది. వచ్చే సంవత్సరం మొత్తం 130 డిగ్రీ కాలేజీలకు న్యాక్ అక్రిడిటేషన్ తెచ్చుకోవ డానికి మేము ప్రయత్నం చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

పాలిటెక్నిక్ కాలేజీలకు సొంత భవనాలు లేవు, హాస్టల్స్ లేవు. మన రాష్ట్రంలో ఉన్న 51 పాలిటెక్నిక్ కాలేజీలకు భవ నాలు, హాస్టల్స్ కట్టడానికి చర్యలు తీసుకున్నాం. వర్క్స్ కూడా జరుగుతూ ఉన్నాయి. యూనివర్సిటీలకు సంబంధించి కొన్ని బ్లాక్ గ్రాంట్స్‌ను ఇచ్చాము. ఈసంవత్సరం కూడా మరికొన్ని బ్లాక్ గ్రాంట్స్ ఇచ్చి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తయారు చెయ్యాలనే ఆలోచనలో ఉన్నాం. టీచింగ్‌కు సంబంధించి పాఠశాలలలో ఎన్ని ఖాళీలు ఉన్నాయి అంటే గత సంవత్సరం ఖాళీలు, ఈ సంవత్సరం ఖాళీలు, రేషనలైజేషన్ టీచర్స్, వీటన్నింటిని పరిగణలోకి తీసుకొని మొత్తం ఎన్ని ఖాళీలు ఉన్నాయో తెలియజేస్తాం.

వీటిలో ముందుగా టెట్‌ను నిర్వహించడానికి ఒక నిర్ణయం తీసుకున్నాం. సుధాకర్ రెడ్డిగారు అన్నారు పిల్లలు ఎన్ని పరీక్షలు రాయాలి డిగ్రీ, టెట్, తరువాత DSC పరీక్ష రాయాలి? ఎవ రైనా టీచర్ అవ్వాలనుకునే వారు NCTE దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు కూడా Teachers Eligibility Test pass కావా లనే ఒక నిబంధన పెట్టింది. ఈ eligibility test పాస్ అయి నవారు మన దగ్గర లక్షా లేదా రెండు లక్షల మంది విద్యా ర్థులు ఉన్నప్పుడు మన దగ్గర ఖాళీలు 10,000 మాత్రమే ఉన్నప్పుడు, వారిని వడపోత కార్యక్రమం ద్వారా తీసుకోవ డానికి నిర్వహించే టెస్ట్ DSC. మే 1, 2016న టెట్ పరీక్షను నిర్వహిస్తున్నాం. మే 10, 2016న ఫలితాలు ఇవ్వాలని అనుకున్నాము. ఫలితాలు రాగానే ఖాళీలను చూసి 2016-17 అకడమిక్ సంవత్సరానికి DSCని ప్రకటించి అన్ని స్కూల్స్ లోనూ టీచర్స్‌ను నియమించాలని అనుకుంటున్నాము. 2014 సాధారణ ఎన్నికల సందర్భంగా ఎవరైతే కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ఉన్నారో వాళ్లని కొన్ని నియమనిబంధనలకు లోబడి regularize చేస్తామని క్యాబినెట్ మీటింగ్‌లో నిర్ణయం తీసుకోవడం జరిగింది. GAD ద్వారా ఒక G.Oను కూడా ఇవ్వడం జరిగింది.

ఈనాడు జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో, పాలిటెక్నిక్ కళాశాలలో అనేక మంది ఉద్యోగులు కాంట్రాక్ట్ లెక్చరర్లుగా కొనసాగుతున్నారు. వాళ్లసర్వీసెస్ అన్నింటిని కూడా రెగ్యులరైజ్ చెయ్యబోతున్నాం. కొన్ని కళాశాలలకు ఖాళీలు లేవు, అలాంటి వాటికి కూడా ఖాళీలను కల్పించి గవర్నమెంట్ ఉద్యోగులుగా వాళ్లని తీసుకోవాలి. అలాంటి వాటికి TSPSC ద్వారా రిక్రూట్ చెయ్యాలనే ఆలోచనలో ఉన్నాం.

యూనివర్సిటీల పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది. గత 20 సంవత్సరాల నుండి నియామకాలు లేవు. లెక్చరర్ల పోస్టులుగాని, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నియామకాలు గాని జరగడం లేదు. 2018వ సంవత్సరం నాటికి ఉస్మానియా యూనివర్సిటీలో చాలా మంది పదవీ విరమణ చేస్తారు. ( ప్రొఫెసర్స్ అందరూ పదవీ విరమణ పొందితే ఉస్మానియా యూనివర్సిటికి కూడా న్యాక్ accreditation కోల్పోయే ప్రమాదం ఉంది.

ఒక్కొక్క జిల్లాలో రెండు, మూడు యూనివర్సిటీలు పెట్టారు. వాటికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు, ప్రొఫెసర్స్ కూడా లేరు. దాని వలన మనం ఎటువంటి ఫలితాలను సాధించలేక పోయాం. అసెంబ్లీలో ఒక బిల్లును ప్రవేశపెట్టాం. అది ఆమోదం కూడా పొందినది. తరువాత శాసనమండలిలో కూడా ప్రవేశపెట్టి, త్వరలోనే ఈ బిల్లు ఆమోదం పొందగానే యూనివర్సిటీలలో ఖాళీలను ప్రకటించడం జరుగుతుంది. 2016 ఏప్రిల్ లోపుగానే ఛాన్సలర్స్, వైస్ ఛాన్సలర్స్ ఖాళీ లను ప్రకటించబోతున్నామని మీ అందరికి తెలియజేస్తున్నాను. గతంలో వి.సి.లను తీసుకున్నప్పుడు వారు ఆ యూనివర్సిటీలో ఏ రకమైన పరిపాలన చేశారు, ఏ రకంగా ఉద్యోగాలు లేకున్నా జాబ్‌లోకి తీసుకున్నారు, అలాంటి వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని పారదర్శకంగా ఆ యూనివర్సిటీల పరిపాలనను దృష్టిలో పెట్టుకొని కొంత ఆలస్యం అయ్యింది.

మమ్మల్ని రజ్వీ గారు అడిగారు ఎడ్యుకేషన్ డిపార్టు మెంట్ మీద ఎంత ఖర్చు పెడుతున్నారు, దాని మొత్తం ఖర్చు గురించి అడిగారు. ప్లాన్, నాన్ ప్లాన్ బడ్జెట్‌లో కలుపు కొని 2016 – 17లో రూ.10,738 కోట్ల 65 లక్షలు కేటాయించడం జరిగింది.

శ్రీనివాసులు గారు అడిగారు హెల్త్, అగ్రికల్చర్‌కి సంబంధించి బడ్జెట్‌లో చూపించారు కానీ వెటర్నరీకి సంబంధించి చూపించలేదని అడిగారు. వాస్తవానికి నేను చెప్పిన వివరాలలో హెల్త్ యూనివర్సిటీకి సంబంధించి గాని, అగ్రికల్చర్ యూనివర్సిటీకి సంబంధించి గాని, వెటర్నరీ యూనివర్సిటీకి సంబంధించిన వివరాలు నేను ఇవ్వలేదు. ఎందుకంటే అది నా అధీనంలోకి రాదు. ఏ శాఖలకు సంబంధించి ఆ శాఖల మంత్రుల చేతిలో ఉంటున్నది. మొత్తంగా రూ.10,730 కోట్ల 65 లక్షలను కేటాయించడం జరిగింది.

మొత్తం స్కూల్స్ 25,966 ఉంటే దానిలో కేవలం 394 బిల్డింగ్స్ మాత్రమే అద్దెకు తీసుకోవడం జరిగింది. వీటిలో ఉర్దూ పాఠశాలలను నడపడం జరుగుతుంది. ఇవన్నీ కూడా హైదరాబాద్‌లోనే ఎక్కువగా ఉన్నాయి.

ఉర్దూ మీడియంకి సంబంధించి 1,132 స్కూల్స్ ఉంటే దానిలో 10,731 మంజూరు అయ్యి ఉన్నాయి. 2,200 ఖాళీలు ఉన్నాయి. 1,215 డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ఉన్నాయి. వీటి అన్నింటిని కూడా 2016–17 DSCలో ప్రకటించబోతు న్నాము. DIETలో కూడా ఉర్దూ మీడియం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. త్వరలోనే వాటిని కూడా భర్తీ చేస్తామని తెలుపు తున్నాం.

నేను శాసన మండలి యొక్క, శాసన సభ యొక్క, గౌరవ సభ్యుల యొక్క సూచనలు, సలహాలు, అభిప్రాయాలు అన్ని తీసుకొని వీటన్నింటిని క్రోడీకరించి ఒక కొత్త పాలసీ తీసుకొచ్చి రాబోయే రోజులలో తెలంగాణలో చదువుకున్న ప్రతి బిడ్డ కూడా ప్రపంచంలో ఉన్న మిగతా వారితో పోటీ పడే విధంగా శిక్షణ, సౌకర్యాలు కల్పించాలని, ఉన్నత ప్రమాణాలు గల విద్యను అందించాలని ఆ దిశగా సాగుతున్నాం. మా చిత్తశుద్ధిని ఎవరూ కూడా శంకించవల సిన అవసరం లేదు. కె. చంద్రశేఖర్‌రావుగారు మ్యానిఫెస్టో రాసేటప్పుడు నాకు ఒక విషయం చెప్పారు. గవర్నమెంటు సెక్టారులో కేజీ టు పిజీ విద్యను అందరికి ఇవ్వడం సాధ్యం అవుతుందా అన్నాను. దానికి ఆయన నిధుల విషయం కాదు ఇక్కడ పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు మాత్రమే

ప్రభుత్వ పాఠశాలలకు వస్తున్నారు. వీరు కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలతో పోటి పడలేకపోతున్నారు. ఇది రాను రాను విద్యలో అసమానతలను సృష్టిస్తుంది. వారితో పోటీపడలేరు. పోటీ పడాలంటే అదేరకమైన వాతావరణాన్ని మన పాఠశాలలో కల్పించి, అదే ప్రమాణాలను మనం అందించినప్పుడే మన పేద విద్యార్థి వారితో పోటీ పడగలడు. ఇంగ్లీష్ మీడియంలో సి.బి.ఎస్.ఇ. సిలబస్‌లో స్కూల్‌ను రెసిడెన్షియల్ సిస్టమ్‌లో ప్రారంభించాలని చెప్పడం జరిగింది. కావలసిన మార్పులు తీసుకొని కొత్త విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని అనుకుంటున్నాము.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ః కొత్త రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొత్త విద్యావ్యవస్థ పాలసీని తీసుకొస్తున్నారు. దీనిలో స్కూల్ ఎడ్యుకేషన్, ఇంటర్ మీడియట్ ఎడ్యుకేషన్, మరియు యూనివర్సిటీ లెవల్‌లో ఎలాంటి మార్పులు తేవాలో చాలా వివరంగా చెప్పారు. మన రాష్ట్రం లిటరసీలో 32వ స్థానంలో ఉంది. నేషనల్ ఏవరేజ్ 73 శాతంగా ఉంటే మనం 66% లోనే ఉన్నాం. కానీ మన ఆదాయం చూస్తే ఎక్కువగా ఉంది. GSDPలో తలసరి ఆదాయం చూస్తే నేషనల్‌లో రూ.1,30,000గా ఉంది, మన రాష్ట్రంలో రూ.1,43,000గా ఉంది. కాని ఎడ్యుకేషన్‌లో మనం వెనుక బడిపోతున్నాం. లిటరసీ శాతం ఎక్కువగా హైస్కూల్ లెవల్ నుండే ప్రారంభమవుతుంది. మా మిత్రులు స్కూల్స్ గురించి చాలా మంచి సలహాలు ఇచ్చారు. స్కూల్స్, బిల్డింగ్స్ ఉన్న తరువాత కూడా విద్యార్థులు ప్రభుత్వ స్కూల్‌కు ఎందుకు వెళ్లడం లేదు?

శ్రీ కడియం శ్రీహరిః ఇన్ని స్కూల్స్ ఉన్న తరువాత కూడా లిటరసీ లెవల్స్ పెరగడం లేదు అన్నారు. పాఠశాల లకు, లిటరసీ లెవల్స్‌కు సంబంధం లేదు. 70 సంవత్సరాల వయస్సు వారు అయితే ఇల్‌లిటరసీగా ఉండవచ్చు అని వాస్త వంగా తెలంగాణలో బడిఈడు పిల్లలందరూ 97% స్కూల్స్‌కు వెళుతున్నారు. ప్రైమరీ స్కూల్‌లో మన హాజరు శాతం బాగా ఉంటుంది. 15 నుండి 50 సంవత్సరాల మధ్య ఉన్న వారిలో నిరక్షరాస్యులు ఎక్కువగా ఉన్నారు. అందులో మహిళలు ఎక్కువగా ఉన్నారు. అడల్ట్ ఎడ్యుకేషన్ కార్యక్రమం ద్వారా వాళ్లని అక్షరాస్యులుగా చేస్తే తప్పకుండా మనం నేషనల్ ఎవరేజ్‌ను దాటే అవకాశం ఉంది.

తెలంగాణ రాష్ట్రం లిటరసీలో 32 స్థానంలో ఉన్నాం. దేశ అక్షరాస్యతలో 73%గా ఉంటే మన రాష్ట్రం 66%గా ఉన్నాము. శాసనమండలిలో చెబుతున్నాం ఖచ్చితంగా ఒక సంవత్సరం లోపులో తెలంగాణ రాష్ట్ర సగటు అక్ష్యరాస్యత జాతీయ అక్ష్యరాస్యత సగటు కంటే ఎక్కువ ఉండే విధంగా మేము ప్రణాళికలను తయారుచేసుకొని ముందుకు పోతున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ః మీరు నేషనల్ ఏవరేజ్‌లో విద్యను తీసుకొస్తామన్నారు చాలా సంతోషం. 4 కోట్ల ప్రజలందరికి సంబందించిన డిపార్టుమెంట్ ఇది. ప్రతి ఒక్కరి విద్య గురించి ప్రభుత్వానికి బాధ్యత ఉంది. ప్రైవేటులో ప్రైమరి ఎడ్యుకేషన్‌లో PP1, PP2, L.K.G., U.K.G. ఉన్నాయి. మన దగ్గర అటువంటి వ్యవస్థ లేదు. మన దగ్గర 5వ సంవత్సరం నుండి విద్యావిధానం అమలులో ఉంది. ఈ 3, 5 సంవత్సరాల మధ్యలో ఏదైనా కొత్త ఎడ్యుకేషన్ పాలసీ తీసుకొచ్చే ఆలోచన ఉందా? ఒకసారి ప్రైవేటు స్కూల్స్‌కి వెళితే తిరిగి గవర్నమెంటు స్కూలుకు రావడం కష్టం అవు తుంది. రెండవది గ్రామాలలో టీచర్స్, లేదా ప్రిన్సిపల్స్ గ్రామస్థులను తీసుకొని వెళ్లి వాళ్ల స్కూలుకు ఏం సదుపా యాలు లేవో వివరించి దాతల ద్వారా ఫండ్స్ సేకరించి ఆస్కూల్స్‌ను బాగుచేస్తే బాగుంటుందని నా మనవి. గతంలో పంచాయితీ రాజ్‌వాళ్లకి టీచర్స్ మీద కంట్రోల్ ఉండేది. కానీ ఇప్పుడు సర్పంచ్‌గాని, MPTC, ZPTC ఎవరి కంట్రోలు లేదు. జిల్లా పరిషత్ ఛైర్మన్ చెప్పినా ఎవరూ వినడం లేదు. మీ దగ్గర ఏం అధికారం ఉంది, మమ్మల్ని కౌన్సిల్ ద్వారా తీసుకుంటారు అని వాళ్లకు కంట్రోల్ లేకుండా పోయింది.

మేము చిన్నగా ఉన్నప్పుడు స్కూల్ టీచర్స్ బాగా చద వలేని పిల్లలకి మా ఇంటికి రండి ఒక గంట ఉచితంగా విద్యా బోధన చేస్తామని specialగా కూర్చోబెట్టి చెప్పేవారు. కానీ ఈరోజు గంట ఎప్పుడు కొడతారా, ఇంటికి ఎప్పుడు వెళ్లి పోవాలని ఎదురుచూస్తున్నారు. సుధాకర్ రెడ్డిగారికి కూడా తెలుసు కానీ ఈ విషయాన్ని ఓట్ల గురించి భయపడి చెప్పరు.

గ్రామాలలో స్కూల్ టీచర్స్ రోజూ స్కూలుకు వెళ్లకుండా జీతాల రోజు వెళ్లి తెచ్చుకుంటారు.

హెడ్‌మాస్టర్ రెండు, మూడు లీవ్ లెటర్స్ ఉంచుకొని ఎవరైనా చెకింగ్‌కు వస్తే ఉన్న లెటర్స్‌ను సబ్‌మిట్ చేసేవారు. అంటే ప్రిన్సిపల్, టీచర్ అలాంటి ఒప్పందం చేసుకునేవారు. ఇలాంటి పద్ధతిని మార్చాలి. విద్యార్థి మీద టీచర్‌ని, టీచర్ మీద హెడ్‌మాస్టర్స్‌ని నిఘాలాగా పెట్టి పిల్లల సంఖ్యను పెంచాలని, వాళ్లని తిరిగి స్కూలులో చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

5.40 సా. హెడ్‌మాస్టర్‌కి, ఆ టీచర్‌కి మ్యాచ్ ఫిక్సింగ్ ఉంటుంది. కాబట్టి హెడ్ మాస్టర్స్ మీద, టీచర్స్ మీద ఎకౌంటబిలిటీ పెట్టండి. ఈ స్కూల్స్‌లో ఎందుకు స్ట్రెంగ్త్ పడిపోతోందో విచారణ చేయండి. స్కూల్స్‌లో స్ట్రెంగ్త్ పెంచడానికి కృషి చేసే టీచర్స్‌కి, హెడ్ మాస్టర్స్‌కి కొన్ని ఇన్సెంటివ్స్ ఇవ్వండి. లేకపోతే ఎంత చెప్పినా, ఏమి చేసినా జీతం ఏమీ పెంచరు కదా అనే ఆలోచనలో వాళ్లుంటారు. బాగా కృషి చేసే టీచర్స్‌కి ప్రైవేటు స్కూల్స్‌లో ఇన్సెంటివ్స్ ఇస్తారు. ఆ పద్ధతిలో మీరు కూడా ఇవ్వండి.

శ్రీ పూల రవీందర్: అధ్యక్షా, ప్రతి వ్యవస్థలో ఐదు నుంచి పది శాతం వరకు తప్పులుండవచ్చును . కాదనడం లేదు. యల్‌ఓపి గారు చెప్పినట్లుగా మొత్తం వ్యవస్థ అలా లేదు. ఇక్కడ ఈ మండలిలో ఉన్న ప్రతి ఒక్కరూ కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని వచ్చిన వాళ్లమే. ఈరోజు వరకు పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం ఆరేడు గంటల వరకు స్టడీ అవర్స్ పెట్టి మంచి ఫలితాలు సాధిస్తున్న టీచర్స్ 90శాతం మంది ఉన్నారు. వాళ్లను అభినందించిన పరిస్థితులు ఎప్పుడూ కనిపించడం లేదు.

శ్రీ మహ్మద్ ఆలి షబ్బీర్: నేను కొన్ని చోట్ల అని మాత్రమే చెప్పాను. అంతటా అలా ఉందని చెప్పలేదు. నేను కూడా గవర్నమెంటు స్కూల్‌లో చదువుకొని వచ్చిన వాడినే. సియం గారు కూడా సిద్ధిపేటలో చదువుకొని వచ్చారు. 99శాతం మన వ్యవస్థని మనమే కించపరుస్తున్నాం. నేను ఆశ్చర్యపోతున్నాను. అంత చెడ్డగా ఏమీ లేదు. మైక్రోసాఫ్ట్ సిఇఓ గా వున్న సత్య నాదెళ్ల హైదరాబాదు పబ్లిక్ స్కూల్‌లో చదివారు. అది గవర్నమెంటు స్కూలే. ప్రైవేటు స్కూలేమీ కాదు. అలాగే గూగుల్‌లో పని చేసే సుందరం పిచ్చయ్య మన తెలుగువాడే. ఇప్పుడున్న వ్యవస్థలో ఆయన నెంబర్ వన్‌గా ఉన్నారు. వాళ్లంతా గవర్నమెంటు స్కూల్స్‌లోనే చదివారు. ప్రైవేటు స్కూల్స్‌లో కాదు. కానీ కొన్ని వాస్తవాలు చెప్పుకోవాలి. కామారెడ్డి నియోజకవర్గంలోని ఉప్పల్‌వాయి అనే గ్రామానికి నేను వెళ్లాను. అక్కడ ఉన్న వాళ్లు నాకు చెప్పారు. సార్, ఒక సంవత్సరం నుంచి టీచర్ రావడం లేదు, హెడ్ మాస్టర్ రావడం లేదని ఫిర్యాదు చేస్తే నేను ఎంక్వైరీ చేశాను. ఆయనొక ఉపాధ్యాయ సంఘానికి లీడరుగా ఉన్నాడని తెలిసింది. ఆయనకి రిలాక్సేషన్ ఉంది, ఆయనకి బదులు వేరే వాళ్లను పెడతాడు. నెలకు ఒకసారి వచ్చి రూ70వేల జీతం తీసుకొని పోతాడు.

అలాంటివి జరగకుండా వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి మీరు ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి నా అనుభవాలను షేర్ చేసుకుంటున్నాను. విమర్శలు కాదు, చాలా మంది మంచి టీచర్స్ ఉన్నారు. వాళ్లు మాకు చదువు చెప్పకపోతే మేము ఈస్థాయికి ఎలా వచ్చేవాళ్లం సార్ ! 3 – 5 సంవత్సరాల మధ్యలో పిల్లలు ఒకసారి ఇంగ్లీషు మీడియానికి పోయిన తర్వాత మళ్లీ బ్యాక్ తీసుకురావడం కష్టం . ఈనాడు ఇంగ్లీషు చాలా ముఖ్యమైన భాష అయింది. దాన్ని నిర్లక్ష్యం చేయవలసిన అవసరం లేదు. తెలుగు మరియు ఉర్దూలను మాతృభాషలుగా పెట్టి వాటితోబాటు ఇంగ్లీషును కూడా చేర్చాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంగ్లీషు మీడియంలో కాలేజీలను ఏర్పాటు చేసి దాంట్లో ఉర్దూను ఒక సబ్జెక్టుగా పెడతామన్నారు. నేను మంత్రిగా ఉన్నపుడు సేమ్ పాట్రన్‌తో 11కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్‌లో కూడా ఒకటి ఇచ్చాం. చైనాలో స్కూల్స్, కాలేజీలు సరిపోకపోతే మొత్తం స్టేడియంలను తీసుకొని అందులో వేలాది మంది పిల్లలకు ఇంగ్లీష్ నేర్పిస్తున్నారు. How to learn English అని ఆ పిల్లలకు ఇంగ్లీషు పాఠాలు చెబుతున్నారు. ఎందుకంటే ప్రపంచ వ్యాప్తంగా పోటీలో రాణించాలంటే English is a must కాబట్టి. మాతృభాషతో సహా ఇంగ్లీషు భాషకూడా అంత ముఖ్యం కాబట్టి దాన్ని డెవలప్ చేయడానికి చర్యలు తీసుకోవాలి.

దాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుకు పోతారని ఆశిస్తున్నాను. 79 ఇంటర్మీడియట్ కాలేజీలు ఇచ్చారు. వాటిని ఎలా బలోపేతం చేయాలో ఆలోచించండి. బలోపేతం చేయాలంటే బడ్జెటులో ప్రొవిజను పెట్టాలి. మీరు రూ.10వేల కోట్లు నాన్‌ప్లాన్‌లో పెట్టారు. అవి జీతాలకు, మరొక దానికి పోతాయి. నాలుగు కోట్ల తెలంగాణ జనాభాకి సంబంధించిన ఎడ్యుకేషన్‌కి ప్లాన్‌లో కేవలం రూ.1694 కోట్లు మాత్రమే పెట్టారు. ఇది చాలా meagre amount. అక్కడ అప్రాప్రియేషన్ బిల్లు ఏమైందో తెలియదు కానీ రివైజ్డ్ ఎస్టిమేట్స్ అయినా పెంచండి. ఎన్నో కాలేజీలు భవనాలు కట్టాలి, లెక్చరర్స్‌ని తీసుకోవాలి, మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలి.

తెలంగాణాని దేశంలో నెంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లాలంటే, నేషనల్ లిటరసీ రేటు కంటె మన లిటరసీ రేటు ఎక్కువగా ఉండాలంటే మీరు పెట్టిన నిధులు సరిపోవు. Rs.1694 crores is very less amount. దయచేసి ఆ మొత్తాన్ని పెంచండి. వైస్‌ఛాన్స్‌లర్లను వెంటనే నియమిస్తామని చెప్పారు. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా వారిని నియమించండి. యూనివర్శిటీ వ్యవస్థలో విసి లు లేకపోవడం వల్ల పాలసీ డెసిషన్లు తీసుకోవడం కొంచెం కష్టంగా ఉంటుంది. సిండికేట్స్, సెనేట్ బాడీలను ఏర్పాటు చేస్తే కోఆర్డినేషన్‌తో వాళ్లు ముందుకు పోయే అవకాశం ఉంటుంది. యూనివర్శిటీలలో ప్రొఫెసర్స్, లెక్చరర్స్ ఖాళీలను చూపించారు. అయితే drastic steps కి పోకండి. నేను ఒక ఉదాహరణ చెబుతాను. Egypt is a civilian country. ప్రపంచంలో అందరికీ ఆవిషయం తెలుసు .

تیس سال سے اخوان المسلمین کے نام سے ایک جماعت ہے، کٹر اسلام پسند ہے۔ وہ لوگ 30 years struggle کر کے حکومت لائے۔ مرسی نامی وہاں کے President بن گئے۔ نو مہینے کے اندر حکومت ختم ہوگئی۔ کیوں؟ تیس سال struggle کرنے کے بعد آتے ہی drastic changes لائے کہ Islamic Law کے اندر یہ چیز منع ہے، یہ dance clubs نہیں ہوتا، یہ شراب نہیں ہونا، یہ سب ایک کے بعد لگائے تھوڑا اچھا معلوم ہوا ان لوگوں کو، لیکن بعد میں نو مہینے کے بعد military rule آگیا، تیس سال struggle کئے وہاں پر، کوئی بھی چیز forcibly کبھی بھی کامیاب نہیں ہوئی۔ Education system بہت پرانا ہے، اس کو اچھا بھی ہے، اور آج دنیا recognize کر رہی ہے کہ ہمارے ملک کی Univerities کا international syllabus, level پر اچھا کم ہے، اس کو مستحکم کرنے کے لئے زیادہ سے زیادہ request کرتے ہوئے، کیونکہ ابھی میں یہی کہوں گا کہ آپ اچھی نیت کے ساتھ اور بہت تجربہ کار ہیں، آپ پہلے بھی Education Minister رہے، اب تو ڈپٹی چیف منسٹر cum Education Minister ہیں، آپ کے Principal Secretary محترمہ جی بھی بہت ہی committed ہیں کیونکہ وہ کلکٹر نلگنڈہ تھیں، میں شائد اس وقت منسٹر تھا، اس وقت سے ان کو جانتا ہوں کہ وہ بہت ہی committed اور postive ہیں، تو مجھے امید ہے کہ آپ لوگوں کی پوری ٹیم ایک اچھی پالیسی کے ساتھ، جیسا کہ راجیو گاندھی نے New Education Policy لایا تھا۔ ان کی وجہ سے آج ہم لوگ Computerization میں، سیل فون وغیرہ میں دنیا میں بہت آگے نکل گئے۔ آج آئی ٹی بھی راجیو گاندھی کی دین ہے۔ اسی طرح ہم ان کو New Education Policy میں یاد کر رہے ہیں، آنے والے دنوں میں تلنگانہ میں لوگ آپ کو اور سی ایم صاحب کو یاد کریں گے کہ New Education Policy کے ذریعہ ہم ہمارے literacy percentage کے ساتھ ساتھ ہمارے Universities میں، کیونکہ ہر ضلع کو ایک university دے دئے، دئے، اچھا کام کئے، نظام آباد میں ہم نے تلنگانہ university دیا، آج وہاں پر Higher Education میں ہزاروں بچے پڑھ رہے ہیں، تو آپ اس کو negative میں مت لے کر جائیے۔ حکومت نے ہر ضلع کے لئے ایک دی عوام کو education کے نزدیک لانے کے لئے، ان کی دہلیز پر لے جانے کے لئے، اس کے لئے Primary, Upper Primary and Polytechnic Colleges etc. کو مستحکم کریں گے، اس امید پر پھر ایک بار کہوں گا کہ یہ debate اتنا اچھا رہا، یہاں پر Teachers Constituency سے آنے والے Professors, Teachers سب لوگ اپنے اپنے suggestions دئے، میں امید کرتا ہوں کہ ایک اچھا اور جلد بازی نہ کرتے ہوئے تھوڑا سا وقت لے کر education پر discuss کر کے، سب کو ملا کر ایک New Telangana Education Policy بنائیں، جس سے تلنگانہ کے ہر غریب بچہ کو free education ملے۔

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, నేను సూటిగా మంత్రిగారిని కొన్ని విషయాలు అడుగుతున్నాను. ఒకటి – కేంద్ర ప్రభుత్వం చేసిన రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ కి లోబడి ఈ తెలంగాణ నూతన విద్యా విధానం అమలవుతుందా? ఆ దిశలో తీసుకున్న చర్యలేమిటి? రెండు – నిన్న, ఈరోజు హౌస్ అంతా యునానిమస్‌గా వుంది. ప్రైవేటు కార్పోరేటు ఇనిస్టిట్యూషన్స్‌కి సంబంధించి లూటీని అరికట్టడానికి నియంత్రణ అనే పదం బదులు తమిళనాడు తరహాలో చట్టం తీసుకొచ్చే ఆలోచన ఉందా? మూడు – Child inherent talent, skillని వెలికి తీయడానికి పుస్తకాల బరువు తగ్గిస్తూ ఆవిషయాలను చూడడానికి అడ్వయిజరీ కమిటీని ఏర్పాటు చేస్తారా? అసైన్‌మెంట్లు, ప్రాజెక్టు వర్క్‌లంటూ కొత్త కొత్త కాన్సెప్ట్‌లు పెడుతున్నారు ప్రైవేటు స్కూల్స్‌లో. ఇంటెలిజెన్స్ డిపార్టుమెంటుతో ఫీడ్‌బ్యాక్ తీసుకొని విచారణ చేయండి. చుక్కా రామయ్యగారి లాంటి వారిని, లెజిస్లేటర్స్‌ని ఇన్వాల్వ్ చేసి ఏదైనా అడ్వయిజరీ కమిటీని వేసే ఆలోచన ఈ కొత్త

ఎడ్యుకేషన్ పాలసీలో ఉందా? నాలుగు – మార్చి 21 నుంచి ఏప్రిల్ 23 వరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ ఒకటి మీరు ప్రకటించారు. దాంట్లో వచ్చే సంవత్సరం సిలబస్ చెప్పాలి.

కారణాలు నాకు తెలియదు, ప్రింటింగ్ ప్రెస్ వాళ్లు ఇవ్వక డిలే అయిందా? మళ్లీ కొత్త ప్రకటన ఏమంటే – జూన్ 13 నుంచే మేము చెబుతామని చెప్పవలసిన అవసరం ఏమి వచ్చింది? సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో చీఫ్ మినిస్టర్ స్థాయిలో యస్‌డియంఏ మీటింగు ఎప్పుడు జరుగుతుంది? దీనికి తీసుకుంటున్న చర్యలేమిటి? మీ వజ్ర సంకల్పం మనందరి వజ్ర సంకల్పమని భావిస్తూ బరాబర్‌గా మేమందరమూ ఎప్పుడూ సహకరిస్తాం. ఇప్పటికే పాఠశాలల ప్రహరీగోడల నిర్మాణాలకు మా నిధుల నుంచి ఇచ్చాము. మీరు చెప్పిన నాలుగైదు పేరామీటర్స్‌లో అందరమూ కలిసి చేద్దాం. ఇది చాలా సీరియస్ ఇష్యూ. అందరినీ బ్లేమ్ చేయడం లేదు. ప్రైవేటు కార్పొరేటు సంస్థలకు విద్యాశాఖాధికారులు hand in glove గా ఉండడం వల్లే ఈ లూటీ జరుగుతోంది. జీఓలు మొత్తం ప్రక్కకి పోయాయి. ఇంటెన్షనల్‌గా దారులు చేసుకొని చేస్తున్నారు. ఇంత మంచి సంకల్పంలో కంట్లో నలకలాగా ఈ స్కాముల వ్యవహారం ఉంది కాబట్టి నియంత్రించడానికి చట్టపరిధిలో అలాంటి వాటి మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని మీద్వారా గౌరవ డిప్యూటీ సియం గారిని కోరుతున్నాను.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి: అధ్యక్షా, చాలా ధైర్యంగా తమకున్న కన్విక్షన్, కమిట్‌మెంటును ప్రతిబింబించేలా ఒక డాక్యుమెంటును మాముందు ఉంచినందుకు విద్యాశాఖా మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ముందున్న టాస్క్, కమిట్‌మెంటును పూర్తి చేయడానికి మార్గాలు చూపించినందుకు వారిని నేను అభినందిస్తున్నాను. ఒక రెండు, మూడు చిన్న పాయింట్స్‌ని వారి దృష్టికి తీసుకురాదలిచాను. వారు సూచించిన అంకెలతో ముందుకు సాగుతున్నాను.

ఒకటి – ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చాలా స్కూల్స్‌లో తక్కువ ఉన్న మాట వాస్తవమే. తాగునీటికి సంబంధించి 17వేల స్కూల్స్‌లో రన్నింగ్ వాటర్ లేకపోవడం దురదృష్టకరం. రన్నింగ్ వాటర్ లేక స్టాగ్నేటెడ్ వాటర్‌ని పిల్లలు తాగడం వల్ల జబ్బులకు గురయ్యే అవకాశం ఉంది. మొదటి ప్రాధాన్యత క్రింద ఈ అంశాన్ని తీసుకోవలసిన అవసరం ఉంది.

రెండు – ఎంఇఓ లుగా మనం స్కూల్ హెడ్‌మాస్టర్స్‌ని పెడుతున్నాం. ఆ స్కూల్‌ని నడపడానికే వారికి భారం అవుతోంది. అటువంటప్పుడు 60, 65 స్కూల్స్‌ని నడపడానికి ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ప్రత్యేకంగా ఎంఇఓలను రిక్రూట్ చేయవలసిన అవసరం ఉంది.

మూడు – ప్రైవేటు స్కూల్స్‌లో వసూలు చేస్తున్న ఫీజుల విషయం గురించి చాలాసార్లు ఇక్కడ చర్చించాం. దానికి సంబంధించి ఒక రెగ్యులేటరీ అథారిటీని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది.

నాలుగు – మనకి కొన్ని మోడల్ స్కూల్స్ వచ్చాయి. మొదటి దశలో 192 స్కూల్స్ వస్తే అందులో 182 స్కూల్స్‌ని విజయవంతంగా నడుపుకుంటున్నాం. రెండో దశలో 125 వచ్చాయి కానీ పూర్తిగా వాటిని చేసుకోలేదు. ఆ స్కీమును కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఆ 182 స్కూల్స్‌ని నడపడానికి ఇప్పటికే మన మీద రూ.250కోట్ల నుంచి రూ.300కోట్ల భారం పడుతోంది. వాస్తవమే. కానీ ఈ 182 మండలాల వాళ్లు పొందుతున్న అవకాశాలను మిగతా మండలాలలో చదువుతున్న విద్యార్థులు కోల్పోతున్నారు. దానికి అనుకూలమైన వ్యవస్థ ఏర్పాటు చేయడానికి వారు చొరవ తీసుకుంటారని నేను ఆశిస్తున్నాను.

ఐదు – టీచర్ల హాజరుకు సంబంధించి కొన్ని చర్యలు తీసుకున్నారు. బయోమెట్రిక్ సిస్టంను ప్రవేశపెట్టారు. వీలైతే ప్రతి స్కూల్‌లో కూడా ఈ బయోమెట్రిక్ సిస్టం పెడితే 90శాతం సమస్యలు పరిష్కారం అవుతాయని నాకున్న కన్విక్షన్. ఈ ఐదు పాయింట్స్‌ని మంత్రిగారు నోట్ చేసుకొని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇంకొక అంశంపై టీచర్ ఎమ్మెల్సీల నుంచి అనుమతి కోరుతున్నాను. ఈ విద్యను ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైయర్ ఎడ్యుకేషన్ అని చేయడం వల్ల కొంత కంట్రడిక్షన్ జరుగుతోంది. వాటిని రెండు కేటగిరీలుగా విభజించి ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటే బాగుంటుందనేది నా

ఆలోచన. ఆవిషయపై నా ఆలోచనల్ని ఒక లేఖ రూపంలో మంత్రిగారికి పంపిస్తాను. దాని గురించి కూడా ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): نہیں نہیں، ایک ہی سکنڈ میں بول دوں گا۔ جاپان گورنمنٹ صرف ایک لڑکی کے لئے ٹرین چلا رہی ہے، Japan train running for only one girl، اور کوئی بھی نہیں جا رہے ہیں گاؤں کو، ایک لڑکی کے لئے وہ ٹرین چلا رہے ہیں، اس لڑکی کو ہائی اسکول جانا ہے، جاپان کی حکومت نے اس کی تعلیم مکمل کرنے کے لئے چھ مہینے مسلسل اس کے لئے ٹرین چلائی، یہی کتنا commitment ہے، وہ بتانا چاہ رہا ہوں، یہ پیپر میں آپ کے پاس بھیج رہا ہوں۔

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, అభివృద్ధి చెందిన దేశాల పరిస్థితి వేరు, అభివృద్ధి చెందుతున్న దేశాల పరిస్థితి వేరు. అయితే వాస్తవంగా మన తర్వాత స్వాతంత్ర్యం పొందిన దేశాలు మానవ వనరుల అభివృద్ధిలో చాలా పురోగతి సాధించాయి. నేను నిన్న ఇంట్రాడక్షన్ రోజున కూడా చెప్పాను, మళ్లీ చెబుతున్నాను. ఎవరేమి చేశారనే చర్చలోకి పోతే అది విమర్శలకు దారితీస్తుంది. జరగవలసిన డ్యామేజీ కూడా జరిగిపోయింది. కనీసం ఇకనుంచి ఏమి చేయాలన్నది చాలా ముఖ్యం. యల్ఓపి గారు ఒక సూచన చేశారు. మీరు తీసుకొచ్చే మార్పులు కావచ్చు, విద్యా విధానం కావచ్చు, దాన్ని ఒకేసారి పూర్తి స్థాయిలో అమలు చేసే ప్రయత్నం చేస్తే నెగెటివ్ రిజల్ట్స్ వస్తాయి, దశల వారీగా, నిదానంగా, అందరినీ కన్విన్స్ చేస్తూ, అందరినీ కలుపుకొని పోతూ దీన్ని ఇంట్రొడ్యూస్ చేస్తే బాగుంటుందనే మాట వారు చెప్పారు. వారితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఒకేసారి మార్పును ఎవ్వరూ ఆమోదించరు. దశల వారీగా ఎలా చేయాలో ఇంకా పూర్తిగా యాక్షన్ ప్లాన్ తయారు చేయలేదు. ఈరోజు, రేపు మీతో మాట్లాడిన తర్వాత, మళ్లీ కొంత మంది మేధావుల సూచనలు తీసుకొన్న తర్వాతే ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని, దాన్ని దశల వారీగా అమలు చేసే ప్రయత్నం చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మీరు రూపొందించబోయే ఈ విద్యా విధానం ఆర్‌టిఇ యాక్ట్‌కి లోబడి ఉంటుందా, ఉండదా? అనే ప్రశ్న అడిగారు. ఆర్‌టిఇకి సంబంధించి తెలంగాణ ప్రభుత్వానికి కొన్ని అభ్యంతరాలున్నాయని నేను ఇంతకు ముందు కూడా చెప్పాను. ఆ అభ్యంతరాలను మేము కేంద్ర ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా తెలియజేశాం. దేశంలో చాలా రాష్ట్రాలు కూడా ఈ ఆర్‌టిఇ ని అమలు చేయడం లేదు. మేము హెచ్‌ఆర్‌డి మినిస్టర్ శ్రీమతి స్మృతి ఇరానీగారిని కలిసినప్పుడు, ఆర్‌టిఇ ని ఒకసారి రెవ్యూ చేయవలసిన అవసరం ఉందనే మాట వారు చెప్పారు.

6.00 సా. ఆర్‌టిఈ చట్టానికి సంబంధించి మనకు ఉండే పరిస్థితులను బట్టి, మన అవసరాలను బట్టి, మనం ఏరకంగా ముందుకు పోవాలనేది ఆలోచన చేస్తాం. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మిగతా అందరి ఆలోచనల్ని పరిగణలోకి తీసుకొని మా విధానాన్ని రూపొందించుకుంటాం. అదేవిధంగా గౌరవ సభ్యులు శ్రీ కె.యాదవ రెడ్డి గారు ప్రధానంగా కనీస వసతులకి సంబంధించి రన్నింగ్ వాటర్ తప్పకుండా ఏర్పాటు చేయాలని అన్నారు. అది మా ప్రయారిటీలల్లో ఉన్నది. దానిని ఇప్పుడు ఏర్పాటు కూడా చేస్తున్నాము.

వాస్తవంగా ఎంఈఓలు, డెప్యూటీ డిఈఓల పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి. శ్రీ పూల రవీందర్, శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ నిర్వహణతో పాటు నియంత్రణ కూడా లేకపోవడం వల్లనే కొంత ఇబ్బంది అవుతుందనే వాస్తవాన్ని కొంత ఒప్పుకోవాల్సిన అవసరం ఉన్నది. పాఠశాలలపైన పర్యవేక్షణ లేకపోవడం, ఆ పర్యవేక్షణ చేసే అధికారులు లేకపోవడం కొంత ఇబ్బందికరమైన వాతావరణం ఉన్నది.

ఉపాధ్యాయులకు సంబంధించిన ఒక అతి ముఖ్యమైన సమస్య ఏకీకృత సర్వీసు రూల్స్. ఈ ఏకీకృత సర్వీసు రూల్స్‌కి సంబంధించిన సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. ఏకీకృత సర్వీసు రూల్స్‌కి సంబంధించిన సమస్య ఇంకా పరిష్కారం కాకపోవడం వల్ల అర్హులైన ఉపాధ్యాయులకి కూడా మేము ప్రమోషన్స్ ఇవ్వలేకపోతున్నాము. మొన్ననే ఉపాధ్యాయ సంఘాలన్నీ వచ్చి, వారికి ఏకీకృత సర్వీసులు కావాలని కోరుతున్నామని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం కూడా నిర్ణయం తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి పంపించి ఏకీకృత సర్వీసులను సాధించాలనే ఒక మాట

చెప్పారు. దానికి గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఒప్పుకోవడం జరిగింది. ఉపాధ్యాయులకి కూడా హామీ ఇవ్వడం జరిగింది. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏకీకృత సర్వీసులకి సంబంధించిన నివేదికను పంపించి కేంద్ర ప్రభుత్వం యొక్క ఆమోదంతోని ఆ అనుమతులు కూడా తీసుకొని ప్రమోషన్లు కూడ ఇచ్చే ఏర్పాటు చేస్తాము. ఒకసారి గనుక అది వస్తే, ఈ ఎంఈఓలు, డెప్యూటీ డిఈఓల ఖాళీలను భర్తీ చేసుకునే అవకాశం వస్తుంది.

అందరు కూడా ప్రైవేటు విద్యాసంస్థలు చేస్తున్న దోపిడీ పైనా, వారు కలెక్ట్ చేస్తున్న ఫీజుల పైననే ఎక్కువగా మాట్లాడడం జరిగింది. ఒక్క మాట మాత్రం నేను చెప్పగలను. తప్పకుండా గతంతో పోల్చుకుంటే ఈ విద్యా సంవత్సరంలో మాత్రం ఫీజు కలెక్ట్ చేసే విషయంలో ప్రైవేటు పాఠశాలల్ని రెగ్యులేట్ చేస్తామనే నమ్మకం మాకు ఉంది.

మా అధికారులందరు కూడా కమిటెడ్ అధికారులున్నారు. మా అధికారులను ఎవరు కూడా శంకించాల్సిన అవసరం లేదు. గతంలో ఏమి జరిగిందో మాకు తెలియదు. Scam లు గానీ, Corruption అనే దానికి నేను గానీ, మా శాఖ గానీ చాలా దూరంగా ఉండే ప్రయత్నం చేస్తున్నాము. తప్పకుండా మామీద ఆరకమైన విమర్శలు చేయకుండా పని చేస్తామని చెబుతున్నాను. ఉపాధ్యాయుల అటెండెన్స్ గురించి బయోమెట్రిక్ పెడితే బాగుంటుందని అన్నారు. మేము ఇప్పటికే రెసిడెన్షియల్ పాఠశాలల్లో, పాలిటెక్నిక్‌లలో బయోమెట్రిక్ అటెండెన్స్‌ని మొదలుపెట్టాము. వచ్చే సంవత్సరం చాలా వాటిలో బయోమెట్రిక్ పెట్టాలనే ఆలోచన ఉన్నది.

మాడల్‌స్కూల్స్‌కి సంబంధించిన స్కీంని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. 192 మంజూరైతే, 180 నడుపుతున్నాము. కొత్తగా మాడల్ స్కూల్స్ మళ్లీ మనం మొదలుపెట్టే అవకాశం లేదు. అయినా రేపు మార్పులు, చేర్పులు చేసే క్రమంలో ఏ రకమైన విధానం వస్తుందో, దానిని దృష్టిలో పెట్టుకొనే కొత్తగా పాఠశాలలను ఏర్పాటు చేయడం గానీ, పటిష్టం చేయడం గానీ, కెజి టు పిజి ఇంప్లిమెంట్ చేయడం. ఇవన్నీ కూడా ఈ విధానం రూపొందించిన తరువాతనే ఒక నిర్ణయానికి రావడం జరుగుతుందని చెప్పి తమ ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేసుకుంటున్నాను.

ఒక విధంగా నాకు సంతోషకరమైన విషయం ఏమిటంటే, అందరూ కూడా విద్యారంగం పట్ల ఆసక్తి చూపించారు. ఈ ఆసక్తి కొంత క్షేత్ర స్థాయిలో ట్రాన్స్‌లేట్ అయ్యే విధంగా కూడా మీరు సహకరించాలని అందరినీ కోరుతున్నాను. మీ నిధుల విషయంలో గానీ, మీ పరిధిలో ఉన్న పాఠశాలల, కళాశాలల విషయంలో గానీ కొంచెం మీరు పట్టించుకున్నట్లయితే తప్పకుండా ఆయా పాఠశాలలు మంచిగా పని చేసేందుకు అవకాశం ఉంటుంది. మంచి ఫలితాలు వస్తాయి. మనందరం కూడా సమాజంలోని పేద వర్గాలకు సహాయం చేసిన వాళ్లం అవుతామని ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ మరొక్కసారి అందరికీ, ప్రత్యేకంగా ఛైర్మన్ గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : బుధవారం, మార్చి 30వ తేది ఉదయం గం.10.00లకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేయడమైనది.

(బుధవారం, మార్చి 30వ తేది ఉదయం గం.10.00లకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభ సా.6.05గంటలకు వాయిదా వేయబడింది)

☺☺☺

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**